ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
16
కడప
శనివారం 19 ఆగస్టు 2017




# సహ వైద్యుడిపై సిరంజితో దాడి

**ప్రొద్దుటూరు జిల్లా ఆస్పత్రిలో ఘటన... పోలీసుల జోక్యం** 7 లో




సిరంజి దాడి ఘటన గురించి సీఐ సదాశివయ్యకు వివరిస్తున్న డాక్టర్ లక్ష్మీప్రసాద్, బద్వేలి శ్రీనివాసులరెడ్డి

ప్రొద్దుటూరు జిల్లా ఆస్పత్రిలో ఓ డాక్టర్ ఉన్మాదిగా మారాడు. విధులు సక్రమంగా నిర్వహించమని చెప్పినందుకు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీప్రసాద్‌పై ఆర్థో వైద్యుడు డాక్టర్ డేవిడ్‌రాజ్ ఎయిడ్స్ రోగి నుంచి తీసిన రక్తంతో నింపిన సిరంజితో దాడి చేశాడు. ఈ ఘటన శుక్రవారం ఉదయం జిల్లా ఆస్పత్రి ప్రాంగణంలోని మదర్ థెరిస్సా విగ్రహం వద్ద చోటు చేసుకుంది. కాగా ఈ ఘటన వైద్యఆరోగ్యశాఖ ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లింది. ప్రొద్దుటూరు డీఎస్పీ ఆర్ల శ్రీనివాసులు దీనిపై విచారణ చేపట్టారు.




# అంకెలతో ఆట.. జీవితాలకే టాటా!

- కుటుంబాలను కబళిస్తున్న మట్కా
- 'రావాలి పరివర్తన.. పోవాలి మట్కా'
- మట్కా భూతం నుంచి విముక్తికి ఎస్పీ ప్రత్యేక కార్యక్రమం
- నేడు కడపలో అవగాహన సమావేశం



"రాత్రి పొద్దుపోయాక ఓ యువకుడు జిల్లా ఎస్పీ అట్టాడ బాబూజీకి ఫోన్ చేశాడు. ఫోన్ లో ఆ యువకుడు తాను రూ.3 కోట్ల అప్పుల్లో వున్నాను.. ఆత్మహత్యకు పాల్పడే పరిస్థితి ఏర్పడింది.. మీరు నాకు న్యాయం చేయాలని కోరాడు. ఎస్పీ ఉదయం వచ్చి మీ సమస్య చెప్పండి అంటే అందుకు ఆ యువకుడు సార్ ఇప్పుడే వస్తాను, నా సమస్య తీవ్రమైంది అంటూ బాధపడడంతో ఆ సమయంలోనే రమ్మన్నారు. ఎస్పీ వద్దకు వచ్చిన యువకుడు తాను రూ.3 కోట్ల అప్పుల్లో వున్నాను అని చెప్పగానే అంత అప్పు ఎలా అయిందని ఎస్పీ ప్రశ్నించారు. చెల్లికి పెళ్లి చేశాను, తల్లిదండ్రులకు వైద్యం చేయిస్తున్నాను. ఈ కారణంగా అప్పు అయింది అని ఆ యువకుడు చెప్పడం ఎస్పీకి సందేహంగా మారింది. దీంతో ఆ యువకుడిపై రహస్యంగా ఓ అధికారితో విచారించారు. ఈ విచారణలో ఆ యువకుడు కోట్లలో అప్పులు చేయడానికి అసలు కారణం మట్కా..మట్కా మహమ్మారి ఇంత తీవ్రంగా వుందా అని ఎస్పీ ఒకింత ఆశ్చర్యానికి, ఆందోళనకు గురయ్యారు."

ఇలాగే మరో కుటుంబం అప్పుల ఊబిలో చిక్కి ఛిన్నాభిన్నమైంది. ఒక మంచి ఉద్యోగంలో వుండే ఆ వ్యక్తి మట్కా పిచ్చితో తీవ్రంగా నష్టపోయి కుటుంబం ఇబ్బందుల్లో చిక్కుకుంది. ఇలాంటి అంశం ఎస్పీ దృష్టికి వచ్చింది. ఇలా నష్టపోయే కుటుంబాలను ఎలాగైనా మట్కా మహమ్మారి నుంచి బయటకు తీసుకురావాలన్న ఆలోచన ఎస్పీ మదిలో మెదిలింది. అదే తడువుగా ఓ కార్యక్రమాన్ని రూపొందించారు. 'పరివర్తన' పేరుతో వారి జీవితాలను వెలుగు రేఖ వైపు పయనించేందుకు అవగాహన తీసుకువచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మట్కా బాధిత కుటుంబాలు, మట్కా ఆడేవారు, ఆడించే వారితో శనివారం సమావేశం ఏర్పాటు చేస్తున్నారు. ఈ సమావేశానికి కలెక్టర్ బాబూరావునాయుడు కూడా హాజరవుతున్నారు.

కడప నుంచి ఆంధ్రజ్యోతి ప్రతినిధి కథనం 6వ పేజీలో

2 లో



## డీలాపడ్డ 600 మెగావాట్ల ప్లాంటు పనులు

**సీఓడీ మరో రెండు నెలలు ఆలస్యం?**

రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టు నాలుగో దశలోని ఆరో యూనిట్ 600 మెగావాట్ల ప్లాంటు నిర్మాణం మరింత ఆలస్యమవుతోంది. సుమారు 4 వేల కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఈ ప్లాంటుకు మొదటి నుంచి తీవ్ర ఆటంకాలు ఎదురవుతున్నాయి. నిర్ధిష్ట కాల పరిమితిని నిర్దేశంగా పెట్టుకుని సింక్రోనైజేషన్ నుంచి కేవలం రెండు నెలల్లో సీఓడీ చేయాలనుకున్న జెన్‌కో యాజమాన్యం ప్రయత్నాలు ఫలించడం లేదు.

## ప్రజలకు అందని జీఎస్టీ ఫలాలు

- పప్పులపై తగ్గని భారం
- వ్యాపారుల లాభాపేక్ష



6 లో

పలు ఆహార ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం వస్తుసేవల పన్ను (జీఎస్టీ) మినహాయించింది. ఇందులో భాగంగానే పప్పులపై కూడా పన్నులు పూర్తిగా మినహాయించింది. అయితే వీటికి సంబంధించిన ఫలాలు మాత్రం వినియోగదారులకు చేరడం లేదని తెలుస్తోంది. చిల్లర వ్యాపారుల లాభాపేక్షే ఈ పరిస్థితికి దారి తీస్తోందనే వాదన వినిపిస్తోంది. పప్పులపై జీఎస్టీ మినహాయించడం వల్ల దేశంలో ఎక్కడికైనా సరుకును పంపే అవకాశం, ఎక్కడైనా విక్రయించుకునే అవకాశం ఏర్పడింది.

## జోరుగా జీరో బిజినెస్

- వేబిల్లులకు వెసులుబాటు
- అదును చూసి అడ్డంగా...
- సరుకును రవాణా చేస్తున్న వ్యాపారులు
- బేగంబజారు టు కడప



6 లో

ఒకే దేశం ఒకే పన్ను... ఇది ప్రధాని మోదీ నినాదం. జీఎస్టీ బిల్లు మోదీ ఆకాంక్ష. జీఎస్టీతో వ్యాపారాల్లో అక్రమాలకు అడ్డుకట్ట పడుతుంది. పన్నులు సక్రమంగా ప్రభుత్వానికి జమ అవుతాయని, ఇక వ్యాపారంలో అక్రమాలే వుండవని... జీఎస్టీ రాకతో ఇక అంతా పారదర్శకత అంటూ హడావిడి చేశారు. ఎలాగైతే జూలై 1 నుంచి జీఎస్టీ అమలులోకి వచ్చింది. అయితే జీఎస్టీ అయినా ఓకే.. మరేదైనా సరే మా బిజినెస్ మా బిజినెస్సే. ఎన్ని చట్టాలు అమలు చేసినా పైసా మాత్రం ప్రభుత్వానికి పన్ను కట్టమనే వ్యాపారులు వున్నారు. ఎందుకంటే జీఎస్టీ అమలులో వున్నా ఇంకా జోరుగా జీరో బిజినెస్ సాగుతున్నట్లు చెబుతున్నారు.

# డీలాపడ్డ 600 మెగావాట్ల ప్లాంటు పనులు

## సీఓడి మరో రెండు నెలలు ఆలస్యం?

**ఎర్రగుంట్ల:** రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టు నాలుగో దశలోని ఆరో యూనిట్ 600 మెగావాట్ల ప్లాంటు నిర్మాణం మరింత ఆలస్యమవుతోంది. సుమారు 4 వేల కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఈ ప్లాంటుకు మొదటి నుంచి తీవ్ర ఆటంకాలు ఎదురవుతున్నాయి. దీంతో లైటప్, సింక్రోనైజేషన్‌కు కూడా అతికష్టంగా చేశారు. అరకొర పనులతో ఎలాగో పూర్తిగా చేసుకున్నారు. అయితే నిర్ధిష్ట కాల పరిమితిని నిర్దేశంగా పెట్టుకుని సింక్రోనైజేషన్ నుంచి కేవలం రెండు నెలల్లో సీఓడీ చేయాలనుకున్న జెన్‌కో యాజమాన్యం ప్రయత్నాలు ఫలించడం లేదు. కారణం ఇక్కడ నిర్మాణ పనులు జరుగుతున్న తీరు అలా వుంది. సింక్రోనైజేషన్ సమయంలో పని పరుగులు పెట్టింది. అయితే తరువాత మందగించినట్లు పురోగతి చెబుతోంది.

● ఆగస్టు 2న సింక్రోనైజేషన్ చేసినప్పటి నుంచి కేవలం రెండు నెలల్లో సీఓడి (కమర్షియల్ డేట్ ఆపరేషన్, జాతికి అంకితం) చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే ఇది సాధ్యపడేటట్లు కనిపించడం లేదు. కోల్‌ప్లాంటు, యాష్‌ప్లాంటు, కూలింగ్ టవర్స్ ప్రధాన భాగాలు ఇప్పటికి 50 శాతం పనులే పూర్తయ్యాయి.

**కోల్‌ప్లాంటు నిర్మాణం పూర్తిగా ఆలస్యం :** ప్లాంటులో ప్రధాన నిర్మాణ భాగం అయిన కోల్‌ప్లాంటు పూర్తిగా ఆలస్యమవుతోంది. కొత్త ప్లాంటుకు తగ్గట్టుగా యార్డు నిర్మించాలనుకున్నప్పటికీ సాధ్యపడలేదు. దీంతో పాత ప్లాంటు నుంచి కన్వేయర్ బెల్టుతో తాత్కాలికంగా కాకుండా శాశ్వతంగా సరఫరాకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. అయితే ఇందుకు అక్కడి పరిస్థితులు కూడా సహకరించడం కష్టంగా ఉందని సమాచారం. ముఖ్యంగా రైల్వే ట్రాక్‌తో పాటు విద్యుత్ లైన్లు ఆటంకంగా ఉన్నట్లు పనుల వేగాన్ని తగ్గిస్తున్నట్లు సమాచారం.





### అక్టోబర్ 31 నాటికి సీవోడీ చేసేందుకు ప్రణాళిక సిద్ధం

**ఆర్టీపీపీ సీఈ జి.శ్రీరాములు.**

నిర్మాణ పనులు వేగంగా చేసేందుకు రంగం సిద్ధం చేశాం. అక్టోబర్ 31 నాటికి సీవోడీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. అందుకు తగ్గట్టుగా పనులు వేగాన్ని పెంచుతున్నాము. కోల్‌ప్లాంటు వర్క్సపై రాత్రింబవళ్లు చేస్తున్నారు. లేబర్ పెంచుతున్నాము. టెక్నికల్ అధికారులను కూడా పెంచాము. రెగ్యులర్ కాకుండా పనుల వేగం పెంచేందుకు షిఫ్టులుగా చేశాము. మూడు షిఫ్టులతో పాటు ఒక జనరల్ షిఫ్టును పెట్టేందుకు ప్లాన్ చేస్తున్నాము. బ్యాచ్‌లుగా విడగొట్టాం. మెటీరియల్ ఎక్కడా తక్కువ రాకుండా వెంటనే తెప్పిస్తున్నాము. హెడ్‌క్వార్టర్స్ నుంచి ఉన్నతాధికారులు సమీక్షిస్తున్నారు. ఎప్పటికప్పుడు కావాల్సిన పరికరాలను తెప్పిస్తున్నారు. చిమ్నీ దాదాపు పూర్తయ్యింది. ఎలాంటి సమస్యలేదు. కూలింగ్ టవర్స్ 50 శాతం పనులు పూర్తయ్యాయి. పనివేగం పెంచాలని ఆదేశించాము. యాష్ హ్యాండ్లింగ్ సిస్టం చేయాలి. వీటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాము. ఇది కూడా 50 శాతం పూర్తయ్యింది. మిగతా పనులు వేగం పెంచుతాం. ఇటీవల వర్షాలు వచ్చి కొద్దిగా ఇబ్బంది కలిగింది. ప్రతి కాంట్రాక్టర్‌పై ఒత్తిడి పెంచుతున్నాము. మ్యాన్‌పవర్‌ను పెంచాలని ఆదేశించాము. కోల్‌ప్లాంట్ కన్వేయర్ బెల్ట్ నిర్మాణం చేసేందుకు రైల్వేశాఖతో అనుమతి కూడా తీసుకున్నాము. ట్రాక్‌తో పాటు విద్యుత్ లైన్లుకూడా అడ్డం వస్తున్నాయి. వీటిని పరిశీలించి పనులు వేగవంతంగా చేసేందుకు ప్రణాళిక తయారు చేశాము. కేవలం కన్వేయర్ బెల్ట్ సిస్టం మాత్రమే కాకుండా అడ్డంకులు వచ్చినప్పుడు ఇబ్బందుల్లేకుండా మరో సిస్టంను కూడా తయారు చేసేందుకు ప్రయత్నిస్తున్నాము.హెడ్‌క్వార్టర్స్ నుంచి సీఈలు కూడా వచ్చారు. నేడు డైరెక్టర్ సుందర్ సింగ్ కూడా వస్తున్నారు. సమీక్ష సమావేశంలో పాల్గొంటారు. ఈ ప్లాంటు నిర్మాణం త్వరగా పూర్తి చేసేందుకు ఎండీ ప్రాధాన్యత ఇస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేసి తీరుతామని సీఈ జి.శ్రీరాములు తెలిపారు.

### తప్పుడు పత్రాలతో

# సీఎం రిలీఫ్ ఫండ్ స్వాహా

**ప్రొద్దుటూరు పుట్టపర్తి సర్కిల్:** జిల్లా నుంచి ముఖ్యమంత్రి సహాయనిధికి కొంతమంది నకిలీ బిల్లులు పెట్టడంపై విచారణ జరుగుతున్నట్లు తెలిసింది. దీనిపై కొంత మంది ప్రభుత్వానికి ఫిర్యాదులు చేయడంపై విచారణ సాగుతున్నట్లు తెలిసింది. ముఖ్యంగా జిల్లాలోని ప్రొద్దుటూరుకు చెందిన కొంత మంది ఏజెంట్లు నాయకుల సిఫార్సు లెటర్లతో స్థానికులు కాని వారికి తప్పుడు పత్రాలతో సీఎం సహాయ నిధికి గండికొట్టినట్లు తెలిసింది. వైద్యం, చికిత్సలు జరగకుండానే తప్పుడు బిల్లులతో సహాయం పొందినట్లు తెలిసింది. ముఖ్య నాయకులకు తెలియకుండానే కిందిస్థాయిలోని కొంతమంది కార్యకర్తలు, అనుచరులు వారి లెటర్‌ప్యాడ్లను వాడుకుని బిల్లులు పంపినట్లు, పొందినట్లు తెలిసింది. ఇది తెలిసిన వెంటనే ఓ అధికార పార్టీ నేత తన ప్రైవేటు పీఏను మందలించి పక్కనపెట్టారు. విచారణ, పరిశీలనల కోసం ఇక్కడి నుంచి సీఎం రిలీఫ్ ఫండ్ కార్యాలయానికి పంపిన ఇతర బిల్లులను సైతం పక్కన పెట్టినట్లు తెలిసింది. దీంతో వైద్య చికిత్సల కోసం, వాటి బిల్లుల కోసం పేదలు, బాధితులు ఇబ్బందులు పడుతున్నారు. పేదలకు, బాధితులకు ఇతర సహాయాల కోసం సైతం సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి నిధులిచ్చి ఆదుకుంటుంటారు. గతంలో ఎప్పుడూ లేనంతగా పెద్ద మొత్తంలో ఎక్కువ మందికి ఇప్పుడు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి సహాయం అందిస్తున్నారు. దీంతో దీనిని కొంతమంది దుర్వినియోగం చేస్తున్నారు.



# జిల్లా వ్యాప్తంగా కంటి వైద్య పరీక్షలు

### ఎయిమ్స్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రవీణ్‌వశిష్ట





మాట్లాడుతున్న ఎయిమ్స్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రవీణ్‌వశిష్ట, డీఎంహెచ్‌వో రామిరెడ్డి, హాజరైన వైద్యులు

**కడప, వినాయకనగర్ :** జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా ఆల్‌ఇండియా ఇనX స్టూట్యూట్ ఆఫ్ మెడికల్ సైనXస్‌కు చెందిన 20 మంది సభ్యులతో కూడిన ఒక బృందం కేంద్ర ప్రభుత్వం ద్వారా కడప జిల్లాలోని 50 క్లస్టర్‌లలో 50 సంవత్సరాలు పైబడిన వారికి ఇంటర్వ్యూలు, కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు ఎయిమ్స్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రవీణ్‌వశిష్ట వివరించారు. శుక్రవారం జిల్లా వైద్యఆరోగ్యశాఖ సభా భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కంటి ఇంటర్వ్యూలు, పరీక్షలకు 30 జిల్లాలు ఎంపిక చేయగా అందులో ఆంధ్రప్రదేశX లోని కడప జిల్లాను లాటరీ పద్ధతిలో ఎంపిక చేశారన్నారు. దీంతో తాము ఈ శుక్రవారం నుంచి 30వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న 50 క్లస్టర్‌లలో గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాల్లోని 50 సంవత్సరాలు పైబడిన వారికి కంటి చూపు గురించి ఇంటర్వ్యూలు, కంటి పరీక్షలు, కంటి జబ్బుల గురించి సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి క్లస్టర్‌లో 60 మందికి తక్కువ కాకుండా కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షలు నిర్వహించిన రోగులకు అవసరమైన శస్త్ర చికిత్సకు రెఫర్ చేస్తామన్నారు. తమ బృందంలో కంటి డాక్టర్లు, కంటి ఆప్తమాలజిస్టులు ఇతర విభాగాలకు చెందిన సిబ్బంది ఉన్నారన్నారు. జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి రామిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆధ్వర్యంలో దేశంలో ఈ అంధత్వ నివారణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అందులో కడప జిల్లాను ఎంపిక చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. సమావేశానికి హైదరాబాద్‌లోని పుష్పగిరి విట్రియో రెటినా ఇనX స్టిట్యూట్ నుంచి రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ విశ్వనాథ్, రిమ్స్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రసాద్‌రావు, ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రి సివిల్ సర్జనX డాక్టర్ బుసిరెడ్డి సమావేశంలో ప్రసంగించారు. సమావేశానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న మెడికల్ ఆఫీసర్లు, పారా మెడికల్ ఆప్తమాలజిస్టులు హాజరయ్యారు.

## రేపు సైనX్స క్లబ్ సమావేశం

**కడప, ఎర్రముక్కపల్లె :** కడప మున్సిపల్ కార్పొరేషనX మెయినX లో ఆదివారం 10 గంటలకు సి.వి.రామనX సైనXస్ క్లబ్ సమావేశం నిర్వహిస్తున్నట్లు క్లబ్ నిర్వాహకులు ఆర్.శ్రీనివాసులరెడ్డి, ఎం.ఈశ్వర్‌రెడ్డి ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల భౌతిక శాస్త్ర అధ్యాపకులు బయపురెడ్డి హాజరవుతారని తెలిపారు. వృక్ష శాస్త్ర అధ్యాపకులు పి.వి.క్రిష్ణారెడ్డి పాల్గొంటారని తెలిపారు.

### అర్హులైన రైతులకు అవసరమైన

# ఎరువులు అందించడమే లక్ష్యం

### ప్రభాకర్‌రెడ్డి, క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్






**కడప, ఐటీఐ సర్కిల్ :** జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ సీజన్లలో రైతులు సాగు చేసి పంటలు అధిక దిగుబడులు వచ్చి లాభాలు అర్జించాలంటే నాణ్యమైన ఎరువులను పంటలకు అందించాల్సి ఉంటుంది. ఇందుకోసం ప్రభుత్వం రైతులకు, ఎరువులు దుకాణాల డీలర్ల ద్వారా రాయితీ ఎరువులను, విత్తనాలను అందిస్తోంది. ఈ ఎరువులు, విత్తనాలు ఈ ఏడాది ఖరీఫ్ నుంచి ఈ-పాస్‌మిషనX ద్వారా ఆధార్ అనుసంధానంతో వేలిముద్ర సహాయంతో రైతులకు పంపిణీ చేయనుందని, ఆ విధానంపై వ్యవసాయశాఖ జిల్లా క్వాలిటీ కంట్రోల్ అధికారి ప్రభాకర్‌రెడ్డి 'ఆంధ్రజ్యోతి' నిర్వహించిన ఇంటర్వ్యూలో వెల్లడించారు.

**ప్రశ్న:** డీబీటీ అంటే ఏమిటి ?

**జవాబు :** డైరెక్టు బెనిఫిట్ (ట్రాన్Xస్ఫర్ ప్రత్యక్ష నగదు బదిలీ) పథకం. ఈ పథకం ద్వారా రైతులు ఎంఆర్‌పీ చెల్లిస్తారు. భారత ప్రభుత్వం సబ్సిడీకి సంబంధించి ఎరువుల కంపెనీ చెల్లిస్తుంది.

**ప్రశ్న:** ఈ-పాస్ అంటే ఏమిటి ?

**జవాబు :** ఎలక్ట్రానిక్ పాయింట్ ఆఫ్ సర్‌మిషనX అనే పరికరం. జిల్లాలో మొత్తం 314 మంది ఎరువుల అమ్మకపు డీలర్లు ఉన్నారు. అందరికీ మిషన్లు ఇవ్వడం జరిగింది. ఇక మీదట ఈ మిషన్ల ద్వారానే రైతుల ఆధార్ ఆధారంగా వేలిముద్ర సహాయంతో కావాల్సిన ఎరువు రకం, కావాల్సిన బ్యాగులు ఎంఆర్‌పీకే ఇస్తారు.

**ప్రశ్న:** డీబీటీ విధానం ముఖ్య ఉద్ధేశం ఏమిటి ?

**జవాబు :** ఈ విధానం ద్వారా ఏ జిల్లాకు కేటాయించిన ఎరువుల, అదే జిల్లాలో అమ్మడం జరుగుతుంది. దీని ద్వారా ప్రధానంగా బ్లాక్ మార్కెట్‌కు అరికట్టవచ్చు. అలాగే ఎంఆర్‌పీకే రైతులకు ఎరువులు అందుబాటులో ఉంటాయి. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా సుమారు 70 వేల కోట్ల రూపాయలు సబ్సిడీ రూపంలో ఎరువులు ఉత్పత్తిదారులకు ఏటా చెల్లిస్తుంది. దీనిని అరికట్టడానికి ఎరువులు దుర్వినియోగం కాకుండా అవసరం మేరకే జిల్లాకు ఎరువులు వచ్చే దానికి అవకాశం ఉంటుంది.

**ప్రశ్న:** గతంలో సబ్సిడీ ఎలా చెల్లించే వారు ?

**జవాబు :** గతంలో రైతులకు పంపిణీ చేసిన ఎరువులకు కేంద్ర ప్రభుత్వం ఎరువుల ఉత్పత్తి కంపెనీదారులకు 85 శాతం సబ్సిడీని ముందస్తుగానే చెల్లించేది. మిగిలిన 15 శాతం అమ్మకాలు జరిగిన తరువాత చెల్లించేవారు. ప్రస్తుతం డీబీటీ విధానం ద్వారా ఈ పాస్ మిషనX ద్వారా రైతులు కొనుగోలు చేసిన ఎరువులకు మాత్రమే చెల్లిస్తుంది.

**ప్రశ్న:** డీబీటీ విధానంపై అవగాహన కల్పించారా ?

**జవాబు :** ఈ విధానంపై జిల్లాలోని వ్యవసాయశాఖ అధికారులకు, ఎరువులు అమ్మకపుదారులకు 4 సార్లు శిక్షణ ఇవ్వడం జరిగింది. దీంతో నెల రోజులుగా అమ్మకాలు జరుగుతున్నాయి.

**ప్రశ్న:** జిల్లాకు ఎంత మేరకు ఎరువులు అవసరం ?

**జవాబు :** జిల్లాలో ఖరీఫ్‌కు, రబీకీ సంబంధించి 2.3 లక్షల హెక్టార్లకు సంబంధించి 2.20 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం ఉంటుంది.

**ప్రశ్న:** రైతులకు, అధికారులకు మీరిచ్చే సలహాలు ?

**జవాబు :** అధికారులు అందరూ తప్పనిసరిగా టెలిగ్రామ్ అనే అప్లికేషనX మీ మొబైల్ ఫోనX లో డౌనX లోడ్ చేసుకుని ఈ పాస్ మిషనX ద్వారా వచ్చే వివిధ రకాల సమస్యలను ఎప్పటికప్పుడు పొందుపరిచి దానికి సంబంధించిన నివారణ చర్యలను జిల్లాకు తెలియజేశామని పారదర్శకంగా ఎరువులు అమ్మకాలు జరపాలి. రైతులు తప్పని సరిగా ఆధార్‌కార్డు, పట్టదారు పాసుపుస్తకం, సంబంధిత ఎరువుల డీలర్లకు సమర్పించి ఎంఆర్‌పీ రేట్లకు ఎరువులు కొనుగోలు చేయాలి.

# శ్రీ వేంకటేశ్వర ఫర్నీచర్స్‌లో అగ్నిప్రమాదం

● రూ.45 లక్షలు నష్టం




బూడిదైన బీరువాలు, కాలిపోయిన పరుపులు, మంచాలు, ఫర్నీచర్స్

**ప్రొద్దుటూరు క్రైం :** శివాలయంవీధి బీవీఎస్ థియేటర్ వెలుపల ఉన్న శ్రీవేంకటేశ్వర ఫర్నీచర్ షాపులో గురువారం అర్ధరాత్రి అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఫర్నీచర్ సామగ్రితో పాటు టేకు మంచాలు, పరుపులు, దివాన్‌లు, కాలిపోయాయి. రూ.45 లక్షల మేర ఆస్తినష్టం సంభవించినట్లు దుకాణదారుడు గాండ్ల నారాయణస్వామి పేర్కొన్నారు. బాధితుల వివరాల మేరకు... టీడీపీ బీసీ నాయకులు గాండ్ల నారాయణస్వామి స్థానిక శ్రీరాములపేటలో నివాసముంటూ, శివాలయంవీధిలో శ్రీవేంకటేశ్వర ఫర్నీచర్ షాపును కుమారులతో కలిసి నిర్వహిస్తున్నారు. ఇదిలా ఉండగా, గురువారం అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో ఫర్నీచర్ షాపులో నుంచి మంటలు వస్తున్న విషయం గమనించిన కొందరు దుకాణదారులకు సమాచారం ఇచ్చారు. దీంతో దుకాణదారుడు నారాయణస్వామి ప్రమాద విషయాన్ని అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇచ్చారు. దీంతో అగ్నిమాపక అధికారి ఎండీ సాధిక్ తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలం చేరుకున్నారు. అప్పటికే దుకాణం షట్టర్ నుంచి మంటలు ఎగిసిపడుతున్నాయి. అతికష్టంగా షట్టర్లను తొలగించి, మంటలను అదుపు చేశారు. అయితే అప్పటికే షాపులోని బీరువాలు, టేకు మంచాలు, కుర్లాన్ పరుపులు, దివాన్‌లు కాలిపోయాయి. వర్షం కురుస్తుండగా, వర్షపునీరు లోనికి ప్రవేశించడం కారణంగా విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్ అయి అగ్నిప్రమాదం జరిగిందని అగ్నిమాపక సిబ్బంది చెబుతున్నారు. మంటలు అదుపు చేసిన అగ్నిమాపక సిబ్బంది లోపలున్న ఫర్నీచర్ వస్తువులు, పరుపులను, మంచాలను, కుర్చీలను వెలుపలికి తీసుకొచ్చారు. కాగా ప్రమాదంలో ఫర్నీచర్ వస్తువులు పూర్తిగా కాలిపోయాయని, నష్టం రూ.45 లక్షలకు పైగా ఉంటుందని షాపు యజమాని గాండ్ల నారాయణస్వామి అగ్నిమాపక అధికారులకు తెలియజేశారు. సకాలంలో అక్కడికి చేరుకుని మంటలు అదుపు చేశామని, లేనిపక్షంలో భారీస్థాయిలో ఆస్తినష్టం సంభవించి ఉండేదని అగ్నిమాపక అధికారి సాధిక్ తెలిపారు.

### లోక్ అదాలత్‌లో

# 10 ఏళ్ల సమస్య పరిష్కారం

బదిర మహిళకు న్యాయం ● ఆనంద భాష్పాలతో కృతజ్ఞతలు

**కడప లీగల్ :** లోక్ అదాలత్‌లో 10 ఏళ్ల నుంచి కొనసాగుతూ వస్తున్న సమస్యకు పరిష్కార మార్గం చూపారు. దీంతో బదిర మహిళకు న్యాయం జరిగింది. ఈ మేరకు ఆమె లోక్‌అదాలత్ ఛైర్మన్ జి.శ్రీనివాస్, కార్యదర్శి యు.యు. ప్రసాద్‌లకు ఆనంద భాష్పాలతో కృతజ్ఞతలు తెలిపింది. బాధితురాలు వెంకటలక్షుమ్మ బదిర మహిళ. పైగా ఆమె సంతానం కూడా బదిరులే. ఇలాంటి నేపథ్యంలో కుటుంబ పోషణార్థం నకాష్‌లోని 14/457-1, 14/458-2 సొంత నివాస గృహాలను శ్రీనివాసులుకు బాడుగకు ఇచ్చింది. కాలక్రమంలో ఇతను బాడుగను సక్రమంగా చెల్లించడంలేదు. దీంతో ఇంటి యజమానురాలు వెంకటలక్షుమ్మ ఇళ్లు ఖాళీ చేయాలని పలుమార్లు సూచించింది. అయితే ఈమె బదిర (వికలాంగురాలు) కావడం, ఆమెకు అండ, ఆపు ఎవరూ లేకపోవడంతో శ్రీనివాసులు ఇళ్లు ఖాళీ చేయలేదు. ఈ తంతు గత 10 ఏళ్ల నుంచి సాగుతూ వచ్చింది. ఇలాంటి నేపథ్యంలో ఇంటి యజమానురాలు వెంకటలక్షుమ్మ పై సంఘటన సారాంశాన్ని పొందుపరుస్తూ లోక్ అదాలత్‌లో ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదు పట్ల లోక్ అదాలత్ స్పందించింది. ఈ మేరకు లోక్‌అదాలత్ ఇంట్లో అద్దెకు ఉంటున్న శ్రీనివాసులకు నోటీసులు జారీ చేసింది. దీంతో శ్రీనివాసులు న్యాయపరంగా తమకు ఎక్కడ చిక్కులు వస్తాయోనని భావించి ఉన్నఫలంగా ఇంటిని ఖాళీ చేసి వెళ్లిపోయాడు. ఈ విషయాన్ని శుక్రవారం ఇంటి యజమానురాలు లోక్‌అదాలత్‌కు వచ్చి సీనియర్ సివిల్ జడ్జికి విన్నవించింది. లోక్ అదాలత్ స్పందించడం వలనే తమ ఇళ్లు ఖాళీ చేసి వెళ్లిపోయారని 10 ఏళ్ల నుంచి తాను పోరాడుతున్న సమస్యకు పరిష్కారం చూపారని వారికి కృతజ్ఞతలు తెలుపుకుంది.



బాధితురాలు వెంకటలక్షుమ్మ

# జడ్పీలో మళ్లీ దొంగలు పడ్డారు

● 10 రోజులు...రెండు చోరీలు ● విద్యుత్ పరికరాలను దోచుకెళ్లారు
● సవాల్‌గా మారిన వరుస చోరీలు ● అధికారులు, సిబ్బంది ఉక్కిరి బిక్కిరి

**కడప రూరల్ :** జిల్లా ప్రజాపరిషత్ శాఖలో మళ్లీ దొంగలు పడ్డారు. శుక్రవారం ప్రారంభ రాత్రిన విద్యుత్ పరికరాలను చక్కగా దోచుకెళ్లారు. సరిగ్గా 10 రోజుల క్రితం ఇలాంటి దొంగతనమే జరిగింది. ఈ సంఘటనతో అధికారులు హడావుడి చేసినా మరో మారు దొంగలు పడడంపై కలవరపాటుకు గురిచేస్తోంది. పథకం ప్రకారం వరుసగా జరుగుతున్న దొంగతనాలు అధికారులు, కాపలా సిబ్బంది పనితీరుకు సవాల్‌గా మారుతున్నాయి. దొంగతనాలు ఇంతింతై వటుడింతై అన్నట్లుగా సాగుతుండడంతో కార్యాలయంలోని కంప్యూటర్లు, ఏసీ పరికరాలు, ఇతర విలువైన వస్తువులు తాము కూడా దొంగల పరమవ్వాల్సి వస్తుందేమోనని బయపడిపోతున్నాయి. వీటికి కాపలా ఉండాల్సిన సిబ్బంది బక్కచిక్కిపోవడం మరింత అందోళన కలిగిస్తోంది. ఈ పరిస్థితి దొంగలకు కలిసొచ్చిన వరంగా మారి దొంగతనాలను సునాయసంగా సాగిస్తున్నారు. ఇప్పటి వరకు జరిగిన రెండు చోరీల వస్తువుల విలువ ఎంత అన్న విషయం అటుంచితే... జరుగుతున్న దొంగతనాలపై పోలీసులకు ఫిర్యాదు చేయకపోవడం ప్రశ్నార్థకంగా మారింది.

***ఆగస్టు-8***

ఈ నెల ఆగస్టు 8న జడ్పీ కార్యాలయలోని సీఈఓ, డిప్యూటీ సీఈఓల చాంబర్లకు ఎదురుగా విద్యుత్ మోటారుకు అమర్చిన 50 మీటర్ల సర్వీస్ వైరును, ఇతర పరికరాలను దోచుకెళ్లారు. చోరీ జరిగినా పోలీసులకు ఫిర్యాదు చేయలేదు. నాలుగు రోజుల వరకు ఈ సంఘటనపై ఎవరూ పట్టించుకోలేదు. దీంతో కార్యాలయానికి నీటి సరఫరా లేక వంద మంది ఉద్యోగులు నానా అవస్థలు పడ్డారు. ఈ విషయం కలెక్టర్ దృష్టికి పోవడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. దొంగలించబడ్డ విద్యుత్ పరికరాల స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేశారు. కాపాలా సిబ్బందికి కట్టదిట్టమైన డ్యూటీలు వేశారు. సంఘటనలు పునరావృతం కాకుండా హెచ్చరికలు జారీ చేశారు.

***ఆగస్టు-18***

ఆగస్టు 18 శుక్రవారం ప్రారంభ రాత్రిలో మరో మారు జడ్పీలో దొంగలు పడ్డారు. ఇది వరకు దొంగలించబడ్డ విద్యుత్ పరికరాల స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేయగా మళ్లీ వాటిని దోచుకెళ్లారు. ఈ సంఘటనపై కూడా పోలీసులకు ఫిర్యాదు చేయకపోగా...కాపలా సిబ్బంది, ఉద్యోగులు గుట్టుచప్పుడు కాకుండా దొంగతనాన్ని బయటికి పొక్కనీయకుండా వాటి స్థానంలో కొత్త పరికరాల ఏర్పాటుకు చకచకా చర్యలు చేపట్టారు. అయితే ఈ సారి ఏర్పాటు చేస్తున్న విద్యుత్ పరికరాలు మరో మారు దొంగల బారిన పడకుండా భూమిలోపల ఏర్పాటు చేస్తున్నారు.



దొంగలించబడ్డ విద్యుత్ పరికరాల స్థానంలో కొత్తవాటిని భూమిలో ఏర్పాటు చేసేందుకు తీసిన గుంత

# ఏపీకార్ల్‌ను అభివృద్ధి చేయాలన్నదే లక్ష్యం





సమావేశంలో మాట్లాడుతున్న పశుసంవర్ధకశాఖ జేడీ జయకుమార్, ఏపీకార్ల్ నమూనాను పరిశీలిస్తున్న అధికారులు

**పులివెందుల టౌన్:** పట్టణంలోని ఏపీకార్ల్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేయాలన్నదే లక్ష్యమని జిల్లా పశుసంవర్ధకశాఖ జేడీ జయకుమార్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఏపీకార్ల్‌ను జిల్లా వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వ్యవసాయ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో అభివృద్ధి చేయాలన్నదే లక్ష్యమన్నారు. ఏపీకార్ల్ 654 ఎకరాల విస్తీర్ణంలో ఉందన్నారు. ఇందులో మౌలిక వసతుల కోసం ఏర్పాటైన భవనాలు 120 ఎకరాలలో ఉన్నాయని, మిగిలిన ప్రదేశంలో మొక్కల పెంపకం, భూగర్భ జలాల పెంపు కోసం ఇంకుడు గుంతలు, ఇతరత్రా వాటిని ఏర్పాటు చేయాలన్నారు. అదే విధంగా జిల్లాలో రైతులకు పులివెందులలో శిక్షణలు ఏర్పాటు చేస్తే బాగుంటుందన్నారు. సోషల్ ఫారెస్ట్ డీఎఫ్ఓ సోమశేఖర్ మాట్లాడుతూ తమ శాఖ ఆధ్వర్యంలో 20 హెక్టార్లలో మొక్కల పెంపకం చేపడుతామన్నారు. అదే విధంగా మరో ఐదు కిలోమీటర్ల మేర రోడ్డుకు ఇరువైపుల మొక్కలు నాటడం జరుగుతుందన్నారు. జిల్లా డ్వామా పీడీ విజయ్‌కుమార్ మాట్లాడుతూ తమ శాఖ పరిధిలో వర్షపునీటిని భూమిలో ఇంకించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. డ్వామా పరిధిలో జరిగే అన్ని మీటింగ్‌లు ఇక్కడ నిర్వహిస్తామన్నారు. జిల్లా వ్యవసాయశాఖ జేడీ ఠాకూర్‌నాయక్ మాట్లాడుతూ తమ శాఖ పరిధిలో అన్ని శిక్షణలు ఇక్కడే నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ డీడీ ప్రసాద్, ఏపీఎంఐపి పీడీ మధుసూధన్ రెడ్డి, మత్స్యశాఖ ఏడీ చంద్రశేఖర్, ఇతర ఉన్నతాధికారులు, పశుసంవర్ధక శాఖ జేడీలు శ్రీనివాసులు, సునీల్‌కుమార్, ఏపీకార్ల్ సైట్ ఇంజనీర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యాక్షన్ విడనాడి ప్రశాంతంగా జీవించండి : ఏఎస్పీ

**చక్రాయపేట:** ఫ్యాక్షన్ ను విడనాడి ప్రశాంత జీవితం గడపాలని గండికొవ్వూరు గ్రామస్థులకు పులివెందుల ఏఎస్పీ కృష్ణారావు సూచించారు. శుక్రవారం చక్రాయపేట పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసి అనంతరం ఫ్యాక్షన్ గ్రామమైన గండికొవ్వూరు గ్రామాన్ని సందర్శించారు. గ్రామ పురవీధులను పరిశీలించి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ ఫ్యాక్షన్ వలన ఒరిగిందేమీ లేదని, దాని వలన కుటుంబాలు వీధినపడతాయన్నారు. ప్రశాంతంగా జీవించాలని, ఎటువంటి ఘర్షణలకు పాల్పడినా తాట తీస్తామని హెచ్చరించారు. గతంలో జరిగిన సంఘటనలు పునరావృతం కాకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ గోవిందరెడ్డి, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



గండికొవ్వూరు గ్రామాన్ని పరిశీలిస్తున్న ఏఎస్పీ కృష్ణారావు

## ఘనంగా భగవద్గీత పారాయణం

**రాజంపేట :** శ్రావణ బహుళ ఏకాదశి సందర్భంగా స్థానిక ఆంజనేయస్వామి దేవాలయంలో శుక్రవారం శ్రీభగవాన్X గీతా సేవా సత్సంగం ఆధ్వర్యంలో భగవద్గీత 10వ అధ్యాయనం విబూదియోగం నుంచి మోక్ష సన్యాసయోగం వరకు ఘనంగా పారాయణం చేశారు. ఈ సందర్భంగా విద్వాన్X కొత్త నరసింహులు మాట్లాడుతూ సమాజానికి శ్రీ కృష్ణపరమాత్మ భక్తియోగం ద్వారా మానవాళికి చక్కనిసందేశం అందించారన్నారు. కార్యక్రమంలో చిట్టె సుబ్రమణ్యం, సింగిరి సుబ్రమణ్యం, బొమ్మ రామసుబ్బమ్మ, శ్రీదేవి, భక్తులు పాల్గొన్నారు.

# దండాలయ్యా..ఉండ్రాళ్లయ్యా...

**●చవితి వేడకలకు సిద్ధంగా ఉన్న వినాయక ప్రతిమలు ●మట్టి విగ్రహాలతో పర్యావరణ పరిరక్షణ**



వివిధ రూపాలలో అమ్మకానికి సిద్ధంగా ఉంచిన వినాయకుని విగ్రహాలు

**రాజంపేట టౌన్ :** వినాయక చవితి వేడుకలు సమీపిస్తుండడంతో విగ్రహాల సందడి ప్రారంభమైంది. అయితే అందరం గమనించి ఆచరించాల్సిన విషయం ఒకటి ఉంది. గణపయ్యకు ఒక రూపం ఉంది. వీలైనంత వరకు ఆరూపానికి భంగం కలిగించకుండా చూడగానే భక్తిభావం కలిగే విగ్రహాలను చేయించుకుంటే ఎంతో బాగుంటుంది. ముఖ్యంగా సినిమా నటులు, రాజకీయ నాయకులు, క్రికెట్ ఆటగాళ్ళ రూపంలో గణపతి మహారాజును ప్రతిక్షించడం సమంజసం కాదని పలువురు పేర్కొంటున్నారు. సాధ్యమైనంత వరకు మహాగణపతికి విగ్రహాలను పూర్వంలో విగ్రహాల వలే తయారు చేస్తే బాగుంటుందని స్థానికులు అనుకుంటున్నారు. రాజంపేటలో బైపాస్‌రోడ్డు, బోయనపల్లె, తిరుపతికి వెళ్ళే మార్గంలో ఇప్పటికే వినాయక ప్రతిమలు సిద్ధంగాఉన్నాయి. ఈనెల 25వ తేదీన వినాయక చవితి సందర్భంగా ఇప్పటికే పల్లెటూర్లలోని ప్రజలు, యువకులు విగ్రహాలని తమ ఊర్లకు తీసుకపోవడానికి సన్నాహాలు చేస్తున్నారు. ప్రతి ఊర్లలో కనీసం 2, 3 వినాయక ప్రతిమలు పెట్టుకుని మూడు నుంచి ఐదు రోజుల పాటు మరి కొందరు 9 రోజుల పాటు నవరాత్రులు ఘనంగా చవితి వేడుకలను జరుపుకుంటారు. ఈవినాయక విగ్రహాలను చిత్తూరు, కరకంబడి, నెల్లూరు, విజయవాడ, చెన్నై తదితర ప్రాంతాల నుంచి తెచ్చి రాజంపేటలో విక్రయానికి సిద్ధంగా ఉంచారు. దేవుళ్ళ పండగలకు మొదటి పూజలు అందుకునే గణపయ్య ఆయన పండుగ వస్తే ఇక వేడుకలు చెప్పనలవికాదు. గతంతో పోలిస్తే ఇప్పుడు వినాయక విగ్రహాలు రాజంపేటకు తీసుకువచ్చి వాటికి రంగులు అద్దుతున్నారు. రాజంపేట పట్టణంలో, చుట్టుపక్కల గ్రామాలల వినాయక బొమ్మలు ఎక్కడ పెట్టాలో ప్రజలు, యువకులు ఒక నిర్దేశానికి వచ్చి ఉన్నారు. రాజంపేట బైపాసు రోడ్డులో విక్రయానికి వినాయక బొమ్మలు సిద్ధంగా ఉన్నాయి.

**మట్టి వినాయక విగ్రహాలు వాడి పర్వావరణాన్ని కాపాడాలి :**

మట్టి వినియాక విగ్రహాలను ప్రజలు వినియోగించి పర్వావరణాన్ని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికే పర్వావరణం దెబ్బతినిందని శాస్త్రవేత్తలు అంటున్నారు. వినాయక చవితిని కొన్ని ఊర్లలో 3 నుంచి 5 రోజులు, 7 రోజులు, 9రోజులు 13 రోజుల పాటు ఘనంగా నిర్వహించి నిమజ్జనం చేస్తారు.

## పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి



పంటకాల్వను శుభ్రం చేస్తున్న దృశ్యం

**నందలూరు :** వర్షాలు కురుస్తున్నందు వల్ల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్X సమ్మెట శివప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం బాహుదా నుంచి కన్యకాచెరువుకు వెళ్ళే ప్రధాన కాలువలోని మురుగు నీటిని సర్పంచ్X ఆధ్వర్యంలో జేసీబీతో చెత్తను తొలగించి శుభ్రపరిచారు. ఈ సందర్భంగా సర్పంచ్X మాట్లాడుతూ పంటకాలువలలో ప్రజలు చెత్తాచెదారాన్ని పడవేయరాదని, ముఖ్యంగా పంట కాలువ ఆనుకొని ఇల్లు కట్టుకున్న వారు ఇళ్ళలోని వ్యర్థాలను కాలువలోకి వదలరాదని అలా చేయడంవల్ల నీరు నిలుబడి మురుగు పేరుకుపోయి దోమలు పెరిగి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. ఈవిషయంలో స్థానికుల సహకరించాలని ఆయన కోరారు.

# గణపయ్యల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

**శాంతి కమిటీ సభ్యుల సమావేశంలో రాజంపేట డీఎస్పీ రాజేంద్ర**



సమావేశానికి హాజరైన శాంతి కమిటీ సభ్యులు, మాట్లాడుతున్న డీఎస్పీ రాజేంద్ర

**రాజంపేట టౌన్ :** వినాయక చవితి పర్వదినం సందర్భంగా వినాయక ప్రతిమలు ఏర్పాటు చేసుకోవడానికి ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని రాజంపేట డీఎస్పీ రాజేంద్ర సూచించారు. శుక్రవారం డీఎస్పీ కార్యాలయంలో శాంతి కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో డీఎస్పీ మాట్లాడుతూ బక్రీదు, వినాయక చవితి పండుగలను మతసామరస్యానికి ప్రతీకగా ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. మూడు అడుగుల ఎత్తుకంటే పైనున్న వినాయక ప్రతిమలు తప్పనిసరిగా పోలీసుల అనుమతి ఉండాలన్నారు. వినాయక ప్రతిమను ఏర్పాటు చేసే వారు కమిటీగా ఏర్పడి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలన్నారు. విగ్రహం వద్ద బాణాసంచా, రంగులు చల్లడం, మైక్ సెట్‌లు పెట్టడం చేయకూడదన్నారు. కమిటీ వారి వివరాలు పోలీసులకు తెలిపి అనుమతి పత్రాన్ని పొందాలన్నారు. విగ్రహాలు నిలపడానికి వివాదాస్పద స్థలాలు, ట్రాఫిక్‌కు అంతరా యం కలిగించు స్థలాలను ఎంచుకోకూడదన్నారు. వినాయక విగ్రహాల ఊరేగింపు సమయంలో కొత్త వారు కానీ, అనుమానిత వస్తువులు కానీ ఉంటే వెంటనే సమాచారాన్ని పోలీసులకు తెలపాలన్నారు. వదంతులను తప్పుడు, ప్రచారాలను నమ్మ వద్దని, అవసరమైతే పోలీసు వారిని సంప్ర దించాలన్నారు. బక్రీదు పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు వారివారి మసీదుల వద్దకు ప్రార్థనలు చేసుకోవాలన్నారు. కార్యక్ర మంలో మన్నూరు సీఐ మురళీనాయక్, మన్నూరు ఎస్ఐ మహేష్, పట్టణ ఎస్ఐలు రాజగోపాల్, సత్యనారాయణ, పుల్లంపేట ఎస్ఐ చెన్నకేశవ, పెనగలూరు ఎస్ఐ శివప్రసాద్, శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎంఆర్‌వ్యాక్సిన్X పై అపోహలు వద్దు..

**పీహెచ్X సీ డాక్టర్ ఎం.శ్రీహరిరావు,**

**సెల్ : 9490000027**




పెనగలూరు : ప్రభుత్వం బాలబాలికల ఆరోగ్య సంరక్షణ కోసం సరఫరా చేసిన ఎంఆర్‌వ్యాక్సిన్X పై ప్రజలు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని పెనగలూరు పీహెచ్X సీ డాక్టర్ ఎం.శ్రీహరిరావు అన్నారు. ఆయన ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూలో మాట్లాడారు.




**ప్రశ్న :** ఎంఆర్‌వ్యాక్సిన్X వల్ల ఎవరికి ప్రయోనం చేకూరుతుంది?

**జవాబు :** ఎంఆర్ వ్యాక్సిన్X ల వల్ల 9నెలల నుంచి 15సంవత్సరాల వయసు కలిగిన బాలబాలికలందరికీ ప్రయోజనం చేకూరుతుంది. ప్రధానంగా మీజిల్స్, రూబెల్లా వ్యాధులను ఎంఆర్‌వ్యాక్సిన్X కీలక పాత్రపోషిస్తుంది.

**ప్రశ్న :** ఎంఆర్‌వ్యాక్సిన్X దేనికి తోడ్పడుతుంది?

**జవాబు :** ఎంఆర్‌వ్యాక్సిన్X (మీజిల్స్, రూబెల్లా) శరీరంలోని ప్రధాన అవయవాలైన ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, గుండె, తదితర వాటికి వైరస్ చేరకుండా నివారిస్తుంది.

**ప్రశ్న :** ఎంఆర్ వ్యాక్సిన్X ఎప్పుడైనా వేసుకోవచ్చా.?

**జవాబు :** చిన్నారులు జలుబుదగ్గు, జ్వరం లాంటి వ్యాధులు ఉన్నప్పుడు ఎంఆర్ వ్యాక్సిన్X వేసుకోకూడదు. అవి తగ్గిపోయిన తరువాత ప్రభుత్వ ప్రతినిధులు, అంగన్X వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయుల ద్వారా ఈ వ్యాక్సిన్X పొందవచ్చు.

**ప్రశ్న :** మండలంలో ఎంత మంది అర్హులున్నారు.?

**జవాబు :** పెనగలూరు మండల వ్యాప్తంగా 9నెలల నుంచి 15సంవత్సరాల వరకు 10,500మంది బాలబాలికలను ప్రభుత్వం గుర్తించింది.

**ప్రశ్న :** ఇంతవరకు ఎంత శాతం పూర్తైంది.?

**జవాబు :** పెనగలూరు మండలంలో ఈ నెల 1 నుంచి ఇప్పటి వరకు 60 శాతం ఎంఆర్ వ్యాక్సిన్X ను వేయడం జరిగింది. దాదాపు 6వేల మంది బాలబాలికలకు ప్రాథమిక, ప్రథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో ఈ కార్యక్రమం పూర్తి చేయడం జరిగిందన్నారు.

**ప్రశ్న :** అంగన్X వాడీ కేంద్రాలకు ఎంఆర్ వ్యాక్సిన్X వేయరా.?

**జవాబు :** అంగన్X వాడీ కేంద్రాలలో ఈ టీకాలు వేయడం జరుగుతుందన్నారు

## ఘనంగా భద్రావతి అమ్మవారికి పూజలు

**సిద్ధవటం :** మండల పరిధిలోని ఉప్పరపల్లె గ్రామంలోని శ్రీభద్రావతి సమేత బావన్నారాయణ స్వామి ఆలయంలో శుక్రవారం రాత్రి ఘనంగా కుంకుమార్చన పూజలు జరిగాయి. శ్రావణ మాస శుక్రవారం పురస్కరించుకొని స్థానిక ఆలయంలో భద్రావతి అమ్మవారిని వరలక్ష్మీ రూపంలో ప్రత్యేక అలంకరణ చేశారు. ఆ మేరకు మహిళా భక్తులందరూ భారీగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని కుంకుమార్చన, ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

# అన్నమాచార్యలో క్యాంపస్ ఇంటర్వ్యూలు

**రాజంపేట రూరల్ :** రాజంపేట మండల పరిధిలోని అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇఫ్ట్రోనిక్స్ విజయవాడకు చెందిన సంస్థవారు అన్నమాచార్యలో చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఇంటర్వ్యూలు, ఆన్ లైన్ లో పరీక్షలు నిర్వహించారు. 34మంది విద్యార్థులు రెండవ దశగా ఇంటర్వ్యూలకు అర్హత సాధించినట్లు ఆ సంస్థ ప్రతినిధి మాధవి తెలిపారు. కళాశాలలో విద్యార్థులు చివరి సంవత్సరం పూర్తైన వెంటనే ఉద్యోగాలు అందించాలన్న లక్ష్యంలో కళాశాల యాజమాన్యం గంగిరెడ్డి, అభిషేక్‌రెడ్డిలు విశేషంగా కృషి చేస్తున్నారని ప్రిన్సిపాల్ నారాయణ తెలిపారు. ఈ ఇంటర్వ్యూల్లో విద్యార్థులు ప్రతిభ చూపి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని ప్లేస్‌మెంట్ అధికారి శ్రీనివాసరావు సూచిం చారు.



ఆన్‌లైన్‌లో పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

## రేపు ముత్తుమారెమ్మ జాతర

**నందలూరు :** మండలంలోని నాగిరెడ్డిపల్లె దళితవాడలో వెలిసిన ముత్తుమారెమ్మ జాతర ఆదివారం అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు దర్మకర్త స్వామి ఏలుమలై పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం ప్రత్యేక పూజలు, మధ్యాహ్నం పొంగళ్ళు కార్యక్రమాలు ఉంటాయని, ఈ జాతరలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఎద్దల నాగభూషణం, స్వామిదాస్, భాస్కర్, అరవబలరాంలు పాల్గొన్నారు.

## నంద్యాలలో టీడీపీ గెలుపు ఖాయం

**రాజంపేట :** నంద్యాలలో జరగనున్న ఉప ఎన్నికలలో 20వేల ఓట్ల మెజారిటీతో టీడీపీ గెలుపు ఖాయమని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అబ్జర్వర్, తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి శవనం వెంకటసుబ్బానాయుడు అన్నారు. శుక్రవారం తెలుగుదేశం నాయకులతో కలిసి మాట్లాడుతూ ఓటమి భయంతో జగన్ మోహన్ రెడ్డి ప్రతి రోజూ సీఎం చంద్రబాబునాయుడు ఏమీ చేయలేదని ఎన్నికల ప్రచారంలో అనడం చూస్తే ఆయనకు మతిభ్రమించిందన్నారు. వైద్యసేవలకు జిల్లా తెలుగు యువత కార్యదర్శి రవికుమార్‌నాయుడు, నాయకులు చిన్నబ్బిరాజు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడిన వారికి ఫలితం దక్కుతుంది..

**-నాకు నేనే తోపు.. తురుము సినీనిర్మాత ధృవకుమార్**

**రాజంపేట టౌన్ :** కష్టపడిన వారికి నీతి, నిజాయితీలతో పనులుచేసుకుంటూ ఉన్న వారికే ఫలితం తప్పకుండా దక్కుతుందని నాకు నేనే తోపు.. తురుము.. సినీ నిర్మాత సుంకర ధృవకుమార్ అన్నారు. నూతనంగా తీయబోతున్న భారతరత్న సినిమా షూటింగ్ లొకేషన్ ను ఆయన సందర్శించి రాజంపేటలో రాష్ట్ర తొగట వీర క్షత్రియ యువ అధ్యక్షుడు ఆదినారాయణ ఆధ్వర్యంలో విలేకరులతో మాట్లాడుతూ భారత రత్న అనే సినిమా దసరాకు ట్రైలర్ విడుదల చేస్తామని, ప్రస్తుతం సినిమా షూటింగ్ 80శాతం మేరా పూర్తైందని, 20శాతం మేరా జరగాల్సి ఉందన్నారు. సెప్టెంబర్ మొదటి వారంలో కొత్త సినిమా భారత రత్న షూటింగ్ రాజంపేట, రోళ్ళమడుగు పరిసర ప్రాంతాల్లో తీయనున్నామన్నారు.

## వైభవంగా సహస్ర కుంకుమార్చన

**రైల్వేరోడూరురూరల్ :** మండలంలోని రెడ్డివారిపల్లెలో వెలసియున్న శ్రీలక్ష్మీ నరసింహస్వామి స్వామి అలయంలో శ్రావణ శుక్రవారం సంధర్భంగా సహస్ర కుంకుమార్చన వైభవంగా నిర్వహించారు. 100 మంది దంపతులుతో నిర్వహించినీ కార్యక్రమానికి పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు పండ్రా నరసింహులు కుటుంభీకులు భక్తులకు తీర్థప్రసాధవినియోగం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



## ప్రభుత్వ భూమిలో అక్రమంగా బోరు

**సిద్దవటం :** మండల పరిధిలోనిని నేకనాపురం సమీపంలోని కుంటలో అక్రమంగా బోరు వేశా రు. దీనిపై అధికారుల దృష్టికి తీసుకెళ్ళగా వీఆర్వో, రమేష్ గ్రామ సేవకులు వచ్చి పరిశీలించారు. కుంట స్థలంలో బోరు వేసినట్లుగా రెవెన్యూ వారు నిర్ధారించి దానిని సీజ్ చేశారు. ఆ ప్రదేశంలో ప్రభుత్వ స్థలం సూచిక బోర్డులను రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేశారు.



బోరును సీజ్ చేసిన అధికారులు

## పనిచేయలేని అధికారులు బదిలీపై వెళ్ళండి

**-మండల సమావేశంలో ఎంపీపీ వెంకటేశ్వర్‌రాజు**

**ఓబులవారిపల్లె :** విధులు సక్రమంగా నిర్వర్తించలేని అధికారులు బదిలీపై వెళితే ఎలాంటి అభ్యంతరాలు లేవని ఓబులవారిపల్లె మండలాధ్యక్షుడు వెంకటేశ్వర్‌రాజు స్పష్టం చేశారు. ఎంపీడీవో సమావేశ మందిరంలో శుక్రవారం ఎంపీపీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ కొన్ని శాఖల అధికారులు విధుల నిర్వహణలో బాధ్యతాయుతంగా పనిచేయడం లేదని అభిప్రాయపడ్డారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంగా పనిచేస్తే కానీ ప్రజలకు మంచి పాలన అందదని ఆయన అన్నారు. అయితే విధులు సక్రమంగా నిర్వర్తించలేని అధికారులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయకముందు బదిలీపై వెళితే మంచిదన్నారు. అనంతరం శాఖల వారీగా అధికారులు జరిగిన అభివృద్ధి పనులపై సమావేశంలో వివరించారు. అనంతరం తహశీల్దార్ నరసింహులు, ఎంపీడీవో వెంకటసుబ్బయ్యలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు గునిపాటి చెన్నరాయుడు, జడ్పీటీసీ రమణయ్య, సర్పంచ్ లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే టీడీపీ లక్ష్యం



చిట్వేలి పంచాయతీ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న కె.కె.చౌదరి

**చిట్వేలి :** పేదల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని పార్టీ మండల అధ్యక్షుడు కస్తూరి కోటేశ్వరచౌదరి అన్నారు. మండల కేంద్రమైన చిట్వేలి గ్రామ పంచాయతీ పార్టీ కుమిటీ సమావేశం శుక్రవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా కె.కె.చౌదరి మాట్లాడుతూ గృహాలు, పింఛన్ లు, రేషన్ కార్డులు అర్హులైన పేదలందరికీ అందిస్తామన్నారు. పంచాయతీలోని కమిటీలు సూచించే ప్రజాసమస్యలను అధిష్టానం దృష్టికి తీసుకెళ్ళి సత్వర పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ కొరకు కృషి చేసిన వారి పూర్తి వివరాలను తమకు అందించాలని కోరారు.

చిట్వేలి పంచాయతీలోని డ్రైనేజీ కాలువలకు మూతలు వేయాలని, ఆర్టీసీ బస్టాండులో ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాలని కమిటీ సభ్యులు సూచించారు. మండల పార్టీ ఉపాధ్యక్షుడు వీరాంజనేయరాజు, కో-ఆప్షన్ సభ్యుడు గులాంబాషా, మండల వాణిజ్య విభాగం అధ్యక్షులు గూడూరు నాగరాజు, పంచాయతీ కమిటీ ప్రధాన కార్యదర్శి షబ్బీర్, మోహన్ , రాజారెడ్డి, చంద్రశేఖర్‌యాదవ్, శివరాయల్, ఆచారి శ్రీను, నాగేశ్వర, జయరామయ్య నాయుడు, సుబ్బరాజు, సి.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

## రంగంపల్లె చెరువు ఆక్రమణలు తొలగించండి

**పుల్లంపేట :** మండల పరిధిలోని రంగంపల్లె చెరువు ఆక్రమణకు గురైందని గ్రామానికి చెందిన రైతులు తహశీల్దార్ గౌరీశంకర్‌కు ఫిర్యాదు చేశారు. శుక్రవారం రంగంపల్లె గ్రామంలో రైతు సేవలో రెవెన్యూ గ్రామసభలో రైతులు తహశీల్దార్‌కు ఆక్రమణపై వివరించారు. సర్వేనెంబర్ 333లో 170ఎకరాల విస్తీర్ణంలో చెరువు ఉందని, ఇందులో 100 ఎకరాలు ఆక్రమణకు గురయ్యాయన్నారు. చెరువు నీరు తీసుకొచ్చే కాలువను కూడా పూడ్చివేశారని ఉప్పరపల్లె, ఎగువరెడ్డిపల్లె గ్రామానికి చెందిన రైతులు ఈ కాలువను ఆక్రమించారన్నారు. చెరువుకు నీరు వస్తే 500ఎకరాలుసాగులోకి వస్తుందని వివరించారు. దీనిపై తహశీల్దార్ స్పందిస్తూ చెరువు స్థలాన్ని సర్వే చేసి బౌండరీ ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్ఐరెడ్డిప్రసాద్, సర్వేయర్ చిట్టిబాబు, వీఆర్వో ప్రియాంక పాల్గొన్నారు.



మహిళారైతుకు ఈపాసుపుస్తకాన్నిఅందిస్తున్న తహశీల్దార్

## బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలి

**సుండుపల్లె:** బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని బీసీ మహాసభ జాతీయ కన్వీనర్ అవ్వారు మల్లికార్జున తెలిపారు. శుక్రవారం బీసీ రాజకీయ సంకల్ప యాత్రలో భాగంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఓబీసీ సంఘం రాయలసీమ అధ్యక్షులు జీకే మునెయ్య, బహిరంగ మైదుకూరు అసెంబ్లీ కన్వీనర్ నరసింహులు, రాయచోటి అసెంబ్లీ కన్వీనర్ వీరబల్లి వెంకట్రమణ, సుండుపల్లె మండల కన్వీనర్ వెంకట్రమణ, రాయచోటి ఐక్యవేధిక కన్వీనర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికే గ్రామసభలు

**నందలూరు :** భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ గ్రామసభలు నిర్వహిస్తోందని తహశీల్దార్ దార్ల చంద్రశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని నూకినేనిపల్లె గ్రామంలో సర్పంచ్ సంభావపు శ్రీనివాసులు అధ్యక్షతన రైతు సేవలో రెవెన్యూ శాఖ గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఈ సభల ద్వారా రైతుల భూ సమస్యలకు పరిష్కారం చూపడం జరుగుతోందన్నారు. కొన్ని సర్వే, సబ్‌డివిజన్ నెంబర్లు వెబ్‌ల్యాండ్‌లో నమోదు కానందున వీటినమోదు కొరకు తగు చర్యలు తీసుకుంటామన్నారు.

### సినిమాగైడ్

**రాజంపేట**

సమద్ :లై
సుదర్శన్ :నేనే రాజు నేనే మంత్రి
పీవై : ఫిదా
బీఎస్: నక్షత్రం
ఎన్ఎస్ఆర్: జయజానకి నాయక

# అంకెలతో ఆట.. జీవితాలకు టాటా!

**కడప, ఆంధ్రజ్యోతి**

జిల్లాలో మట్కా మహమ్మారి వేల కుటుంబాలపై కాటు వేసింది. భూతంలా వారిని వెంటాడుతోంది. వారిని ఆ వ్యసనం నుంచి విముక్తి పరిచేందుకు ఎస్పీ అట్టాడ బాబూజీ కొద్దిరోజులుగా యోచిస్తూ వారిలో పరివర్తన తీసుకువచ్చేందుకు ప్రత్యేకంగా ఒక కార్యక్రమాన్ని రూపొందించారు. ఇందులో మొదటగా శనివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మట్కా బాధిత కుటుంబాలు, ఇప్పటికే పోలీసులు గుర్తించిన మట్కా నిర్వాహకులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ బాబూరావునాయుడు కూడా హాజరు కానున్నారు.

### రెండువేల మంది గుర్తింపు

జిల్లాలో జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, మైదుకూరు, ఖాజీపేట, పోరుమామిళ్ల, బద్వేల్, రాజంపేట, కడప, ఎర్రగుంట్ల, రాయచోటి.. ఇలా చాలా పట్టణాలతో పాటు పలు మండల కేంద్రాల్లో కూడా మట్కా వ్యసనానికి గురవుతున్నారు. ఇళ్లు, ఆస్తులు అమ్ముకొని పిల్లలను చదివించుకోలేక బతుకు భారమై రోడ్డున పడ్డ కుటుంబాలు చాలా వున్నాయి. ఇలాంటి కుటుంబాలను ఆ దుస్థితి నుంచి విముక్తి కలిగించేందుకు ఎస్పీ పరివర్తన కార్యక్రమాన్ని చేపట్టారు. ఇప్పటికే మట్కా ఆడేవారు, ఆడించేవారు, కంపెనీలు, సబ్ కంపెనీలు నడిపేవారు బాధితులను గుర్తించారు. వీరందరితో శనివారం అవగాహన సమావేశం నిర్వహించనున్నారు. మట్కా కారణంగా నష్టపోయిన కుటుంబాలను, వారి బాధలను వ్యక్తపరచే విధంగా వారి కష్టనష్టాలు ఇంకొకరికి కనువిప్పు కలిగేలా ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. అంతేకాదు.. తదుపరి కార్యాచరణలో భాగంగా ఇలాంటి కుటుంబాలను గుర్తిస్తుండడం, మట్కా వల్ల కలిగే నష్టాలను, చెడులను వారికి తెలియపరచేందుకు అవగాహన కల్పిస్తుండడం, డ్వాక్రా మహిళలను కూడా ఈ దిశగా ప్రోత్సహించి వారి ద్వారా కూడా ఈ మట్కా వ్యసనం నుంచి బాధితులను దూరం చేసేందుకు అవగాహన కల్పించడం లాంటి కార్యక్రమాలు చేపట్టనున్నారు. మట్కా నుంచి బయటపడి వారి కుటుంబ బాట్లో వెలుగు నింపే ప్రయత్నం చేస్తున్నారు.

### గతంలో ఇలాంటి కార్యక్రమాలు

ఎస్పీ అట్టాడ బాబూజీ గతంలో విశాఖ జిల్లా పాడేరులో ఓఎస్‌డీగా పనిచేసినప్పుడు కూడా ఇలాంటి సామాజిక సేవ చైతన్య కార్యక్రమాలను చేపట్టారు. 'స్ఫూర్తి' పేరుతో గిరిజన యువకులకు పోటీ పరీక్షలకు నిష్ణాతులైన వారితో శిక్షణ ఇప్పించి వారికి ఉద్యోగాలు దక్కేలా చేశారు. సుమారు వందమందికి పైగా స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ద్వారా ఎంపికై వివిధ కేడర్లలో ఉద్యోగాలు సంపాదించారు. అలాగే పాడేరు అటవీ ప్రాంతాల్లో వుండే గిరిజన వృద్ధులకు కంటిచూపు తగ్గడంతో వారి బాధలు గమనించి 'దర్శిని' అనే కార్యక్రమం ద్వారా వెయ్యి మందికి కంటి ఆపరేషన్లు చేయించారు. ఇలాంటి సేవా భావం కలిగిన అట్టాడ బాబూజీ కడపలో చేపట్టిన ఈ కార్యక్రమం కూడా మంచి ఫలితాలు ఇవ్వాలని ఆశిద్దాం.

### వ్యసనాల నుంచి వెలుగువైపు

జిల్లాలో పరివర్తన పేరుతో చేపడుతున్న ఈ కార్యక్రమంపై ఎస్పీ బాబూజీతో మాట్లాడగా అందుకు ఆయన స్పందిస్తూ జన్మరీత్యా అందరూ సమానులే ! అయినప్పటికీ వారి వారి వ్యక్తిగత మానసిక బలహీనతలు ఇతరత్రా కారణాల వల్ల వ్యసనాలకు బానిసలై బంగారు బతుకులను పాడు చేసుకుంటున్నారు. ఇలాంటి నిర్భాగ్యుల జీవితాల్లో మార్పు కలిగించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. ఎవరు కూడా ఇలాంటి వ్యసనాలకు లోనై మంచి భవిష్యత్ ను చెడగొట్టుకోకూడదని ఆయన సూచించారు. మట్కా లాంటి వ్యసనాల ద్వారా కుటుంబ ఆర్థిక పరిస్థితి దెబ్బతినడమే కాకుండా పిల్లల భవిష్యత్ పై కూడా ఈ ప్రభావం చూపుతుందని, ఇలాంటి వాటికి అందరూ దూరంగా వుండాలని ఆయన కోరారు.

# ప్రజలకు అందని జీఎస్టీ ఫలాలు

**కడప, కోటిరెడ్డిసర్కిల్**

జీఎస్టీ అమలులోకి రాకముందు రాష్ట్ర పరిధిలో వరకు 5 శాతం, ఇతర రాష్ట్రాలకు సరుకు రవాణా సరఫరా చేస్తే 2 శాతం, మార్కెట్ కమిటీకి చెల్లించాల్సిన ఫీజు ఒక్క శాతం చొప్పున ఉండేది. ప్రస్తుతం మార్కెట్ కమిటీ శాతం ఫీజు తప్ప ఇతర పన్నులు పూర్తిగా మినహాయింపు ఇచ్చారు. ఏ రాష్ట్రంలో కూడ పప్పులపై పన్నులేదు. ఇతర రాష్ట్రాల నుంచి జిల్లాలకు, జిల్లా నుంచి ఇతర రాష్ట్రాలకు కంది, పెసర పప్పులను రవాణా చేసుకునే వెసులుబాటు కల్పించారు. వ్యాపారుల మధ్య పోటీ పెరగడంతో ధర కూడా తగ్గింది. కాగా తెలుగు రాష్ట్రాలతో పాటు కర్నాటక, మహారాష్ట్ర, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలు దేశ మొత్తానికి సరఫరా చేస్తాయి.

ప్రస్తుతం హోల్‌సేల్ మార్కెట్లో కిలో కందిపప్పు ధర రూ.50 పలుకుతోంది. దీనికి ఎలాంటి పన్ను లేకపోవడం వల్ల కొద్ది పాటి తేడాతో ప్రజలకు చేరాల్సి ఉంది. అయితే చిల్లర వ్యాపారులు మాత్రం కిలో రూ.60 నుంచి రూ.70 వరకు విక్రయిస్తున్నారు. ఈ విధంగా జిల్లాలో సుమారు రోజుకు పది వేల కిలోల చొప్పున మూడు లారీల కందిపప్పు వినియోగం ఉంటుందనేది అనధికార అంచనా. ఈ లెక్కన కిలోకు అదనంగా ప్రజలు రూ.10 నుంచి రూ.20 వరకు చెల్లిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ అంచనా ప్రకారంగా ఒక్కో లారీ సరుకు రూ.ఒక్క లక్ష నుంచి రూ.2 లక్షల వరకు ప్రజలపై భారం పడుతోందని తెలుస్తోంది. రోజుకు మూడు లారీలు అంటే రూ.3 నుంచి రూ.6 లక్షల వరకు భారం ఉంటుందనే ప్రాథమిక అంచనా మాత్రమే.

అదే విధంగా పెసరపప్పు కూడ రోజుకు ఒక లారీ మేరకు వినియోగం ఉంటుందని తెలుస్తోంది. ప్రస్తుతం దీని ధర హోల్‌సేల్‌లో రూ.55 నుంచి రూ.60 కాగా చిల్లర వ్యాపారులు మాత్రం రూ.65 నుంచి రూ.75 వరకు విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రకారంగా రోజుకు రూ.లక్ష చొప్పున అదనపు భారం వినియోగదారులపై పడుతోందని అనధికార అంచనా. రోజుకు సుమారు రూ.7 లక్షలంటే నెలకు రూ.2 కోట్లపైనే భారం పడుతోందనేది అంచనా. ఇదే తరహాలో రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లో కూడ లెక్కిస్తే భారం అధికంగానే ఉంటుంది. ప్రభుత్వ ఏదైతే ఆశించి పన్ను మినహాయించిందో అందుకు తగ్గ ఫలాలు క్షేత్రస్థాయిలోని ప్రజలకు అందుబాటులోకి రాలేదని తెలుస్తోంది.

**వ్యాపారులు, వినియోగదారుల మాట ఇలా..**

హోల్‌సేల్ వ్యాపారి నుంచి పప్పు కొనుగోలు చేశాక దానిని శుభ్రం చేయడం, ప్యాకింగ్, రవాణా, హమాలీల ఖర్చులు కూడా ఉండటంతో ధర పెంచి అమ్మకం తప్పడం లేదని చిల్లర వ్యాపారుల వాదన. వీటికి ఎక్కువగా ఖర్చులు, లాభాలు వేసుకోవడం ఎంతవరకు సమంజసమని వినియోగదారులు ప్రశ్నిస్తున్నారు. దీనిపై అధికార యంత్రాంగం దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు.

# జోరుగా జీరో బిజినెస్

**ఆంధ్రజ్యోతి, కడప సిటీ**

హైదరాబాద్‌లోని బేగంబజారు నుంచి నిత్యం జిల్లాకు కోట్లాది రూపాయల విలువ చేసే నిత్యావసర వస్తువులు రవాణా అవుతున్నట్లు సమాచారం. వే బిల్లులకు వెసులుబాటు వుండడంతో అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. గతంలో మాదిరిగా చెక్‌పోస్టులు లేకపోవడంతో బేగంబజారులో లారీలో సరుకు లోడైతే జిల్లాకు చేరే వరకు పట్టించుకున్న నాథుడు లేడు. ఇలా ప్రతిరోజు దాదాపు రూ.5కోట్ల మేర నిత్యావసర వస్తువులు దిగుమతి అవుతున్నట్లు వ్యాపారవర్గాల్లో ప్రచారం సాగుతోంది.

### బేగం బజార్.. జీరో బజార్

హైదరాబాద్‌లోని బేగంబజారు అంటే వ్యాపారుల పరిభాషలో జీరో బజారుగా పిలుస్తారు. ఎందుకంటే ప్రభుత్వానికి పన్ను చెల్లించకుండా ఇక్కడ వ్యాపారం చేయడం బిజినెస్ మేన్ల నైజం. మనిషి నిద్ర లేచినప్పటి నుంచి రాత్రి పడుకునే వరకు దైనందిన జీవితానికి అవసరమైన వస్తువులన్నీ ఇక్కడ నుంచే దిగుమతి అవుతుంటాయి. దీంతో ఇక్కడ లేని వస్తువు వుండదని చెబుతారు. ఎలక్ట్రానిక్స్, ఫ్యాన్సీ నిత్యావసర వస్తువులు, చెప్పులు ఇలా ప్రతి వస్తువు అక్కడ నుంచి కడపతో పాటు ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, రాజంపేట, రాయచోటి, బద్వేల్, పులివెందుల, మైదుకూరు ఇలా ప్రతి పట్టణానికి సరఫరా అవుతున్నట్లు చెబుతున్నారు. కడపలో అయితే బీకేఎం స్ట్రీట్‌కు చెందిన నలుగురు వ్యాపారులు అయితే కోట్లాది రూపాయల విలువ చేసే జీరో సరుకును డంప్ చేసుకున్నట్లు సమాచారం. ఎక్కడే కానీ తనిఖీ లేకపోవడంతో ఇదే అదనుగా భావించి కోట్లాది రూపాయలు విలువచేసే వస్తువులను వ్యాపారులు డంప్ చేసుకున్నట్లు సమాచారం. కడపతో పాటు ప్రొద్దుటూరు.. ఇలా అన్నిచోట్ల తనిఖీలు చేస్తే చాలా వరకు షాపుల్లో వేబిల్లులు దొరకవని డిస్ట్రిబ్యూటర్లు చెబుతున్నారంటే జీరో బిజినెస్ ఎంత యథేచ్ఛగా సాగుతుందో చెప్పుకోవచ్చు.

### వే బిల్లులు ఇలా ..

తయారీదారుని నుంచి డిస్ట్రిబ్యూటర్ సరుకులు కొనుగోలు చేస్తే అందులో సరుకుల ధరతో పాటు ఆయా వస్తు రూపంలో పన్నులను బిల్లులు పొందుపరుస్తారు. బిల్లులో వుండే సరుకుల వివరాలు ? ఎంత సరుకు ? ఎంత విలువ ? ఎంత పన్ను తదితర వివరాలను వేబిల్లుల్లో పొందుపరుస్తారు. 50 వేలు లోపు సరుకులకు అయితే వేబిల్లులు అవసరం లేదు. ఆపైబడిన వాటికి వేబిల్లు అవసరం. అయితే హైదరాబాద్ నుంచి వచ్చే సరుకుల్లో చాలా వరకు వేబిల్లులు లేకుండానే జిల్లాకు చేరుతున్నట్లు చెబుతున్నారు. ఇలా చేరిన వస్తువులకు తయారీదారుడు పన్నులు ప్రభుత్వానికి చెల్లించడం లేదు. కొనుగోలుదారుడు మాత్రం ఎంఆర్‌పీ రేట్లకు కొనుగోలు చేస్తూ పన్నులు చెల్లిస్తున్నాడు. జీరో దందాకు ఫుల్‌స్టాప్ పెట్టాలంటే తయారీదారునిపై కేసు నమోదు చేసి లైసెన్స్ రద్దు చేస్తే తప్ప ఈ బిజినెస్ అడ్డువడదని వ్యాపారులు చెబుతున్నారు. మొత్తానికైతే వేబిల్లులు మాత్రం జీరో బిజినెస్ మాత్రం యమజోరుగా సాగుతోంది.

# బైకు-లారీ ఢీ

**ఒకరికి తీవ్రగాయాలు**


**రాజంపేట టౌన్**



రాజంపేట ఆసుపత్రిలో అశోక్

రాజంపేట బోయనపల్లె అన్నమాచార్య ఇంజనీరింగ్ సమీపంలోని మెయిన్ రోడ్డు వద్ద శుక్రవారం ఏపీ04ఏఈ0057 అనే నెంబరు గల బైక్, టీఎన్ 18బీ4689 అనే నెంబరు గల లారీ ఢీకొన్నాయి. దీంతో బైకుపై వెళుతున్న అశోక్ అనే యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108కు ఫోన్ చేయగా హుటాహుటిన 108 అక్కడికి చేరుకొని గాయాలపాలైన అశోక్‌ను రాజంపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో ప్రథమ చికిత్సడాక్టర్లు చేసి మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయాకు తరలించారు. సంఘటనా స్థలాన్ని మన్నూరు ఎస్ఐ మహేష్, పోలీసులు పరిశీలించారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు రాజంపేట మండలం పులపత్తూరుకు చెందిన అశోక్ శుక్రవారం ఉదయం కువైట్ నుండి చెన్నై ఎయిర్‌పోర్టులో దిగాడని, అనంతరం రాజంపేటలో ఉన్న తన తమ్ముడితో కలిసి ద్విచక్ర వాహనంలో స్వగ్రామమైన పులపత్తూరుకు వెళ్ళారని, అనంతరం అక్కడ నుంచి పనిమీద రాజంపేటకు వస్తూ ఉండగా కడప వైపు నుంచి రాజంపేట వైపు వస్తున్న లారీ ఢీ కొనిందని, దీంతో అశోక్‌కు కుడిచేయి విరిగిందని, కుడిచెవి తెగిందని, తలకు, శరీరానికి దెబ్బలు తగిలాయన్నారు. దీనిపై ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తామన్నారు. కువైట్ నుండి ఇండియాకు వచ్చి గంట గడవకముందే ఏంటీ ఈ ప్రమాదం అని పులపత్తూరు గ్రామస్తులు ఆవేదనను వ్యక్తం చేశారు.

**మినీ లోకం**




# నాలుగు నెలల తర్వాత స్వగ్రామానికి చేరిన మృతదేహం

**వేంపల్లె**

పొట్టకూటి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లిన ఓ అభాగ్యుడు అక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యులు కడసారి చూపుకోసం మృతదేహాన్ని ఇండియాకు తీసుకొచ్చేందుకు వ్యయప్రయాసలు పడ్డారు. మండలంలోని వెలమవారిపల్లెకు చెందిన పగిడపల్లె జిలీఫ్ (38) ఈ ఏడాది ఏప్రిల్ 15వ తేదిన సౌదీ దేశంలో మృతి చెందాడు. ఏడాదిన్నర క్రితం పనినిమిత్తం షేక్ ఇంటికి కువైట్‌కు వెళ్లాడు. అక్కడి నుంచి షేక్ బంధువుల ఇంటికి పనికి పంపారు. అక్కడ జిలీఫ్‌ను తీవ్రంగా కొట్టి హత్య చేశారని అప్పట్లో అతని భార్య ఆరోపించింది. మృతదేహాన్ని ఇండియాకు తరలించాలని భారత రాయబార కార్యాలయానికి సౌదియా లోని లేఖలు పంపినప్పటికీ ఏ మాత్రం పట్టించుకోకపోవడంతో మృతుడి సోదరుడు హిదయతుల్లా సౌదియాకు వెళ్లి నెల రోజుల పాటు ప్రయత్నించి ఎట్టకేలకు శుక్రవారం రాత్రి మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకొచ్చారు. దీంతో కుటుంబ సభ్యులు బోరున విలపించారు.

భార్యాబిడ్డలతో జిలీఫ్ (ఫైల్) నాలుగు నెలల తర్వాత స్వగ్రామానికి చేరిన మృతదేహం



# రాంనగర్‌లో చోరీ కేసు నమోదు

**రాజంపేట టౌన్**

ఈ నెల 9వ తేదిన రాంనగర్‌లో నివాసముంటున్న వెంకటసుబ్బమ్మ, నాగరాజా ఇంటిలో దొంగతనం జరిగిందని, దీనిపై శుక్రవారం పట్టణ పోలీస్‌స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. ఇచ్చిన ఫిర్యాదులో మూడున్నర తులం విలువ చేసే నల్లపూసల బంగారు దండ, 6వేల డబ్బులు చోరీకి గురైనట్లు కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

# ప్రొద్దుటూరులో 'డాక్టర్' ఉన్మాదం

- జిల్లా ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్‌పై సిరంజీతో దాడి
- ఉన్నతాధికారుల దృష్టికి ఘటన
- డీఎస్పీ విచారణ


సీఐ సదాశివయ్యతో మాట్లాడుతున్న డాక్టర్ లక్ష్మీప్రసాద్, బద్వేలి శ్రీనివాసులరెడ్డి


డాక్టర్ డేవిడ్‌రాజ్


వివరాలు తెలుసుకుంటున్న డీఎస్పీ శ్రీనివాసులు


దాడికి నిరసనగా సెక్యూరిటీ సిబ్బంది ఆందోళన

**ప్రొద్దుటూరు క్రైం :** ప్రొద్దుటూరు జిల్లా ఆస్పత్రిలో ఓ డాక్టర్ ఉన్మాదిగా మారాడు. విధులు సక్రమంగా నిర్వహించమని చెప్పినందుకు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీప్రసాద్‌పై ఆర్థో వైద్యుడు డాక్టర్ డేవిడ్‌రాజ్ ఎయిడ్స్ రోగి నుంచి తీసిన రక్తంతో నింపిన సిరంజీతో దాడి చేశాడు. ఈ ఘటన శుక్రవారం ఉదయం జిల్లా ఆస్పత్రి ప్రాంగణం మదర్ థెరిస్సా విగ్రహం వద్ద చోటు చేసుకుంది. కాగా ఈ ఘటన గురించి వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లింది. కాగా జరిగిన సంఘటన గురించి ప్రొద్దుటూరు డీఎస్పీ ఆర్ల శ్రీనివాసులు విచారణ చేపట్టారు. పూర్తి వివరాల్లోకి వెళితే... డాక్టర్ డేవిడ్‌రాజ్ 2014 సంవత్సరం చివరలో ప్రొద్దుటూరు జిల్లా ఆస్పత్రికి ఆర్థో వైద్యుడిగా వచ్చారు. ఆర్థో విభాగంలో ఇద్దరు వైద్యులు ఉన్నారు. అయితే ఇటీవల ఓ రోగికి డాక్టర్ డేవిడ్‌రాజ్ ఆపరేషన్ చేశారు. ఆ రోగి ఆ వైద్యుడికి తెలియకుండానే ఆస్పత్రి నుంచి వెళ్లిపోయాడు. అదీగాకుండా గురువారం రాత్రి ఆర్థోకు సంబంధించి ఎవరిని ఆస్పత్రిలో చేర్చుకోవద్దని చెప్పినా కూడా డ్యూటీ డాక్టర్ ఒకరు రోగిని చేర్చుకోవడంపై డాక్టర్ డేవిడ్‌రాజ్ ఆగ్రహంతో ఊగిపోయాడు. శుక్రవారం ఉదయం ఆస్పత్రికి వచ్చిన ఆయన ఆర్ఎంవో డాక్టర్ డేవిడ్ సెల్వరాజ్‌తో వాగ్వాదానికి దిగాడు. విచారిస్తానని చెప్పడంతో అక్కడి నుంచి వెళ్లిపోయాడు. ఇదే క్రమంలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఓ రోగి నుంచి సిరంజీలో రక్తం డాక్టర్ డేవిడ్‌రాజ్ తీసుకున్నాడు. డ్యూటీలో ఉన్న నర్సు అక్షేపణ తెలిపినా పట్టించుకోలేదు. అదే సమయంలో వార్డుల తనిఖీలో ఉన్న మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీప్రసాద్ ఆస్పత్రి అవరణలోని మదర్ థెరిస్సా విగ్రహం వద్దకు రాగానే వెనుకవైపు నుంచి వచ్చిన డాక్టర్ డేవిడ్‌రాజ్ తనతో తెచ్చుకున్న సిరంజీతో దాడికి పాల్పడ్డాడు. అదృష్టవశాత్తు సూదీ దిగలేదు. సిరంజీలో నుంచి రక్తం చింది డాక్టర్ లక్ష్మీప్రసాద్ చొక్కా, బనియన్‌పై పడింది. దీంతో అక్కడ వున్న వైద్య సిబ్బంది ఆ ఘటనతో నివ్వెరపోయారు. వెంటనే డాక్టర్ లక్ష్మీప్రసాద్ ఒంటిపై సూది దిగిందా అని ఆర్ఎంవో డాక్టర్ డేవిడ్ సెల్వరాజ్, ఇతర వైద్యులు క్షుణ్ణంగా పరిశీలించారు. అయితే సూది బాడీలోకి దిగిన ఛాయలు కన్పించలేదు. దీంతో వైద్యులు ఊపిరి పీల్చుకున్నారు. ఇదిలా ఉండగా ఘటన సమాచారం అందుకున్న ఆస్పత్రి అభివృద్ధి కమిటీ వర్కింగ్ చైర్మన్ బద్వేలి శ్రీనివాసులరెడ్డి ఆస్పత్రికి చేరుకుని డాక్టర్ లక్ష్మీప్రసాద్‌ను పరామర్శించారు. జరిగిన సంఘటన గురించి తెలుసుకున్నారు.

**దాడికి కారణమేంటీ ?:** కాగా జిల్లా ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీప్రసాద్‌పై ఆర్థో వైద్యుడు డాక్టర్ డేవిడ్‌రాజ్ ఎయిడ్స్ రోగి రక్తంతో నింపిన సిరంజీతో దాడికి కారణాలేంటీ అనే విషయమై ఆస్పత్రిలో జోరుగా చర్చ జరిగింది. ఆర్థో విభాగంలో ఇద్దరు వైద్యులు ఉండగా, డ్యూటీ సక్రమంగా చేస్తూ, ఆపరేషన్లు నిర్వహిస్తున్నా, ఆస్పత్రి వైద్యాధికారులు తననే ప్రశ్నిస్తున్నారని, మరో వైద్యుడి తీరును ఎందుకు ప్రశ్నించరని మదనపడేవాడని సిబ్బంది చెప్పుకొంటున్నారు. ఈ క్రమంలోనే ఓ రోగి ఆస్పత్రి నుంచి తన ప్రమేయం లేకుండా వెళ్లిపోవడం, గురువారం రాత్రి మరో రోగిని చేర్చుకోవడం, ఈ కారణాల వల్లనే ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీప్రసాద్‌పై సిరంజీ దాడికి పాల్పడినట్లుగా ఇక్కడి సిబ్బంది భావిస్తున్నారు. కాగా సిరంజీతో దాడి ఘటన తెలుసుకున్న ప్రొద్దుటూరు డీఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, ఆర్బన్ సీఐ సదాశివయ్య, వన్‌టౌన్ సీఐ వెంకటశివారెడ్డి, టూటౌన్ ఎస్ఐ మధుమల్లేశ్వర్‌రెడ్డిలు తమ సిబ్బందితో ఆస్పత్రికి చేరుకుని మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీప్రసాద్, దాడికి పాల్పడిన వైద్యుడు డేవిడ్‌రాజ్‌లను వేర్వేరుగా విచారించారు. కాగా జరిగిన సంఘటన విచారణ చేసేందుకు డీసీహెచ్ఎస్ డాక్టర్ జయరాజన్ ప్రొద్దుటూరు జిల్లా ఆస్పత్రికి వచ్చారు. దీనిపై ఇక్కడి వైద్యులతో సమావేశమై విచారణ చేస్తున్నారు. పోలీసు అధికారులతోను ఆయన సమావేశం అయ్యారు. దాడికి పాల్పడిన డాక్టర్ డేవిడ్‌రాజ్‌ను ప్రభుత్వానికి సరెండర్ చేసే అలోచనలో వైద్యాధికారులు ఉండగా, ఘటన గురించి ఇంకా తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసు అధికారులు చెబుతున్నారు.

**సెక్యూరిటీ సిబ్బంది నిరసన :** మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీప్రసాద్‌పై డాక్టర్ డేవిడ్ రాజ్ సిరంజీతో దాడికి పాల్పడటాన్ని నిరసిస్తూ ఇక్కడి సెక్యూరిటీ సిబ్బంది నిరసన కార్యక్రమం చేపట్టారు. డాక్టర్ డేవిడ్‌రాజ్ చర్యలను తీవ్రంగా ఖండించారు. అతనిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలంటూ నినాదాలు చేశారు.

# పెండింగ్ కేసుల పరిష్కారంపై జిల్లా జడ్జి ప్రత్యేక దృష్టి

- నేడు జ్యుడీషియల్ అధికారులతో సమావేశం
- కో-ఆర్డినేషన్ కమిటీతో రివ్యూ

**కడప లీగల్ :** సుప్రీంకోర్టు, హైకోర్టు ఆదేశాలు, సూచనల మేరకు జిల్లా ప్రధాన జడ్జి జి.శ్రీనివాస్ పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రధానంగా 2012 వరకు ఉన్న కేసులన్నింటిని 2018 మార్చి 31 నాటికి పూర్తి స్థాయిలో పరిష్కరించాలని హైకోర్టు సూచించింది. ఈ మేరకు వీటిని పరిష్కరించే దిశగా జడ్జి ముందుకు సాగుతున్నారు. ఇందుకు జ్యుడీషియల్ అధికారులతో పాటు, కో-ఆర్డినేషన్ కమిటీలో ఉన్న ఇతర ప్రభుత్వ శాఖల అధికారుల సమన్వయంతో పెండింగ్ కేసులను పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు అడుగులు వేస్తున్నారు. ఈ మేరకు ఈనెల 19వ తేదీ శనివారం ఇటు జ్యుడీషియల్ అధికారులతో అటు కో-ఆర్డినేషన్ కమిటీ సభ్యులతో సమావేశం కానున్నారు. ఇందులో భాగంగా ఉదయం 10 గంటలకు జిల్లాలోని ఆయా ప్రాంతాల్లో ఉన్న 35 కోర్టుల జడ్జిలతో జిల్లా కోర్టు ఆవరణంలోని డీఎల్ఎస్ఏ(లోక్‌అదాలత్)లో సమావేశం కానున్నారు. ఆయా కోర్టుల పరిధిలో 2012కు ముందు వరకు ఎన్ని కేసులు పెండింగ్‌లో ఉన్నాయి...? ఆ తరువాత నుంచి ఇప్పటి వరకు ఏయే కేసులు ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి...? వీటిలో ప్రధానంగా 2012 వరకు ఉన్న కేసులను హైకోర్టు ఆదేశాల మేరకు వచ్చే మార్చి నాటికి ఎలా... ఏ ప్రకారం పరిష్కరించాలి అన్న అంశాలపై చర్చించనున్నారు. అలాగే మధ్యాహ్నం 3-30 గంటలకు జిల్లా కో-ఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించనున్నారు. సమావేశానికి కో-ఆర్డినేషన్ కమిటీ సభ్యులైన కలెక్టర్ బాబూరావునాయుడు, ఎస్పీ అట్టాడ బాబూజీ, సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ హాజరు కానున్నారు. వీరితో పాటు ఎక్సైజ్, ఫారెస్ట్ అధికారులు కూడా సమావేశంలో పాల్గొననున్నారు.

**ప్రతి పెండింగ్ కేసును పరిష్కరిస్తాం :** సుప్రీంకోర్టు, హైకోర్టు ఆదేశాల మేరకు 2012 వరకు ఉన్న ప్రతి పెండింగ్ కేసును పరిష్కరిస్తామని, ఇందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేస్తున్నామని జిల్లా ప్రధాన జడ్జి జి.శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2018 మార్చి నాటికి 2012కు ముందున్న ప్రతి పెండింగ్ కేసును పరిష్కరించాలని హైకోర్టు సూచిందన్నారు. అందులో భాగంగా శనివారం జిల్లా కోర్టు ఆవరణంలోని డిఎస్ఎస్ఏ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు జ్యుడీషియల్ అధికారులతో, మధ్యాహ్నం 3-30 గంటలకు కో-ఆర్డినేషన్ కమిటీ సభ్యులతో సమావేశమై పెండింగ్ కేసులు, వాటి పరిష్కార అంశాలపై చర్చించనున్నట్లు చెప్పారు.



**పాఠకులకు సూచన:**

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.

బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.

పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

\- మేనేజర్

# రాజ సౌరభం.. దుస్థితి దుర్భరం

## రోతగా మారిన పాత కలెక్టరేట్

## 200 ఏళ్ల పైబడ్డ చరిత్ర..

## మూలపడ్డ మ్యూజియం ప్రతిపాదన

## పట్టించుకునేవారెవరో !

**కడప, సెవెన్‌రోడ్స్**

రాజసం.. రాజసౌరభం.. రాజదర్పం. .. చూడగానే సగటు మనిషికి కలిగే అనుభూతి. అదే కడప నగర నడిబొడ్డున 200 సంవత్సరాల క్రితం నిర్మించిన కలెక్టరేట్. ప్రస్తుతం పాత కలెక్టరేట్. గతంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ సహా వందల సంఖ్యలో అధికారులు, పదుల సంఖ్యలో సెక్షన్లు, వేల సంఖ్యలో సందర్శకులతో హడావుడిగా దర్శన మిచ్చేది. ప్రస్తుతం జనం లేక బోసిపోయింది. ఇక్కడి పరిపాలన కొత్త కలెక్టరేట్‌కు మారి పోవడంతో పాత కలెక్టరేట్ హంగామా గత వైభవంగా మారింది. ఆలనాపాలనా లేక కొన్ని సెక్షన్లు ఇప్పటికే శిథిలావస్థకు చేరుకున్నాయి. పర్యవేక్షణ, పరిశీలన లేకపోవ డంతో రాత్రివేళ మందుబాబులకు అడ్డాగా, చెత్త వేసే డంప్‌గా మారింది. కొన్ని సెక్షన్ల వద్ద శ్లాబ్ పెచ్చులూడి ఎప్పుడు కూలుతుందో నన్న స్థితికి చేరుకున్నాయి. కొత్త కలెక్టరేట్ పాలన ప్రారంభమయ్యాక ఈ కలెక్టరేట్ మ్యూజియంగా చేస్తామన్న అధికారుల ప్రతిపాదనలు మూలన పడ్డాయి. 'రాజసం ఉట్టిపడిన కలెక్టరేట్ ఇదేనా' అంటూ ఆ దారి వెంట వెళ్లేవారు గత వైభవం గుర్తుకు తెచ్చు కుంటున్నారు.

### 200 ఏళ్ల క్రితం నిర్మాణం

పాత కలెక్టరేట్ భవనాన్ని 1808లో నిర్మించి నట్లు కొన్ని చారిత్రక పరిశోధనల ద్వారా తెలుస్తోంది. అయితే ఇందుకు సంబంధించి శిలాఫలకం లిఖితపూర్వక ఆధారాలు లేకున్నా నిర్మాణం డిజైన్‌ను బట్టి 200 ఏళ్ల క్రితం నిర్మితమైనట్లు స్పష్టమవుతోంది. ఈ నిర్మాణం కాకముందు అప్పట్లో జిల్లా ప్రధాన కేంద్రంగా సిద్ధవటం వుండేది. అక్కడ నుంచే బ్రిటిష్ పాలకులు పాలన చేసేవారు.


పాత కలెక్టరేట్

### చెదిరిన రాజసం.. తప్పిన దర్పం

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 2008 మే 22న కొత్త కలెక్టరేట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 2016 ఏప్రిల్ 20న ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొత్త కలెక్ట రేట్‌ను ప్రారంభించారు. 2016 మే 19 నుంచి కొత్త కలెక్టరేట్‌లో పాలన ప్రారంభమైంది అప్పటి నుంచి పాత కలెక్టరేట్ రోజు రోజుకు కళ తప్పుతూ వస్తోంది. రాజసం ఉట్టిపడిన భవనం కళా విహీనంగా మారింది. భవనం లోపల మందు బాటిళ్లు కనిపిస్తూ చెత్తాచెదారంతో డంప్‌ను తలపిస్తోంది. భవనంలో తెగి వేలాడుతున్న తీగలు భవనం శిథిలావస్థకు చేరుకుందనేలా చేస్తున్నాయి. పెచ్చులూడిన శ్లాబ్, వంగి పోయిన దంతెలు దర్శనమిస్తున్నాయి. అంతేకాక ప్రధాన గేటు వద్ద వున్న చిన్నపార్కు మొక్కలు ఎండిపోయి, ఎండిన ఆకులతో అడవిని తలపిస్తోంది.


పాత కలెక్టరేట్‌లో తెగి వేలాడుతున్న విద్యుత్ తీగలు

### రాజసం ఉట్టిపడే నిర్మాణం


రాయి, ఇటుక సహా ఇసుక, సున్నం, బెల్లం, కోడిగుడ్ల మిశ్రమంతో తయారుచేసిన గచ్చు, రంగూన్ టేకు, ఉక్కుతో నిర్మించారు. కింది నుంచి పై అంతస్తులకు వెళ్లేందుకు నాలుగు వైపులా తాపలు వున్నాయి. తాపల మార్గంలో 7 మలుపులు వుండడం విశేషం. ఈ నిర్మాణాన్ని చూస్తే చాలు.. రాజసం ఉట్టిపడు తున్నట్లు అనుభూతికి లోనుకాకతప్పదు. ఎవరేమి చేసినా చెక్కుచెదరమనే ధీమా వ్యక్తపరచే గోడలు రాజదర్పాన్ని గోచరించే ముఖద్వారంతో నిండైన రాజసానికి ఈ నిర్మాణం దర్పణంగా నిలుస్తోంది.

### మూలపడ్డ మ్యూజియం ప్రతిపాదనలు

పాత కలెక్టరేట్ భవనాన్ని మ్యూజియంగా మారుస్తామని అధికారులు చెబుతూ వచ్చారు. అయితే ఇంతవరకు అలాంటి ప్రతిపాదనలు సిద్ధం చేసిన దాఖలాలు కని పించడం లేదు. అసలు ఈ ప్రతిపాదనల గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లలేదని తెలుస్తోంది. ఏది ఏమైనా ఈ చారిత్రక కట్టడాన్ని ప్రజలకు ఉపయోగపడే రీతిలో వుంచాల్సిన బాధ్యత అధికారులపై వుంది.


అడవిని తలపిస్తున్న చిన్న సైజు పార్కు


పాత కలెక్టరేట్ ప్రధాన ద్వారం వద్ద చెత్త డంప్




వంగిన దంతెలు

## రైతుల కొంప ముంచిన

# అంకూర్ వంకాయ

**రైల్వేకోడూరు**


వంకాయలను గ్రేడింగ్ చేస్తున్న కూలీలు

అంకూర్ వంకాయ రైతుల కొంపముంచింది. అనుకున్న ధరలు రాలేదు. దీంతో వంకాయ రైతులు డీలాపడ్డారు. రైల్వేకోడూరు, ఓబులవారిపల్లె, పుల్లంపేట, చిట్వేలి, పెనగలూరు మండలా ల్లో రైతులు వంకాయల సాగు చేస్తున్నారు. ప్రతి ఏటా వంకాయలకు డిమాండు ఉండేది. ప్రస్తుతం వంకాయల ధరలు పతనమయ్యాయి. దీంతో రైతులు కుదేలయ్యారు. పెట్టినపెట్టుబడులు కూడా రావడం లేదని రైతులు ఆందోళన వక్తం చేస్తున్నారు. రైల్వే కోడూరు మండలంలోని ఆర్‌రాచపల్లె గ్రామంలో రైతులు మైదుకూరులో మొక్క 40 పైస లతో తెచ్చి నాటుకున్నారు. దున్నకాలు, మందులు, ట్రాక్టర్ పనులు అన్నీ కలిపి ఎకరాకు రూ.50వేలు ఖర్చు అయింది. వంకాయసాగులో చీడపీడలు రావడంతో మందుల పిచికారి చేయాల్సి వచ్చింది. అందులోను కాయలకు పుచ్చులు ఎక్కువగా వచ్చాయని రైతులు వాపో తున్నారు. మార్చి, ఏప్రిల్, మే నెలలల్లో వంకాయలు కిలో రూ.20నుంచి రూ.60లకు అమ్ముడు పోయాయి. వంకాయలు ఎక్కువగా చెన్నై, బెంగుళూరు, తిరుపతి, కడప, చిత్తూరు, అనంత పురం తదితర ప్రాంతాలకు ఎగుమతి చేస్తారు. రుచికరమైన అంకూర్‌రకం వంకా యలు ఎక్కువగా చెన్నైలో సాంబారుకు ఉపయోగిస్తారు. స్థానికంగా మార్కెట్‌లో కూడా ధరలు పడిపోయినట్లు రైతులు చెబుతున్నారు.

**ధరలు పతనంతో డీలాపడ్డాం**
**దాసర్రాజు రామచంద్రరాజు, కూరగాయలరైతు, ఆర్‌రాచపల్లె**


అంకూర్ వంకాయ ధరలు పతనం కావడంతో డీలాపడ్డాం. పెట్టిన పెటుబడులు కూడా రాలేదు. చీడపీడలకు మందులు కొట్టడానికే సరిపోయింది. ఒకటిన్నర ఎకరాలో వంకాయ సాగు చేపట్టాను. గతంలో వంకాయలకు మంచి గిరాకీ ఉండేది. మేలురకం మొక్కలు తెచ్చి నాటినా ఎక్కువగా పుచ్చులు వచ్చి ఫలితాలు రాలేదు. తక్కువ ధరలకు అమ్మకాలు చేస్తున్నాము.



శ్రమైక జీవన సౌందర్యం



ప్రకృతి పరవశం




## నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

మాటలకందని అందం
కొంగొత్త లోకం




తేనె చుక్కలు.. పూల రెక్కలు
కలబోసిన అందం



కదిలిపోయే కాలానికి కరిగిపోని చిత్రం



జీవన శుభోదయం



గువ్వ గూడు అల్లే..



# మధుర జ్ఞాపకం.. ఛాయాచిత్ర బంధం...

**కడప, అర్బన్**

ఇష్టమైన నేస్తం కెమెరా. కళ్ళెదుట కనిపించే దృశ్యాలను, సన్నివేశాలను మన సొంతం చేస్తోంది. ఒక తరం గురించి నిజాలను మరిన్ని తరాలకు అందించే అద్భుతమైన ప్రక్రియ ఫొటోగ్రఫీ. మనసు పొరలలోని జ్ఞాపకాలను ఎప్పుడు కావాలను కుంటే అప్పుడే వర్ణమయంగా కళ్ళ ముందు ప్రత్యక్షమయ్యే మంత్రదండం. బంధువులతో స్నేహితులతో కుటుంబ సభ్యులతో అంతా ఒకచోట చేరి పాత ఆల్బం తీసుకుని జ్ఞాపకాల పేజీలను తిరగేస్తుంటే అలా బాల్యంలోకి జారిపోతాం. నాటి వస్త్రధారణను చూసి మురిసిపోతాం. గొప్ప అనుభూతి ఇచ్చే చిన్న పరికరం కెమెరా. శనివారం అంతర్జాతీయ ఫొటోగ్రఫీ దినోత్సవం ఫొటోగ్రాఫర్లకు నూతనోత్సహాన్ని అందించేరోజు.

### కెమెరా ప్రాధాన్యం ఎంతో..

ప్రపంచంలో ఫొటోగ్రఫీకి ఎంతో ప్రాధాన్యం ఉంది. నాలుగు కాళ్ళ స్టాండు, దానిపై డబ్బా లాంటి కెమెరా, కెమెరాతో పాటు తన తల కనిపించకుండా నల్లని ముసుగు కప్పుకుని స్టడీ వన్, టూ, త్రీ ఓకే థ్యాంక్స్ అంటూ ముసుగు తొలగించి నవ్వుతూ బయటికొచ్చే ప్రారంభ దశ నుంచి అగ్గి పెట్టె లాంటి కెమెరాతో అసలు ఫొటో తీశారో లేదో తెలియని స్థితిలో పడేసే కెమెరాలు వచ్చేశాయి. డిజిటల్ కెమెరాలు వచ్చాక సౌకర్యవంతమైన ఫీచర్లు ఉండడంతో వాటికి ఆదరణ బాగా పెరిగింది. ప్రస్తుతం సెల్‌ఫోన్లు, ట్యాబ్‌ల హవా నడుస్తోంది. చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు సెల్‌ఫోన్లలో ఫొటోలు తీస్తూ మురిసిపోతున్నారు.

ఫొటోలు: మౌలాన, ఆంధ్రజ్యోతి, కడప

# శ్రీరామ దూతం శిరసా నమామి



**చక్రాయ పేట**

నేటితో గండి వీరాంజనేయస్వామి దేవస్థానంలో జరిగే శ్రావణ మాసోత్సవాలు నేడు చివరి శనివారంతో ముగియనున్నాయి. శని వారం చివరి వారం భక్తులు విరివిగా గండికి వస్తారనే ఉద్దేశంతో ఆలయ ఛైర్మన్ రాజారావు, ఎసి పట్టెం గురుప్రసాద్‌లు దగ్గరుండి పరిశీలిస్తున్నారు. శనివారం సాయంత్రం ఆంజనేయస్వామి ఊరేగింపు కార్యక్రమం ఉంటుందని, ఈ ఊరేగింపులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటుచేయనున్నారు. స్నానపుఘట్టాలు, తాగునీరు, ప్రసాదాలు సిద్ధం చేశారు. వచ్చే భక్తుదుల కోసం ఉచితంగా వీరన్నగట్టుపల్లె నుంచి గండికి, అద్దాలమర్రి కాజ్‌వే నుంచి గండికి ఉచిత బస్సులు దేవస్థానం ఏర్పాటు చేసింది. ఈ ఉచిత బస్సులు వేంపల్లె నారాయణ స్కూల్ బస్సులు 3, వేంపల్లె చైతన్య పాఠశాల మూడు బస్సులను ఏర్పాటుచేశారు. శనివారం చైతన్య హైస్కూల్ కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి ఆధ్వర్యంలో వీరన్నగట్టుపల్లె క్రాస్ వద్ద అన్నదాన కార్యక్రమం, సాయంత్రం పాఠశాల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. శ్రావణ మాస ఉత్సవాల్లో ఘనంగా ముగియనున్నాయి. శుక్రవారం రాత్రికే భక్తులు గండికి చేరుకున్నారు. అలాగే శనివారం నిర్వహించే గ్రామోత్సవానికి కేరళ రాష్ట్రం నుంచి వాయిద్యబృందాలు వస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.



నేటితో ముగియనున్న శ్రావణ మాస ఉత్సవాలు

# అరవింద్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతారు?

## మెంటల్ ఎబిలిటి

**(1 - 5):** ఒక కోడ్ భాషలో NATIONALను 86523867 గాను, VOLUME ను 937401 గాను రాశారు. ఈ కోడ్ భాష ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

1. **'LIMIT' కు సరైన కోడ్?**
ఎ) 27052 బి) 72025 సి) 52702 డి) ఏదీకాదు
2. **'ATTENTION' కు సరైన కోడ్?**
ఎ) 655185238 బి) 618555832
సి) 688532551 డి) ఏదీకాదు
3. **'LOVE' కు సరైన కోడ్?**
ఎ) 1379 బి) 3179 సి) 7391 డి) ఏదీకాదు
4. **'UNIT' కు సరైన కోడ్?**
ఎ) 4825 బి) 2458 సి) 8542 డి) ఏదీకాదు
5. **MOVE కు సరైన కోడ్?**
ఎ) 0391 బి) 3190 సి) 1903 డి) ఏదీకాదు
6. **4, 22, 108, 430, 1288, -----------**
ఎ) 2579 బి) 2574 సి) 2457 డి) 2547
7. **8, 3, 2, 3, 10, -------**
ఎ) 56 బి) 64 సి) 49 డి) 96
8. **10, 9, 20, 57, 232, ---------**
ఎ) 1155 బి) 1165 సి) 1175 డి) 1150
9. **85, 40, 69, 54, 72, 14, 56, ---------**
ఎ) 40 బి) 48 సి) 86 డి) 30
10. **13, 18, 31, 49, 80, -------**
ఎ) 192 బి) 129 సి) 921 డి) 219
11. **కింది రేఖాచిత్రంలో ఎన్ని త్రిభుజాలు ఉన్నాయి?**



ఎ) 12 బి) 13 సి) 15 డి) 10
12. **a - c - cb - ab - cab - ba - ca -**
ఎ) bacacbc బి) aabbccc
సి) caabbcc డి) ఏదీకాదు
13. **a - c - bc - acda - da - ca - cd**
ఎ) dbbdbb బి) bddbbb
సి) bbdbbd డి) ఏదీకాదు
14. **UZ, OR, IL, EH, -------**
ఎ) AF బి) FA సి) EB డి) BE
15. **AAZ, BDX, DIT, HPN, -----------**
ఎ) PFY బి) YPF సి) PYF డి) FYP
16. **క్యాలెండర్: తేదీలు :: నిఘంటువు: --------**
ఎ) అర్థాలు బి) పదాలు సి) వాక్యాలు డి) ఏదీకాదు
17. **రెస్టారెంట్ : మెను :: లైబ్రరి : ---------**
ఎ) పుస్తకాలు బి) చదువు సి) కేటలాగ్ డి) ఏదీకాదు

**(18 - 20) - భిన్నమైనదాన్ని తెలపండి**

18. ఎ) తేయాకు బి) పొగాకు సి) చెరకు డి) జొన్న
19. ఎ) 196 బి) 144 సి) 64 డి) 36
20. ఎ) KBPY బి) NRMJ సి) JDQW డి) HTSG
21. **ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ అరవింద్ ఇలా అంటున్నాడు. 'అతను నా తండ్రి తల్లికి ఏకైక కూతురి భర్త భార్యకు ఏకైక సోదరుడి భార్య భర్త' అయితే అరవింద్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతారు?**
ఎ) సోదరుడు బి) మేనమామ
సి) తండ్రి డి) కుమారుడు
22. **పార్కుకి వెళుతున్న వ్యక్తిని చూపిస్తూ అమృత్ ఇలా అంటున్నాడు. 'అతను నా తల్లి తండ్రికి ఏకైక అల్లుడి భార్య సోదరుని తల్లికి భర్త' అయితే పార్కుకి వెళుతున్న వ్యక్తికి అమృత్ ఏమవుతాడు?**
ఎ) మనవడు బి) మేనల్లుడు
సి) కుమారుడు డి) అల్లుడు

**(23 - 25):** A, B లు సోదరులు. A, C లు వివాహిత జంట. B తల్లి M. C కుమారుడు K. A, B ల సోదరి Q. Z భార్య Q. పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి.




Panditi Meenakshi Pavan
Senior Faculty

**Competitive Exams Special**

23. **A కి Z ఏమవుతారు?**
ఎ) సోదరుడు బి) కుమారుడు
సి) బావ డి) మేనమామ
24. **Q కి K ఏమవుతారు?**
ఎ) కుమారుడు బి) అల్లుడు
సి) సోదరుడు డి) మేనల్లుడు
25. **M కి C ఏమవుతారు?**
ఎ) కుమార్తె బి) కోడలు సి) మేనకోడలు డి) వదిన
26. **సూర్యోదయం తరవాత వివేక్ ఒక స్తంభాన్ని చూస్తూ నిలబడ్డాడు. స్తంభం నీడ వివేక్‌కు ఎడమవైపున ఉంది. అయితే వివేక్ ఏ దిశను చూస్తూ నిలబడ్డాడు?**
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) పడమర డి) ఏదీకాదు
27. **ఉదయం సూర్యునివైపుగా అచ్యుత్ నడకకు బయలుదేరాడు. కొంత దూరం తరవాత ఎడమవైపునకు తిరిగి నడిచాడు. మరల ఎడమవైపునకు తిరిగి నడుస్తున్నాడు. అయితే అచ్యుత్ చివరగా ఏ దిశలో నడుస్తున్నాడు?**
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) పడమర డి) తూర్పు
28. **వినోద్, వివేక్, విక్రమ్, విశాల్ క్యారమ్స్ ఆడుతున్నారు. వినోద్, విక్రమ్‌లు భాగస్వాములు. విక్రమ్ తూర్పునకు ముఖంతో ఉన్నాడు. విశాల్ దక్షిణానికి ముఖంతో ఉన్నాడనుకొంటే పడమరకు ముఖంతో ఉన్న వ్యక్తి?**
ఎ) వినోద్ బి) వివేక్ సి) విశాల్ డి) ఎవరూకాదు
29. **ప్రశ్నార్థకం గుర్తు ఉన్న స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి?**


| | | |
|---|---|---|
| 5 | 9 | 17 |
| 32 | 63 | 125 |
| 86 | 171 | ? |

ఎ) 346 బి) 348 సి) 341 డి) 382
30. **ప్రశ్నార్థకం గుర్తు ఉన్న స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి**





ఎ) 61 బి) 84 సి) 38 డి) 64

(31-35)




పై రేఖాచిత్రాన్ని ఆధారంగా చేసుకొని కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

31. **గాయకులు, క్రికెట్ అభిమానులైన గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?**
ఎ) K బి) I సి) E డి) B
32. **గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?**
ఎ) G బి) D సి) F డి) E
33. **క్రికెట్ అభిమానులైన గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?**
ఎ) L బి) H సి) D డి) K
34. **గాయకులైన విద్యార్థులను సూచించే అక్షరం?**
ఎ) C బి) A సి) K డి) J
35. **కేవలం గాయకులను సూచించే అక్షరం?**
ఎ) B బి) D సి) I డి) A
36. **P అంటే x. Q అంటే ÷. R అంటే - . S అంటే +. అయితే 4P36Q3R752 విలువను తెలపండి?**
ఎ) 48 బి) 43 సి) 52 డి) 54
37. **A అంటే +. B అంటే x. C అంటే -. D అంటే ÷ అయితే 40D8A3B7C5 విలువను తెలపండి**
ఎ) 21 బి) 26 సి) 24 డి) 23
38.




**పై డయాగ్రం ఆధారంగా ఎడమవైపున ఉన్న పాచికకు అడుగు ముఖభాగంలో ఉండే అక్షరం?**
ఎ) C బి) A సి) E డి) F
39. **FRIENDSHIP పదంలో మొదటి అక్షరం ఆరో స్థానంలోకి, ఆరో అక్షరం మొదటి స్థానంలోకి, రెండో అక్షరం ఏడో స్థానంలోకి, ఏడో అక్షరం రెండో స్థానంలోకి, ఇలా పదంలోని అక్షరాలన్నీ మారాయి. మారిన తరవాత ఏర్పడిన నూతన పదంలో కుడి నుంచి అయిదో అక్షరానికి గల మూడో ఎడమ అక్షరం?**
ఎ) H బి) N సి) R డి) F
40. **ప్రస్తుతం అనుపమ్ వయసు కంటే అతని తండ్రి వయసు నాలుగు రెట్లు. అయిదేళ్ల తరవాత అతని తండ్రి వయసు అనుపమ్ వయసు కంటే మూడు రెట్లు అయితే ప్రస్తుతం అనుపమ్ తండ్రి వయసు?**
ఎ) 40 బి) 30 సి) 35 డి) 45
41. **లీపు సంవత్సరంలో జనవరి నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదే వారం వచ్చే తదుపరి నెల?**
ఎ) మార్చి బి) జూన్ సి) ఏప్రిల్ డి) జూలై
42. **పాట్నాకు ప్రతి 80 నిలకు ఒక రైలు ఉంది. విచారణాధికారి తనను కలసిన ప్రయాణికుడితో రైలు వెళ్లిపోయి 15నిలు అయింది. తరవాత రైలు గం.10.15లకు అని చెప్పారు. అయితే ఈ సమాచారాన్ని విచారణాధికారి ప్రయాణికుడితో ఏ సమయంలో చెప్పారు?**
ఎ) గం.9.10ని బి) గం.10.20ని
సి) గం.9.30ని డి) ఏదీకాదు
43. **కింది సిరీస్‌లో ముందు సరి సంఖ్య ఉండి తరవాత బేసి సంఖ్య గల సరిసంఖ్యలు ఎన్ని ఉన్నాయి?**
**8 4 3 9 8 6 5 9 2 3 6 8 4 2 7 9 2 8 3 9**
ఎ) రెండు బి) మూడు సి) నాలుగు డి) ఏదీకాదు
44. **ఈ రోజు ఆగస్టు 15 గురువారం. కిందటి ఏడాది లీపు సంవత్సరం అయితే మూడేళ్ల క్రితం ఇదే తేదీకి ఏ వారం వస్తుంది?**
ఎ) సోమవారం బి) ఆదివారం
సి) శనివారం డి) ఏదీకాదు

**సమాధానాలు**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1) బి | 7) సి | 13) బి | 21) సి | 29) సి | 37) ఎ |
| 2) ఎ | 8) ఎ | 14) ఎ | 22) ఎ | 30) ఎ | 38) డి |
| 3) సి | 9) డి | 15) సి | 23) సి | 31) బి | 39) ఎ |
| 4) ఎ | 10) బి | 16) బి | 24) డి | 32) డి | 40) ఎ |
| 5) ఎ | 11) బి | 17) సి | 25) బి | 33) ఎ | 41) సి |
| 6) బి | 12) ఎ | 18) డి | 26) ఎ | 34) సి | 42) ఎ |
| | | 19) సి | 27) సి | 35) డి | 43) సి |
| | | 20) బి | 28) ఎ | 36) బి | 44) బి |

## ఉద్యోగాలు

### ఐఆర్‌డిఏఐ

హైదరాబాద్‌లోని ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఐఆర్‌డిఏఐ)- **అసిస్టెంట్ మేనేజర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
**ఖాళీలు:** 30
**విభాగాలవారీ ఖాళీలు:** ఆక్చూరియల్ 4, అకౌంట్స్ 4, లీగల్ 2, జనరల్ 20
**అర్హత:** 60 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు విభాగాన్ని అనుసరించి ఐఏఐ/ ఎసిఏ/ ఐసిడబ్ల్యుఏఐ/ ఎసిఎంఏ/ ఎసిఎస్/ సిఎఫ్ఏ/ ఎల్ఎల్‌బి పూర్తిచేసి ఉండాలి.
**వయసు:** దరఖాస్తు నాటికి 30 ఏళ్లు మించకూడదు
**ఎంపిక:** ఫేజ్ 1 - ఆన్ లైన్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్, ఫేజ్ 2 - డిస్క్రిప్టివ్ ఎగ్జామినేషన్, ఇంటర్వ్యూ ద్వారా
**ఫేజ్ 1 - ఆన్‌లైన్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్:** అక్టోబరు 4న
**ఫేజ్ 1 ఎగ్జామ్ సెంటర్లు:** విజయవాడ, హైదరాబాద్
**ఫేజ్ 2 ఎగ్జామ్ సెంటర్లు:** హైదరాబాద్, కోల్‌కతా, ముంబై, న్యూఢిల్లీ
**దరఖాస్తు ఫీజు:** రూ.650(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు రూ.100)
**ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 5
**వెబ్‌సైట్:** www.irdai.gov.in

### ఎన్ పిసిఐఎల్

న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్ పిసిఐఎల్)- **ట్రేడ్ అప్రెంటిస్‌ల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
**మొత్తం ఖాళీలు:** 80
**ట్రేడ్స్ వారీ ఖాళీలు:** ఫిట్టర్ 15, టర్నర్ 5, మెషినిస్ట్ 5, ఎలక్ట్రీషియన్ 20, వెల్డర్ 10, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 15, ఎలక్ట్రానిక్ మెకానిక్ 10
**ట్రైనింగ్ వ్యవధి:** ఏడాది
**వయసు:** జూలై 31 నాటికి 16 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి
**అర్హత:** అభ్యర్థులు పదోతరగతితో పాటు సంబంధిత విభాగంలో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
**ఎంపిక:** అకడమిక్ మెరిట్, మెడికల్ ఎగ్జామ్ ద్వారా
ఆసక్తిగలవారు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపుకోవాలి.
**దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ:** ఆగస్టు 24
**చిరునామా:** Manager(HRM), Nuclear Power Corporation of India Limited, Kaiga site, Via Karwar, PO Kaiga ,Dt. Uttara Khand - 581400, Karnataka
**వెబ్‌సైట్:** www.npcil.nic.in

## అడ్మిషన్స్

### యుసిఇఒయు

ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (యుసిఇఒయు)- స్పాన్సర్డ్ కేటగిరీ కింద **ఎంఇ/ ఎంటెక్** ప్రోగ్రామ్స్‌లో ప్రవేశ ప్రక్రియను నిర్వహిస్తోంది.
**ప్రవేశ ప్రక్రియ జరిగే తేదీ:** ఆగస్టు 30
**వెబ్‌సైట్:** www.uceou.edu

### ఇఫ్లూ

హైదరాబాద్‌లోని ద ఇంగ్లీష్ & ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ వారి స్కూల్ ఆఫ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ - **ఎమ్మే (ఇంగ్లీష్)** ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది
**కోర్సు వ్యవధి:** రెండేళ్లు
**అర్హత:** డిగ్రీ(ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా) పూర్తిచేసి ఉండాలి.
**ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ:** అక్టోబరు 31
**వెబ్‌సైట్:** www.efluniversity.ac.in

# చిన్నపిల్లల శరీరాన్ని వెచ్చగా ఉంచే కొవ్వు ఏది?

1. **తేలు జంతు రాజ్యంలోని ఏ వర్గానికి చెందుతుంది?**
ఎ) కార్డేట బి) అనెలిడా
సి) ఆర్థ్రోపొడా డి) మొలస్కా
2. **ఈల్ అనేది ఒక ..............**
ఎ) చేప బి) క్షీరదం సి) పక్షి డి) అకశేరుకం
3. **కర్పరాన్ని కలిగి ఉన్న ప్రోటోజోవన్ ఏది?**
ఎ) ఎల్ఫీడియం బి) యూగ్లీనా సి) వర్టిసెల్లా డి) నత్త
4. **కింది వాటిలో నిజమైన సర్పం కానిది ఏది?**
ఎ) గాజు పాము బి) బ్లైండ్ స్నేక్
సి) సముద్ర సర్పం డి) ట్రీ స్నేక్
5. **వ్యాపనం ద్వారా శ్వాసక్రియను జరుపుకొనే జంతువు?**
ఎ) తేలు బి) అమీబా సి) వానపాము డి) బి, సి
6. **కింది వాటిలో కర్పరం లేని మొలస్కా వర్గపు జీవి ఏది?**
ఎ) నత్త బి) డేవిల్ ఫిష్ సి) జలగ డి) ఏదీకాదు
7. **కింది వాటిలో సరైన వాక్యాన్ని గుర్తించండి.**
1. హైడ్రా నిడేరియా వర్గానికి చెందుతుంది
2. హైడ్రాలో నోరు పాయువుగా కూడా పనిచేస్తుంది.
ఎ) 1 బి) 2 సి) 1 & 2 డి) ఏదీకాదు
8. **పురుషుల్లో ఉండే ప్రొస్టేట్ గ్రంథి బరువు సుమారుగా?**
ఎ) 20 గ్రాములు బి) 100 గ్రాములు
సి) 85 గ్రాములు డి) 0.5 గ్రాములు
9. **ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం పుట్టిన శిశువు కనీసం ఎన్ని కిలో గ్రాముల బరువు ఉండాలి?**
ఎ) 2 బి) 4.6 సి) 5.2 డి) 3.3
10. **'బ్లూ బేబీ సింద్రోమ్' ఉన్న శిశువులో ఏ అవయవంలో లోపాలుంటాయి?**
ఎ) మెదడు బి) గుండె సి) కన్ను డి) ఊపిరితిత్తులు
11. **'డౌన్స్ సింద్రోమ్' ఉన్న మానవునిలో ఎన్ని క్రోమోజోములు ఉంటాయి?**
ఎ) 46 బి) 45 సి) 23 డి) 47
12. **కింది కొన్ని ఎముకలు, అవి ఉండే భాగాల పేర్లు ఉన్నాయి. వాటిలో సరైన జత కానిది?**
1. టిబియా - కాలు 2. అట్లాస్ - వెన్నెముక
3. కార్పెల్ - చేయి 4. స్టెపిస్ - ముక్కు
ఎ) 1, 4 బి) 3, 4 సి) 2, 3, 4 డి) కేవలం 4
13. **'కానిబాల్స్' అంటే?**
ఎ) రక్తాన్ని పీల్చే జంతువులు
బి) ఫలాలు తినే జంతువులు
సి) మలాన్ని తినే జంతువులు
డి) తమ వంటి జీవులను తినే జంతువులు
14. **కింది వాటిలో జలచర క్షీరదం?**
ఎ) డుడాంగ్ బి) డాల్ఫిన్
సి) తిమింగలం డి) పైవన్నీ
15. **వెంట్రుకల్లో ఉండే ప్రొటీన్?**
ఎ) ఎవిడిన్ బి) కెసిన్
సి) కెరాటిన్ డి) కెరోటిన్
16. **కింది వాటిలో అవశేష అవయవం?**
ఎ) జ్ఞానదంతం బి) రెటీనా
సి) ప్లీహం డి) క్లోమం
17. **'మస్క్యులర్ డిస్ట్రోఫి' దేనికి సంబంధించిన వ్యాధి?**
ఎ) మెదడు బి) గుండె
సి) ఎముకలు డి) కండరాలు
18. **చేప ప్రధాన విసర్జక పదార్థం?**
ఎ) అమ్మోనియ బి) యూరియ
సి) యూరికామ్లం డి) క్రియాటిన్
19. **కుల్యా వ్యవస్థను కలిగి ఉండటం ఏ జంతువు లక్షణం?**
ఎ) వానపాము బి) స్పంజిక
సి) బద్దెపురుగు డి) అమీబా



**ఆర్. సురేష్**
సీనియర్ ఫ్యాకల్టీ

## జనరల్ స్టడీస్ - బయాలజీ

20. **కింది ఏ జీవిలో ఏక రక్త ప్రసరణ కలదు?**
ఎ) కప్ప
బి) పాము
సి) ఏనుగు డి) చేప



21. **చేప గుండెలో ఉండే కర్ణికల సంఖ్య?**
ఎ) 1 బి) 2 సి) 3 డి) 4
22. **ఏ జంతువు గుండెలో మిశ్రమ రక్తం ఉంటుంది?**
ఎ) చేప బి) కప్ప సి) మొసలి డి) పైవన్నీ
23. **కింది వాటిలో చేపల లక్షణం కానిది?**
ఎ) ఉష్ణరక్త జీవులు బి) బంధిత రక్త ప్రసరణ
సి) బ్రాంఖియల్ హృదయం డి) బాహ్య ఫలదీకరణ
24. **మలంతో పాటు చీము, రక్తం రావడం ఏ వ్యాధి లక్షణం?**
ఎ) ఫైలేరియ బి) మలేరియ
సి) అమీబిక్ డీసెంట్రీ డి) టైఫాయిడ్
25. **'ఎంటరిక్ ఫీవర్' అని ఏ వ్యాధిని పిలుస్తారు?**
ఎ) టైఫాయిడ్ బి) మలేరియ
సి) ఫైలేరియ డి) క్షయ
26. **ఏ రకానికి చెందిన ట్యూమర్‌ను శస్త్ర చికిత్స ద్వారా తొలగించవచ్చు?**
ఎ) బినైన్ బి) మాలిగ్నెంట్
సి) బినైన్ , మాలిగ్నెంట్ డి) ఏదీకాదు
27. **అధిక బరువును కలిగి ఉన్న మానవుని బాడీమాస్ ఇండెక్స్ ఎంత?**
ఎ) 18.5 కంటే తక్కు బి) 18.5 నుంచి 24.9
సి) 25 నుంచి 29.9 డి) 15.5 కంటే తక్కువ
28. **కీలు చుట్టూ ఉండే ద్రవాన్ని ఏమంటారు?**
ఎ) పెరిప్లూరల్ బి) పెరికార్డియల్
సి) సైనోవియల్ డి) మస్తిష్క మేరు ద్రవం
29. **చేతి వేలితో ఒక వ్యక్తి కాలుపై నొక్కినప్పుడు గుంతలు ఏర్పడితే అతడు ఏ వ్యాధితో బాధపడుతున్నట్లు?**
ఎ) స్కర్వీ బి) గౌట్ సి) ఫ్లోరోసిస్ డి) ఎడిమా
30. **కింది వాటిలో ఎగిరే చేప ఏది?**
ఎ) టార్పిడో బి) ఎక్సోసీటస్
సి) డాల్ఫిన్ డి) డెవిల్ ఫిష్
31. **పుట్టిన పిల్లల్లో శ్వాసక్రియ రేటు?**
ఎ) 32 బి) 16 సి) 25 డి) 70
32. **మానవుని శరీరంలో యూరియా సంశ్లేషణ జరిగే ప్రదేశం?**
ఎ) కాలేయం బి) క్లోమం
సి) మూత్రపిండం డి) ప్లీహం
33. **సీతాకోకచిలుక ఆకారంలో ఉండే వినాళ గ్రంథి?**
ఎ) పీయూష బి) అధివృక్క
సి) అవటు డి) పార్శ్వ అవటు(పారా థైరాయిడ్)
34. **టిబియా అనే ఎముక ఏ భాగంలో ఉంటుంది?**
ఎ) చేయి బి) కాలు సి) చెవి డి) ముక్కు
35. **'వెరికోస్' అనేది దేనికి సంబంధించిన వ్యాధి?**
ఎ) ధమనులు బి) ఎర్రరక్త కణాలు
సి) కాలేయం డి) సిరలు
36. **చిన్నపిల్లల శరీరాన్ని వెచ్చగా ఉంచే కొవ్వు ఏది?**
ఎ) బ్రౌన్ ఫ్యాట్ బి) పసుపు ఫ్యాట్
సి) ఎరుపు ఫ్యాట్ డి) బ్లూ ఫ్యాట్
37. **పాలలో ఉండే ప్రొటీన్ ఏది?**
ఎ) లాక్టోజ్ బి) ఎవిడిన్ సి) కెరాటిన్ డి) కెసిన్
38. **కింది వాటిని జతపరచండి.**
1. కణ మేధస్సు ఎ. మైటోకాండ్రియ
2. కణ కొలిమి బి. కేంద్రకం
3. కణ భాండాగారం సి. రిక్తిక
4. కణ వంటశాల డి. హరితరేణువు
ఎ) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి బి) 1-బి, 2-ఎ, 3-సి, 4-డి
సి) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి డి) 1-బి, 2-డి, 3-సి, 4-ఎ
39. **మానవుని రక్త వర్గాలకు సంబంధించి ఎన్ని జన్యు రూపాలు ఉంటాయి?**
ఎ) 4 బి) 2 సి) 8 డి) 6
40. **'పెప్సిన్' అనేది ఒక ......**
ఎ) హార్మోన్ బి) ఎంజైమ్ సి) విటమిన్ డి) స్టిరాయిడ్
41. **కణం ప్రోటీన్ల కర్మాగారం అని దేన్ని పిలుస్తారు?**
ఎ) లైసోజోమ్ బి) పెరాక్సిజోమ్
సి) రైబోజోమ్ డి) మైటోకాండ్రియ
42. **ఎగిరే క్షీరదం అని దేన్ని పిలుస్తారు?**
ఎ) డాల్ఫిన్ బి) తిమింగలం
సి) గబ్బిలం డి) డుడాంగ్
43. **పాలలో లభించని పోషక పదార్థం?**
ఎ) కాల్షియం బి) ప్రోటీన్లు సి) ఇనుము డి) పైవన్నీ
44. **హెర్పిస్ అనే వ్యాధిని కలుగజేసింది?**
ఎ) బ్యాక్టీరియా బి) శిలీంధ్రం
సి) ప్రోటోజోవన్ డి) వైరస్
45. **వైడాల్ : టైఫాయిడ్ :: బయాప్సి : ...............**
ఎ) రేబీస్ బి) క్యాన్సర్ సి) ఎయిడ్స్ డి) సిఫిలిస్
46. **ఉసిరిలో పుష్కలంగా లభించే విటమిన్?**
ఎ) విటమిన్ -సి
బి) విటమిన్ -ఇ
సి) విటమిన్ -డి
డి) విటమిన్ -ఎ



47. **మూత్రంలో విసర్జితమయ్యే విటమిన్?**
ఎ) విటమిన్ -డి బి) విటమిన్ -సి
సి) విటమిన్ -కె డి) విటమిన్ -ఎ
48. **బటన్, మిల్కి, పాడిస్ట్రా అనేవి?**
ఎ) పుట్టగొడుగు రకాలు బి) వరి రకాలు
సి) మామిడి రకాలు డి) అరటి రకాలు
49. **కింది వాటిలో రక్తనాళాలు లేని జంతువు ఏది?**
ఎ) వానపాము బి) బొద్దింక సి) కప్ప డి) పైవన్నీ
50. **పట్టుపురుగుల పెంపకాన్ని ఏమంటారు?**
ఎ) ఎపికల్చర్ బి) మోరికల్చర్
సి) ఒలేరికల్చర్ డి) సెరికల్చర్

### సమాధానాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| | | | 25) ఎ | 34) బి | 43) సి |
| 1) సి | 9) డి | 17) డి | 26) ఎ | 35) డి | 44) డి |
| 2) ఎ | 10) బి | 18) ఎ | 27) సి | 36) ఎ | 45) బి |
| 3) ఎ | 11) డి | 19) బి | 28) సి | 37) డి | 46) ఎ |
| 4) ఎ | 12) డి | 20) డి | 29) డి | 38) బి | 47) బి |
| 5) డి | 13) డి | 21) ఎ | 30) బి | 39) డి | 48) ఎ |
| 6) బి | 14) డి | 22) బి | 31) ఎ | 40) బి | 49) బి |
| 7) సి | 15) సి | 23) ఎ | 32) ఎ | 41) సి | 50) డి |
| 8) ఎ | 16) ఎ | 24) సి | 33) సి | 42) సి | |

## ఉద్యోగాలు

### షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా - **మెరైన్ ఇంజనీర్స్** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన **'జిఎంఇ'(గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్) కోర్స్**‌కు దరఖాస్తులు కోరుతోంది. ఈ కోర్సులో 8 నెలల ప్రీ సీ ట్రైనింగ్, 10 నెలల షిప్ బోర్డ్ ట్రైనింగ్ ఉంటుంది.
**మొత్తం ఖాళీలు:** 40
**కోర్సు ఫీజు:** రూ.4,50,000
**క్యాంపస్:** ఎస్‌సిఐ మారిటైం ట్రైనింగ్ ఇన్ స్టిట్యూట్, పొవై, ముంబై
**కోర్స్ ప్రారంభం:** అక్టోబరు 1 నుంచి
**అర్హత:** ఆగస్టు 31 నాటికి బిఇ/ బిటెక్(మెకానికల్) పూర్తిచేసి ఉండాలి.
**వయసు:** అక్టోబరు 1 నాటికి 28 ఏళ్లు మించరాదు. మహిళలకు రెండేళ్ల సడలింపు వర్తిస్తుంది
**ఎంపిక:** ఆన్ లైన్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
**ఆన్‌లైన్ టెస్ట్:** సెప్టెంబరు 9న
**పరీక్ష కేంద్రాలు:** ముంబై, న్యూఢిల్లీ, కోల్‌కతా, చెన్నై
**దరఖాస్తు ఫీజు:** రూ.1000(ఎస్సీ/ ఎస్టీలకు రూ.500)
**ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ:** ఆగస్టు 23
**దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ:** ఆగస్టు 25
**వెబ్‌సైట్:** www.shipindia.com

### ఇఎస్ఐసి

కోల్‌కతాలోని ఇఎస్ఐసి పీజీఐఎంఎస్ఆర్ & ఎంసి - కాంట్రాక్ట్ ప్రాతిపదికన **ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
**మొత్తం ఖాళీలు:** 23
**పోస్టుల వారీ ఖాళీలు:** ప్రొఫెసర్ 7, అసోసియేట్ ప్రొఫెసర్ 11, అసిస్టెంట్ ప్రొఫెసర్ 5
**విభాగాలు:** అనెస్థీషియా, బ్లడ్ బ్యాంక్/హెమటాలజీ, కమ్యూనిటీ మెడిసిన్ , డెంటిస్ట్రీ, డెర్మటాలజీ, ఇఎన్ టి, జనరల్ మెడిసిన్ , మైక్రో బయాలజీ, ఆప్తల్మాలజీ, పీడియాట్రిక్స్, పాథాలజీ, సైకియాట్రి, రేడియాలజీ, టిబి/ చెస్ట్ మెడిసిన్ .
**వయసు:** ఇంటర్వ్యూ నాటికి 69 ఏళ్లు మించరాదు
**ఇంటర్వ్యూలు:** సెప్టెంబరు 4 నుంచి 7 వరకు
**వేదిక:** ESIC - PGIMSR & MC, Joka, Kolkata
**వెబ్‌సైట్:** www.esic.nic.in

### జిటిఆర్ఇ

డిఆర్‌డిఒ ఆధ్వర్యంలోని గ్యాస్ టర్బైన్ రీసెర్చ్ ఎస్టాబ్లిష్‌మెంట్ - **గ్రాడ్యుయేట్/ డిప్లొమా/ ఐటిఐ అప్రెంటిస్ ట్రైనీస్**‌ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
**మొత్తం ఖాళీలు:** 152
- **గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ ట్రైనీస్**

**ఖాళీలు:** 90
**అర్హత:** బిఇ/ బిటెక్ / తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి
**వయసు:** 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
**స్టయిపెండ్:** నెలకు రూ.4,984
- **డిప్లొమా అప్రెంటిస్ ట్రైనీస్**

**ఖాళీలు:** 30
**అర్హత:** డిప్లొమా / తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి
**వయసు:** 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
**స్టయిపెండ్:** నెలకు రూ.3542
- **ఐటిఐ అప్రెంటిస్ ట్రైనీస్** **ఖాళీలు:** 32

**అర్హత:** రెండేళ్ల ఒకేషనల్ కోర్స్ / తత్సమాన కోర్సు పూర్తిచేసి ఉండాలి
**వయసు:** 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
**స్టయిపెండ్:** ప్రభుత్వ నిబంధనల మేరకు
**ఎంపిక:** అకడమిక్ మెరిట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును పోస్టు ద్వారా పంపుకోవాలి.
**దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 5
**చిరునామా:** The Director Gas Turbine Research Establishment, CV Raman Nagar, Bangalore - 560093

### ఎంఒఐఎల్

నాగపూర్‌లోని మాంగనీస్ ఓర్ ఇండియా లిమిటెడ్ (ఎంఒఐఎల్)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. **ఖాళీలు:** 13
**పోస్టులు:** మేనేజర్ (మెడికల్ సర్వీసెస్) 8, ఎగ్జిక్యూటివ్ ట్రైనీ(జియాలజీ/ అప్లయిడ్ జియాలజీ) 3, సీనియర్ మేనేజర్(జియాలజీ) 1, మేనేజర్(సెక్యూరిటీ) 1
**అర్హత:** పోస్టును అనుసరించి ఎంబిబిఎస్/ పీజీ (జియాలజీ/ అప్లయిడ్ జియాలజీ)/ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
**దరఖాస్తు ఫీజు:** రూ.100
**ఇంటర్వ్యూలు:** మేనేజర్ పోస్టులకు ఆగస్టు 20న, ఇతర పోస్టులకు సెప్టెంబరు 4న
**వేదిక:** Moil Bhawan, 1 - A KATOL Road, Nagpur - 440013
**వెబ్‌సైట్:** www.moil.nic.in

## నాగవరం విద్యార్థులకు తిథి భోజనం

**చిట్వేలి :** మండలంలోని నాగవరం ఎంపీపీ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం తిథి భోజనం అందించారు. ఈ సందర్భంగా ఎంఈవో జయవేలు మాట్లాడుతూ దాతల సహకారం తోనే పాఠశాలల్లో అన్ని వసతులు సమకూరుతాయన్నారు. అనంతరం బ గ్రామానికి చెందిన కె.కె.సావిత్రమ్మ బాలికలకు ప్లేట్లు, పలకలనువితరణగా అంద జేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.



# చవితికి సజ్జలు లభ్యమయ్యేనా..?

**పెనగలూరు :** విఘ్నేశ్వరుడికి సజ్జలతో చేసిన పలు రకాల వంటకాలు అంటే ఎంతో ప్రీతి. వినాయక చవితి పర్వదినం నాడు ఆయన ప్రతిమముందు ప్రసాదంగా భక్తులు సజ్జలతో చేసిన పదార్థాలను సమర్పించుకుంటారు. అయితే ఈ ఏడు పెనగలూరు మండలంలో సజ్జ పంట ఆలస్యంగా సాగైనందు వల్ల వినాయక చవితి పండుగ నాటికి సజ్జలు లభ్యమైయ్యేలా కనిపించడం లేదు. ప్రతి ఏడూ వర్షాధారంగా కాకపోయినా ఫిల్టర్‌పాయింట్లు, బోరుబావుల కింద అక్కడక్కడ కొన్ని ప్రాంతాల్లో సజ్జను ముందుగా సాగు చేస్తే వినాయకచవితి నాటికి పంట కోతకు వచ్చేది. అందువల్ల చవితి పండుగకు గ్రామాల్లో ప్రతిష్టించే వినాయకుడి ప్రతిమల వద్ద సజ్జ కంకులు, సజ్జలతో చేసిన కుడుములు, ఉండ్రాళ్ళు, రొట్టెలు, వడలు, తపేలా ఉంటలు పలు గ్రామాల్లో ఇష్టదైవానికి ఇష్టమైన పిండి వంటలను సమర్పించుకునే వారు. ఈ ఏడాది చాలా వరకు ఫిల్టర్ పాయింట్లు పూర్తిగా ఎండిపోయాయి. లోతుగా తవ్విన బోరుబావులలో కూడా మోటార్లకు నీరు అందనంతగా ఎండిపోయి ఎక్కడోకొన్ని చోట్ల మాత్రమే బోర్లలో ఎక్కువ పైపులు దించగా కాస్తోకూస్తో మాత్రమే నీరు అందేవి. అవి కూడా ఖరీఫ్‌లో సాగు చేసే పంటలకు పూర్తిస్థాయిలో నీరందదని రైతులు బోరుబావుల కింద కూడా ఏ పంటనూ సాగు చేయలేదు. జూన్ నెల ప్రారంభం నుంచి నైరుతి రుతుపవనాల ప్రభావంతో వారానికో.. పదిరోజులకో.. ఏ మారు అర పదును వర్షం కురుస్తూ వచ్చింది. రెండేళ్ళుగా మండలంలో వరిపంట సాగు చేయడం బాగా కనుమరుగైపోయింది. అందువల్ల రైతులు కరువు బారిన పడ్డారు. ఈ ఏడైనా వర్షాలు సక్రమంగా కురిసినప్పుడే ఏదో ఒక పంట పెట్టికొంతైనా కరువు భారీ నుంచి గట్టెక్కాలని భావించి జూన్ నెల నుంచి అడపాతడపా కురిసిన వర్షాలకు దేవునిపై భారం వేసి సజ్జ విత్తనాన్ని విత్తుతూవచ్చారు. కాని లేతపైర్లకు మధ్యలో వర్షం కొంత ఆలస్యం కావడంతో వివిధ రూపాల్లో ఉన్న పంటలు ఎండిపోతున్న తరుణంలో మరళా ఈ నెల ప్రారంభం నుంచి మంచి పదునుతో వారానికో మారు వర్షాలు కురుస్తున్నందు వల్ల చనిపోతున్న పైర్లన్నీ ఊపిరిపోసుకొని బాగా ఏపుగా పెరుగుతున్నాయి. ముందుగా సాగుచేసిన పైర్లు కంకి వదులుతున్నా మరికొన్ని పైర్లు మాత్రం పొట్ట, లేతపొట్ట, కంకుదశలో ఉన్నాయి. ముందుగా వచ్చిన పైర్లకు కూడా కంకులు ఇంకనూ పాలెక్కలేదు. ఇక నుంచి పాలెక్కినా అవి కోతకు రావడానికి నెలరోజుల సమయం పడుతుంది. వినాయక చవితి పండుగ ఇంకో వారం రోజులు మాత్రమే ఉండటంతో పెనగలూరు మండలంలో వినాయక చవితి ప్రసాదాలకు అందే సూచన కనిపించలేదు. సజ్జ కంకులు సిద్ధంగా ఉంటే రైతులకు, వ్యాపారస్తులకు గిట్టుబాటు ధర లభించేది. ఈ ఏడు సజ్జ కంకులు లేక పోవడంతో రైతులకు, వ్యాపారస్తులకు కాస్త అన్యాయం జరిగిందనే చెప్పవచ్చు.



ఈటుమాపురం ప్రాంతంలో వెన్నుదశలో ఉన్న సజ్జ పంట

## రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం

**రాజంపేట ఎంవీఐ రాజాబాబు, సెల్‌నెం. 7730997755**



**రైల్వేకోడూరు:** రవాణాశాఖ ఆధ్వర్యంలో రోడ్డుప్రమాదాల నివారణేలక్ష్యంగా చర్యలు చేపడుతున్నట్లు రాజంపేట మోటారు వాహన ఇన్‌స్పెక్టర్ రాజాబాబు తెలిపారు. ఆంధ్రజ్యోతి నిర్వహించిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ లైసెన్సులేకుండా వాహనాలు నడపరాదని, వాహనాలకు చెందిన అన్నిరికార్డులు సక్రమంగా ఉండాలని, అధికలోడుతో వాహనాలు వెళ్లరాదని, ప్రతి వాహనానికి ఫిట్‌నెస్ ఉండాలని లేకపోతే చర్యలు తీవ్రంగా ఉంటాయన్నారు.

Interview ఇంటర్వ్యూ

**ప్రశ్న:** లైసెన్సులు తర్వగా మంజూరుచేస్తున్నారా?

**జవాబు:** డ్రైవింగ్ వస్తుందారాదాఅనేది పరిశీలించి ఇస్తున్నాం.

**ప్రశ్న:** దళారులవ్యవస్థ ఉందా?

**జవాబు:** దళారుల వ్యవస్థలేకుండా అంత ఆన్‌లైన్‌లోనే లైసెన్సులు, ఎల్‌ఎల్‌ఆర్‌లు తదితరవాటిని చేసి తమదగ్గరకు రావాల్సిఉంటుంది.

**ప్రశ్న:** రోడ్డుప్రమాదాలు జరిగేప్రాంతాలను గుర్తించారా?

**జవాబు:** దువ్వూరునుంచి రైల్వేకోడూరు మండలం కుక్కలదొడ్డివరకు, చిట్వేలినుంచి నెల్లూరు బార్డర్‌వరకు పరిశీలిస్తే 150గుర్తించాం.

**ప్రశ్న:** ర్రోడ్డుప్రమాదాలు అరికట్టేందుకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

**జవాబు:** డ్రోన్లసాయంతో ఫొటోలుతీయించి ఎక్కడైతే ప్రమాదాలు జరుగుతాయో అక్కడ వాటి నివారణ చర్యల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం.

**ప్రశ్న:** రోడ్డుభద్రతలకు కావాల్సిన చర్యలుతీసుకుంటున్నారా?

**జవాబు:** ప్రజలకు, వాహనాలునడిపే వారికి అవగాహన కల్పిస్తున్నాం. కరపత్రాలు పంపిణిచేస్తున్నాం.

**ప్రశ్న:** అధికలోడుతో వెళ్లే వాహనాలపై ఎలాంటి చర్యలుతీసుకుంటున్నారు?

**జవాబు:** వాహనాల్లో లోడుమించి అధికంగా బరువులువేసుకుని వెళితే జరిమానాలు విధిస్తున్నాము.

**ప్రశ్న:** పోలీసుల సహకారం ఎలా ఉంది?

**జవాబు:** పోలీసుల సహకారం బాగుంది. ఇరు శాఖలతోనే ప్రమాదాల మలుపులు, ఎత్తుపల్లాలు గుర్తించి చర్యలు తీసుకుంటున్నాం.

## నీరు ఇవ్వకున్నా.. నీటి తీరువా కట్టాలా..?



చిట్వేలి రైతు సేవలో రెవెన్యూలో అర్జీలు సమర్పిస్తున్న రైతులు

**చిట్వేలి :** చిట్వేలి రెవెన్యూ గ్రామ పొలాలకు చెరువు నీరు ఇవ్వకున్నా నీటి తీరువా కట్టించుకోవడం అన్యాయమని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. చిట్వేలి ఎంపీపీ సభాభవనంలో శుక్రవారం రైతు సేవలో రెవెన్యూ శాఖ గ్రామ సభ జరిగింది. జిల్లాలో అతి పెద్ద రెండో చెరువు అయిన యల్లమరాజు చెరువు నుంచి 8 రెవెన్యూ గ్రామాలకు సాగునీరు అందించేవారు. అందులో చిట్వేలి రెవెన్యూ గ్రామ పొలానికి కూడా సాగునీరు అందించేవారు. అయితే ప్రస్తుతం చిట్వేలికి సంబందించిన పంట కాలువలు, ఆక్రమణకు గురైనీరు రావడం లేదు. నీరు అందనప్పుడు నీటి తీరువా ఎలా కట్టించుకుంటారని మాజీ వీఏవో రంగారెడ్డి అధికారులను ప్రశ్నించారు. ఇందుకు స్పందించిన డిప్యూటీ తహశీల్దార్ సుజాత మాట్లాడుతూ ఆక్రమణదారులకు నోటీసులు సిద్ధం చేశామని, సర్వే చేయించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రామమోహన్, సర్వేయర్ త్యాగరాజు, ఏఎస్‌వో నాగరాజు, వీఆర్వో విద్యాసాగర్, నాగరాజు, వీరాంజనరాజు, సురేంద్రరెడ్డి, భాస్కర్, రైతులు పాల్గొన్నారు.

### పిల్లలకు బైకులు తీసివ్వడంకాదు..

# స్పీడు వెళ్లకుండా అదుపుచేయాలి

### తల్లిదండ్రులకు రాజంపేట డీఎస్పీ రాజేంద్ర సూచన

**రైల్వేకోడూరు:** తల్లిదండ్రులు పిల్లలకు బైకులు తీసిఇవ్వడంకాదు వారు స్పీడు వెళ్లకుండా అదుపుచేయాలని రాజంపేట డీస్పీ ఏ.రాజేంద్ర సూచించారు. శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌ను డీఎస్పీతనిఖీచేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ యువకులు వాహనాల్లో దూకుడు పెంచడంతోనే ప్రమాదాలు జరిగి తల్లిదండ్రులకు పుత్రశోకాన్నిమిగుల్చుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. లక్షలు విలువేజేసే బైకులు కొనివ్వడంతో యువకులు వేగాన్ని పెంచుతున్నారని, సరదాలతో బైకుల్లో స్పీడుగా వెళ్లి ప్రమాదాలకు గురౌతున్నారని తెలిపారు. కొందరు యువకులు మద్యం తాగి వాహనాలు నడిపినందుకువల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. వాటన్నింటిని దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రులు పిల్లలకు అవగాహన కల్పించాలని, బైకులో ఎలావెళితే ఇంటికి చేరుతామని కూడా పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు. విలువైన ప్రాణాలుపోతే కుటుంబంపడే బాధలు అన్నీఇన్నీకావన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండడానికి సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకుపోతామని, రెండున్నర నెలలుగా రోడ్డుప్రమాదాలు జరగలేదని, రాజంపేటలో ట్రామకేర్‌సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నారన్నారు. రోడ్డుప్రమాదాలు నివారించ డానికి అనేక చర్యలు తీసుకుంటున్నామని, ఎక్కడ సమస్యలు ఎదురుకాకుండా ప్రతి 20కిలోమీటరుకు వాహనాలు ఏర్పాటుచేసి అక్కడ సిబ్బంది ఉండేవిధంగా చర్యలు తీసుకుటున్నామన్నారు. ప్రజలసహకారం తోనే పోలీసులు ముందుకుపోతారన్నారు. కేసుల్లో పురోగతిసాధించాలన్నారు. ఎర్రచందనం అక్రమరవాణా విషయంలో సమాచారాలు ఇవ్వాలన్నారు. రైల్వేకోడూరులో సీసీకెమెరాలు దాతల సహకారంతో ఏర్పాటుచేశారని, వాటి ద్వారా ఫలితాలు వస్తున్నాయని తెలిపారు. పలుకేసులవిషయంగా డీఎస్పీ రైల్వేకోడూరు సీఐ కె.సాయినాథ్, ఎస్సైలు వెంకటేశ్వర్లు, భక్తవత్సలంలతో చర్చించారు.



పలుకేసుల విషయమై సీఐని అడిగి తెలుసుకుంటున్న డీఎస్పీ రాజేంద్ర

## పోలీసులఅదుపులో మామిడికాయల దొంగ

**రైల్వేకోడూరు:** మండలంలోని కెఆర్‌కండ్రికకు చెందిన రైతుల తోటల్లో మామిడి కాయలు దొంగగా కోసి విక్రయిస్తున్న దొంగను పోలీసులు పట్టుకున్నారు. ఈఏడాది ముమ్మరంగా మామిడి ఉమ్మకాపుకాస్తున్నాయని వాటిని కొందరు దొంగలు దొంగగా కోసుకుని అమ్ముకుంటున్నారని రైతులు ఎంఎస్.రాఘవరాజు, లక్ష్మీకర్‌రాజు, జయప్రకాష్‌నారాయణవర్మ తదితరులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు రంగంలోకిదిగి మామిడికాయల దొంగను పట్టుకుని విచారిస్తున్నారని రైతులు తెలిపారు.

## నేడు తపాలా ఉద్యోగుల ర్యాలీ

**రైల్వేకోడూరు:** జీడీఎస్ గ్రామీణ తపాల ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరించాలని శనివారం ర్యాలీ నిర్వహించనున్నారు. శుక్రవారం ఇందుకోసం రైల్వేకోడూరు ఎస్సై వెంకటేశ్వర్లను అనుమతి కోరుతూ వినతి పత్రం సమర్పించారు.

## పేదలకు ఇళ్ల స్థలాలివ్వాలి

**రైల్వేరోడూరురూరల్ :** పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని స్థానిక సీపీఐ మండల కార్యదర్శి గంగాపురి సుధాకర్ ప్రభుత్వాన్ని కోరారు. ఆమేరకు శుక్రవారం స్థానిక తహసీల్దారుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని చాలా మంది పేదలకు ఇప్పటికీ ఇళ్ల స్థలాలు లేక ఒకేఇంట్లో మూడు నాలుగు కుటుంబాలు నివసిస్తున్నాయన్నారు.యాలని డిమాండ్ చేశారు.



తహసీల్దారుకు విన్నవిస్తున్న దృశ్యం

# ప్రకృతి ప్రకోపం.. పండ్లతోటలకు శాపం

● ప్రతిఏటా వెంటాడుతున్న పెనుగాలులు, వరదలు ● జలమయమవుతున్న రైల్వేకోడూరు ● పరిష్కార మార్గాలు చూపని పాలకులు



పెనుగాలులకు నేలకూలిన అరటిపంట(ఫైల్)

**రైల్వేకోడూరు**

ప్రకృతి వైపరీత్యాలు పండ్లతోటల రైతులకు శాపంగా మారింది. ప్రతి ఏటా పెనుగాలులు, భారీ వర్షాలు వరదలకు గురై అరటి, బొప్పాయి, మామిడితోటల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. నష్టాలు జరిగినపుడు ప్రభుత్వ అధికారుల బృందం ఆయా ప్రాంతాల్లో పర్యటించడం నష్టాలపై నివేదికలు ప్రభుత్వాలకు నివేదించడం ప్రభుత్వాలు అందించే తులమో, ఫలమో తప్ప రైతన్నలకు ఒరిగిందేమిలేదు. కోడూరు నియోజకవర్గంలో పండ్లతోటలపైనే రైతులు ఆధారపడి జీవిస్తున్నారు. అరుగాలం కష్టించే రైతన్నలకు వర్షాలు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. 2015నవంబర్ మాసంలోనే సుమారు 700మిల్లీమీటర్లపైగా వర్షపాతం నమోదైంది. సుమారు పదిరోజులపాటు వర్షాలుకురిశాయి. దీంతో అరటి, బొప్పాయి, మామిడి పంటలు నాశనమయ్యాయి. 2015లో రైల్వేకోడూరు, చిట్వేలి, పుల్లంపేట, ఓబులవారిపల్లె, పెనగలూరు మండలాల్లో సుమారు అరటి 10వేలహెక్టార్లలో పూర్తిగా నల్లగామారిపోయింది. బొప్పాయి 25వేల ఎకరాల్లో పంట పూర్తిగా దెబ్బతింది. పండ్లతోటలపరిస్థితి అగమ్యగోచరంగా మారిపోయింది. రైతులు అప్పులుచేసి పీకలలోతు కూరుకుపోతున్నారు. వర్షాలు రైతులపాలిట శాపాలుగా మారుతున్నాయి. నష్ట పరిహారం ఇవ్వడంలో ప్రభుత్వం తీవ్రంగా విఫలంఅయిందని రైతులు ఆందోళనవ్యక్తంచేస్తున్నారు. కొన్ని పంటలు నీటమునిగిపోతుండగా మామిడితోటల్లోనే నీరుపారుతుంటాయి. ఇదిఇలాఉండగా రైల్వేకోడూరు పట్టణం కూడా భారీవరదలకు గురవుతుంది. రైల్వేస్టేషన్ రోడ్డు, పాతవశిష్టకాలేజిప్రాంతాలు, నరసరాంపేట, ధర్మాపురం, గాంధీనగర్ తదితర ప్రాంతాలు ముంపుకుగురౌతున్నాయి. చాలామంది నిరుపేదలు తీవ్రంగా ఇక్కట్లుకు గురౌతున్నారు. ప్రధానంగా డ్రైనేజిలు లేకపోవడమే వరదనీరు రోడ్లపై ప్రవహిస్తుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ఇది అధికారులు గమనించాల్సి అవసరం ఎంతైనా ఉంది.



2015లో భారీగా కురిసిన వర్షానికి కూలిపోయిన అరటితోట(ఫైల్‌ఫొటో)



భారీ వర్షానికి నేలవాలిన బొప్పాయి(ఫైల్)



అరటి పంటలో చేరిన వరదనీరు(ఫైల్)

### డ్రైనేజి ఏర్పాటు చేసేందుకు విన్నవించాం



రైల్వేకోడూరు పట్టణంలో డ్రైనేజి విషయాన్ని రాష్ట్ర పంచాయ తీరాజ్‌శాఖమంత్రి నారాలోకేష్‌కు కోడూరులో విన్నవించామని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కస్తూరి విశ్వనాథనాయుడు తెలిపారు. భారీవర్షాలు కరిసినప్పుడు ప్రజలు తీవ్రంగా ఇబ్బందులుపడుతున్నారని విన్నవించాం. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. డ్రైనేజి, సీసీరోడ్లు వేసేందుకు నిధులు ఇస్తామని హామీ ఇచ్చారు. త్వరగా డ్రైనేజి వ్యవస్థను కోడూరులోకి తీసుకునివచ్చేందుకు ముమ్మరంగా కృషిచేస్తాం. రైల్వేకోడూరు నియోజకవర్గాన్ని ముందుకుతీసుకునిపోవాలని కంకణంకట్టుకున్నాం.

**- కస్తూరివిశ్వనాథనాయుడు,**
**రైల్వేకోడూరు టీడీపీ ఇన్‌ఛార్జ్**

## తపాల సేవకుల సమస్యలు పరిష్కరించండి

**రైల్వేకోడూరు:** గ్రామీణ తపాల సేవకుల సమస్యలు తక్షణం పరిష్కరించాలని 7వపే కమిషన్ వెంటనే అమలుచేయాలని కోడూరు జీడీఎస్ గ్రామీణతపాల సేవకులు శ్రీనువాసులు, మహేష్‌చంద్ర, హరినాధ్, లక్ష్మీనారాయణ, మురళీలు డిమాండుచేశారు. ఆలిఇండియా గ్రామీణ డాక్‌సేవక్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరవదిక సమ్మె రెండో రోజుకు చేరుకుంది. కమలేష్‌చంద్ర కమిటీ ఏఐజీడీఎస్‌వీ సవరణలతో కూడిన సిఫార్సులను వెంటనే అమలుచేయాలని తపాలా ఉద్యోగులు డిమాండుచేశారు. జీడీఎస్ ఉద్యోగుల సంఘంనాయకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో తపాలా ఉద్యోగులుగా 160సంవత్సరాలుగా పనిచేస్తున్నా తక్కువవేతనాలు ఇచ్చి పనులుచేయించుకుంటున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. జీడీఎస్‌లకు 8గంటలపని కల్పించి రెగ్యులర్ చేయాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని లేకపోతే ఉద్యమాలు ఉధృతంచేస్తామని హెచ్చరించారు.



కోడూరు తపాలా ఆఫీసు ఎదుట సమ్మె చేస్తున్న జీడీఎస్‌ఉద్యోగులు

## ఏడో వేతన కమిటీ సిఫార్సులు అమలు చేయాలి

**రైల్వేకోడూరురూరల్ :** గ్రామీణ పాంతాలలో పనిచేసే తపాలా సిబ్బంది కి 7వేతన సవరణ కమిటీ సిఫార్సుమేరకు జీతాలను అమలు చేయాలంటూ అనంతరాజుపేట తపాలా సిబ్బంది శుక్రవారం రెండో రోజు విధులను బహిస్కరించి తహసీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్ సేవకులు నరసింహులు, శివానందం, బాల, గిరి, క్రిష్ణకుమార్, చంద్ర, వాసు, మోహన్ నాయక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో నిరంతరం సేవలు చేస్తున్న డాక్ సేవకులకు కేంద్ర ప్రభుత్వం తమజీత బత్యాలను పెంచాలని డిమాండ్ చేశారు. జీతాలు పెంచేంత వరకు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

## తహసీల్దార్ కార్యాలయ నిర్మాణానికి నిధులు మంజూరు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ అనసూయమ్మ

**రైల్వేరోడూరురూరల్ :** రైల్వేకోడూరు తహసీల్దారు కార్యాలయ నిర్మాణానికి కోటి రూపాయలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంజూరు చేసినట్లు స్థానిక ఎంపీపీ ఆవులకుంట అనసూయమ్మ తెలిపారు. శుక్రవారం ఎంపీపీ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రైల్వేకోడూరు నియోజకవర్గ స్థాయి కావడంతో అన్ని అవసరాలకు తగిన విధంగా తహసీల్దారు కార్యాలయ నిర్మాణానికి కోటి రూపాయలు నిధులు మంజూరు చేయాలని స్థానిక మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్‌రాయులు ముఖ్యమంత్రికి విన్నవించడంలో వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి తహసీల్దారు కార్యాలయంపై సమావేశ వేదిక, ఏసీతో కూడిన డిజిటలైజ్ అత్యాధునిక గదుల సకల సౌకర్యాలతో కూడిన నిర్మాణానికి కోటి రూపాయలు మంజూరు చేయడం అభినందనీయని అన్నారు. ప్రత్యేక అభివృద్ధి నిధి కింద రెవెన్యూ తాలూకా కార్యాలయం నిర్మాణానికి ఇంత పెద్దఎత్తున నిధులు కేటాయించిన ముఖ్యమంత్రికి, కృషి చేసిన మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్‌రాయులుకు ఎంపీపీ, అనసూయమ్మ, స్థానిక సర్పంచ్ తిప్పన క్రిష్ణయ్య, ఉపసర్పంచ్ నార్జాల హేమరాజ్, మాజీ సర్పంచ్ మావిళ్ల సుబ్రమణ్యం, శ్రీకారం శివయ్య లు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక తహసీల్దారు కార్యాలయానికి మహర్దశ చేకూరుతున్నట్లు వారు తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా కోడూరులో అత్యాధునిక తహసీల్ధారు కార్యాలయం నిర్మాణానికి శ్రీకారం చుట్టడం హర్షణీయన్నారు.

# దినఫలాలు

**అదృష్టసంఖ్యలు : 1,8**

**మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20):** బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. ప్రియతముల వైఖరిలో మార్పు ఆవేదన కలిగిస్తుంది. ఇంట్లో వేడుకలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.

**వృషభరాశి: (ఏప్రిల్21-మే20):** సోదరీ, సోదరుల వైఖరిలో మార్పు ఆవేదన కలిగిస్తుంది. విద్యా సంస్థల్లో ప్రవేశానికి అనుకూలం. రవాణా, ఏజెన్సీలు, స్టేషనరీ, బోధన రంగాల వారు చేపట్టిన పనులు పూర్తిచేస్తారు. ఒక వార్త కలవరపెడుతుంది.

**మిథునరాశి: (మే21-జూన్21):** ఆర్థిక విషయాలకు సంబంధించి ఒక సమాచారం కలవరపెడుతుంది. సన్నిహితులకు డబ్బు సర్దుబాటు చేయాల్సి వస్తుంది. రుణాలు, పెట్టుబడుల కోసం చేసే ప్రయాణాలు, చర్చలు ఫలిస్తాయి.

**కర్కాటకరాశి: (జూన్22-జూలై23):** పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలి. ఆర్థిక వ్యవహారాల్లో సంకల్పం నెరవేరుతుంది. అనుకున్న నిధులు సకాలంలో చేతికి అందుతాయి. లక్ష్యాలు సాధిస్తారు.

**సింహరాశి: (జూలై24-ఆగస్ట్23):** ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో లక్ష్య సాధనకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. గ్రానైట్, ఫొటోగ్రఫీ, టెక్స్‌టైల్స్, బోధన రంగాల వారికి సంకల్పం నెరవేరుతుంది. ఏదో తెలియని వెలితి మనసును బాధిస్తుంది.

**కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23):** ఆర్థిక వ్యవహారాలు అశాంతికి కారణం అవుతాయి. సన్నిహితులకు సంబంధించి రహస్య సమాచారం తెలుసుకుంటారు. ప్రదర్శనలు, ఉత్సవాల్లో పాల్గొంటారు. ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి.

**తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23):** పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. ఉద్యోగ, వ్యాపారాల్లో సన్నిహితుల సహకారం లోపిస్తుంది. బంధుమిత్రుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. జనసంబంధాలు విస్తరిస్తాయి.

**వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22):** వృత్తి, వ్యాపారాల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది. భవిష్యతX గురించి వ్యూహరచన చేస్తారు. వృత్తికి సంబంధించిన సమావేశాల్లో పాల్గొంటారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.

**ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21):** రుణ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. ఆర్థిక విషయాల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది. పన్నుల వ్యవహారాలు ఇబ్బంది పెడతాయి. పాత వస్తువుల రవాణాకు అనుకూలం. గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు.

**మకరరాశి(డిసెంబర్22-జనవరి21):** పెట్టుబడులు, పందాలు, పోటీల్లో నష్టం సంభవం. ప్రియతముల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

**కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18):** శ్రీవారు, శ్రీమతి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి. సన్నిహితుల సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో అనుకున్న పనులు పూర్తి చేస్తారు. విందు, వినోదాల్లో పరిమితి పాటించాలి.

**మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20):** చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యం కలవరపెడుతుంది. వృత్తిపరమైన శిక్షణలో పాల్గొనేందుకు అనుకూలం. కృషి రంగంలో కొత్త అనుబంధాలు ఏర్పడతాయి. విద్య, సృజనాత్మకరంగాల వారికి అనుకూలం.

**-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ**

## రిమ్స్‌లో అమరా రిమ్స్‌కార్న్ వైద్య విధానాలపై అవగాహన

సుమారు 11 వైద్య కళాశాలలు 260కిపైగా వైద్య విద్యార్థులతో మూడు రోజుల కార్యక్రమం





మాట్లాడుతున్న రిమ్స్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, చర్చించుకుంటున్న విద్యార్థులు

**కడప, రిమ్స్ :** రాజీవ్‌గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైనX్సెస● (రిమ్స్)లో అమరా (ఆంధ్రామెడికోస్‌ఆన్యువల్ రీసెర్చ్ అసెంబుల్) రిమ్స్‌కార్న్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. రాయలసీమలోని వైద్యశాలలలో పాటు ఇతర ప్రాంతాల వైద్యశాలలతో కలిపి సుమారు 11 వైద్యకళాశాలలకు పైగా ఈ కార్యక్రమంలో పాల్గొననున్నాయి. మూడు రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమానికి 260 మందికిపైగా ఇప్పటికే రిజిస్ట్రేషనX చేసుకున్నారు. ఎంబీబీఎస్, మిడిఎస్ వైద్య విద్యార్థులు ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొని వైద్య విధానంలోని నూతన అంశాలను తెలుసుకోనున్నారు. ఈ కార్యక్రమాన్ని రిమ్స్ ఆధ్వర్యంలో నిర్వహించడం గర్వకారణమని రిమ్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి క్యాప్‌లానX సంస్థ నిధుల సహకారం అందించినట్లు తెలిపారు. 2కే12 బ్యాచX కు చెందిన వైద్య విద్యార్థుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే మొదటి రోజు శుక్రవారం ఉదయం వర్క్‌షాపు నిర్వహించారు. ఈ వర్కుషాపులో సర్జికల్ సంబంధించిన అంశాలు, అత్యవసర సమయాల్లోని ప్రథమ చికిత్సపై పలు అంశా లు, ప్రమాదంలో గాయపడిన వారికి అందించే చికిత్స విధానాలు, రేడియాలజీ సేవలు, ఈసీజీ సేవలు, క్యాప్‌లానX సెషనX కు సంబంధించిన అంశాలతో పాలు రాత్రి 9 నుంచి రాత్రి 11 గంటల వరకు మూవీనైట్ నిర్వహించారు. అలాగే శని, ఆదివారాల్లోనూ వైద్య సేవల విధానాలపై అవగాహన కార్యక్రమాలు కొనసాగుతాయి. వైద్య విధానంలో వెలుగు చూస్తున్న నూతన అంశాలను, ప్రయోగాత్మకమైన విషయాలను వైద్య విద్యార్థులు ఈ కార్యక్రమంలో వ్యక్తం చేస్తున్నారు.

## నంద్యాలలో మంత్రి ఆది సహా టీడీపీ నేతల ముమ్మర ప్రచారం

**కడప, సెవెన్‌రోడ్స్ :** నంద్యాల ఉప ఎన్నికలలో మార్కెటింగ్ మంత్రి ఆదినారాయణరెడ్డి సహా టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, ఎమ్మెల్యేలు ఆమంచి క్రిష్ణమోహనX, వరదాపురం సూరి విస్తృతంగా ప్రచారం చేశారు. గోస్పాడు మండంలోని ఎం.చింతలకుంట్లలో రెడ్యం కుటుంబానికి బంధుత్వం వున్న కారణంగా ఆయన అక్కడ ముమ్మరంగా ప్రచారం చేశారు. దాదాపు నెల రోజుల పాటు మంత్రి ఆదినారాయణరెడ్డి గోస్పాడు మండ లంలో పర్యటిస్తూ ప్రచారం చేస్తూ టీడీపీ విజయానికి నిరంతరం కృషి చేస్తున్నారు.



# గండికోటకు మహర్దశ

### ప్రపంచ వారసత్వ సంపద గుర్తింపునకు వివరాలు పంపండి

● కేంద్ర పురావస్తుశాఖ డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్

**కడప, సెవెన్‌రోడ్స్ :** జిల్లాలోని గండికోటకు ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తించేందుకు తగిన చారిత్రక వివరాలను, ఛాయాచిత్రాలను, డ్రాయింగ్స్‌ను ఐక్యరాజ్యసమితి విద్యా, శాస్త్ర, సాంకేతిక, సాంస్కృతిక సంస్థ (యునెస్కో)కు వెంటనే పంపాలని కేంద్ర పురావస్తుశాఖ డైరెక్టర్ డాక్టర్ ప్రవీణ్‌కుమార్‌మిశ్రా అమరావతి సర్కిల్ సూపరింటెండెంట్ ఆర్కియాలజిస్టు పి.శ్రీలక్ష్మికి ఆదేశాలు జారీ చేశారు. ఆంధ్రప్రదేశX లో ప్రస్తుతం ఉన్న ఏ చారిత్రక కట్టడానికి యునెస్కో గుర్తింపు లేదు. 1972లో ఏర్పడ్డ యునెస్కోలో 190 దేశాలకు సభ్యత్వం ఉంది. ఇంతటి ప్రాధాన్యం కలిగిన సంస్థలో ఆంధ్రప్రదేశX లోని చారిత్రక కట్టడాలకు గుర్తింపు లేదు. దీంతో అఖిలభారత పంచాయతీ పరిషతX జాతీయ కార్యదర్శి, అమరావతి అభివృద్ధి కమిటీ ఛైర్మనX జాస్తీవీరాంజనేయులు, గండికోట చారిత్రక వివరాలను, ప్రతిష్ట గురించి పలుమార్లు ఢిల్లీకి వెళ్ళి ప్రధాని మోదీ,



పురావస్తుశాఖా మంత్రులకు వివరిస్తూ వినతి పత్రాలు సమర్పిస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలో కేంద్ర పురావస్తు శాఖ నుంచి ఆదేశాలు రావడంతో గండికోటకు ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు వచ్చే అవకాశాలు మెరుగుపడ్డాయి.

## 20న అండర్-14 జిల్లా స్థాయి క్రికెట్ ఎంపికలు

**కడప, స్పోర్ట్స్ :** జిల్లా స్థాయి అండర్-14 క్రికెట్ ఎంపికలు ఈ నెల 20వ తేదీ ఉదయం 8 గంటలకు నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి ఎం.రామూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికల్లో పాల్గొనువారు 01-09-2003 తరువాత జన్మించిన వారు అయి వుండాలన్నారు. స్టడీ, డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్ తీసుకుని రావాలని తెలిపారు. జిల్లా జట్టుకు ఎంపికైన వారు సెప్టెంబర్ 17 నుంచి 20 ఒంగోలులోని పెరిచర్ల, నరసరావుపేటలో జరిగే అండర్-14 అంతర్ జిల్లా క్రికెట్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలకు గ్యాస్ కనెక్షనX తీసుకోవాలి

**కడప, ఎర్రముక్కపల్లె :** జిల్లాలో గ్యాస్ కనెక్షనX లేని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు ఈ నెల 21వ తేదీ లోగా వారి పరిధిలోగల గ్యాస్ ఏజెన్సీలను సంప్రదించి కనెక్షనX తీసుకోవాలని డీఈవో పి.శైలజ ప్రధానోపాధ్యాయులకు ఆదేశించారు. కనెక్షనX కు సంబంధించి డిపాజిట్ రూ. 1600 గ్యాస్ సిలిండర్ రూ. 587 గ్యాస్ బుక్ రూ.50 పాఠశాల పరిధిలోగల ఎస్ఎ్ ఎస్ఏ, ఆర్ఎంఎస్ఏ గ్రాంట్స్ నుంచి తీసుకుని కనెక్షనX తీసుకోవాలని తెలిపారు. గ్యాస్ పుస్తకం ప్రధానోపాధ్యాయుని పేరు మీద తీసుకోవాలని చెప్పారు. కనెక్షనX తీసుకోని హెచX ఎంలపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఎంసెట్ బైపీసీ అభ్యర్థులకు 22నుంచి ఫైనల్ కౌన్సెలింగ్

**కడప, ఎర్రముక్కపల్లె :** ఎంసెట్ 2017 ప్రవేశ పరీక్ష అర్హతపొందిన బైపీసీ అభ్యర్థులను బీఫార్మసీ, ఫార్మాడీ, బయోటెక్నాలజీ చేయుటకు ఫైనల్‌ఫేజ్ సర్టిఫికెట్ వెరిఫికేషనX ఈ నెల 22, 23 తేదీలలో జరుగుతుందని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ పి.కె.ప్రకాష్‌రెడ్డి తెలిపారు. అభ్యర్థులు ఒకటి నుంచి చివరి ర్యాంకు వరకు హాజరై సర్టిఫికెట్ వెరిఫికేషనX పూర్తి చేసుకొని వెబ్ ఆప్షనX్స నమోదు చేసుకోవచ్చన్నారు. సర్టిఫికెట్ వెరిఫికేషనX కోసం ఎస్సీ, ఎస్టీలకు రూ.600లు, ఇతరులకు రూ.1200లు ప్రవేశ రుసుం ఆనX లైనX లో చెల్లించాలన్నారు. అభ్యర్థులు ఒరిజినల్‌సర్టిఫికెట్స్ తీసుకుని రావాలన్నారు.

## కరువు మండలాలుగా ప్రకటించాలి

**కడప, ప్రకాష్‌నగర్ :** జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.చంద్ర తెలిపారు. శుక్రవారం రైతు సమస్యలపై రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ బాబూరావునాయుడుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా చంద్రా మాట్లాడుతూ జిల్లాలో 26 మండలాల్లో 24 శాతం వర్షపాతం ఏర్పడిందన్నారు. విత్తనమే పడలేదన్నారు. రాష్ట్రంలో 13 జిల్లాలో వర్షపాతం పోలిస్తే మన జిల్లాలో కేవలం 25 శాతం మాత్రమే సాగు అయిందని అనానరు. ఇందులో కూడా పులివెందుల, జమ్మలమడుగు, రాయచోటి, కమలాపురం, నియోజక వర్గాల పరిధిలో సాగు చేసిన పంటలు నిలువునా ఎండిపోయాయని అన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రమణ, ఉపాధ్యక్షులు శివశంకర్‌రెడ్డి, బాలచంద్రయ్య, మనోహర్‌రెడ్డి, చెన్నయ్య, జయన్న, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల సమాచారం

తిరుమలకు వెళ్లి శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు ముందస్తుగా కడప టీటీడీ దేవస్థాన ఈ-దర్శన్ ద్వారా దర్శనం టిక్కెట్లు, వసతి (రూములు) పొందవచ్చు. శుక్రవారం సాయంత్రం 5.30 గంటలకు అందిన సమాచారం మేరకు తిరుమలలో వసతి, దర్శనం టిక్కెట్ల ఖాళీలు ఇలా వున్నాయి.

- **రూ.300 దర్శనం టిక్కెట్లు**

ఆగస్టు 28న 330, 29న 1326, 30న 1360, 31న 660, సెప్టెంబర్ 1న 870 టిక్కెట్లు ఖాళీగా వున్నాయి.

- **రూ.50 రూములు**

ఆగస్టు 24న 26 రూములు ఖాళీగా వున్నాయి.

- **రూ.100 రూములు**

సెప్టెంబర్ 19న 65, 20న 20, అక్టోబర్ 9న 34, 10న 76, 11న 59 రూములు ఖాళీగా వున్నాయి.

- **రూ.500 రూములు**

సెప్టెంబర్ 19న 36, అక్టోబర్ 9న 23, 10న 19, 11న 40. 12న 46 రూములు ఖాళీగా వున్నాయి.

- **రూ.200 రూములు**

**(శ్రీనివాసం) తిరుపతిలో**

ఆగస్టు 24న 9, సెప్టెంబర్ 6న 8, 13న 26, 14న 8, 18న 42 గదులు ఖాళీగా ఉన్నాయి.

- టీటీడీ కల్యాణమండపాలు బుకింగ్ చేసుకునేందుకు సంప్రదించాల్సిన నెంబరు 9059948220.

### టీటీడీ కార్యాలయం పనిచేయు వేళలు

- ప్రతి మంగళవారం సెలవు
- సోమ, బుధ, గురు, శుక్ర, శనివారాల్లో ఉదయం 9 గంటల నుంచి 1 గంట వర కు మధ్యాహ్నం 3 నుంచి 6 గంటల వరకు, ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు తిరిగి మధ్యాహ్నం 2 నుంచి రాత్రి 7 గంటల వరకు తెరిచి ఉంటాయి. ఆ సమయంలో దర్శనం టిక్కెట్లతో పాటు వసతి కోసం రూములను బుక్ చేసుకోవచ్చు.

**గమనిక :** ఈదర్శన టిక్కెట్లకు వచ్చే వారు గుర్తింపు కార్డులు తెచ్చుకోవాలి ఆధార్, రేషన్ కార్డు, ఓటర్‌కార్డు, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స తదితర ఏదో ఒక గుర్తింపు కార్డు తెచ్చుకోవాలి.

# బేస్‌బాల్ క్రీడను విస్తరింప చేయాలి



బేస్‌బాల్ ఆడుతున్న క్రీడాకారులు

**జమ్మలమడుగు రూరల్:** క్రికెట్ లాగ బేస్‌బాల్ క్రీడలను విస్తరింపచేయాలని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఉమాశంకర్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం జమ్మలమడుగు పీఆర్ హైస్కూలు ఆవరణంలో రెండవ ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల సబ్‌జూనియర్ బేస్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమాశంకర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తాతిరెడ్డి సూర్యనారాయణ రెడ్డి హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 13 జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొనడం అభినందనీయమన్నారు. మైదానంలో శాప్ క్రీడా వికాస కేంద్రం రానుందని, ఆరు నెలల్లో ఇండోర్ స్టేడియంతో పాటు క్రీడామైదానం అభివృద్ధి చెందుతుందన్నారు. బేస్‌బాల్ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. 13 జిల్లాల నుంచి జట్లుగా పాల్గొనగా 20వ తేదీ నుంచి పోటీలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు సుబ్బరామిరెడ్డి అలియాస్ భూపేష్, బేస్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి సత్యప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సజ్జనరావు, కార్యదర్శి నవీన్‌కుమార్, హెచ్ఎం ప్రదీప్, జిల్లా బేస్‌బాల్ సంఘం కార్యదర్శి ఎర్రన్న, కోశాధికారి మునెయ్య, క్రీడాకారులు పాల్గొన్నారు.

### పూర్తి స్థాయి విద్యుదుత్పత్తితో
# నడుస్తున్న ఆర్టీపీపీ

**ఎర్రగుంట్ల:** రాయలసీమ తాప విద్యుత్ కేంద్రం పూర్తి స్థాయి విద్యుదుత్పత్తితో నడుస్తోంది. ఇటీవల రాత్రిపూట డిమాండ్ బాగా ఉండటంతో ఉత్పత్తిని పూర్తి స్థాయిలో చేస్తున్నారు. 1,4,5 యూనిట్లను ఓవరాలింగ్ చేసిన తర్వాత 5 యూనిట్లు ఇటీవల 1050 మెగావాట్ల విద్యుత్‌తో నడుస్తున్నట్లు అధికారులు తెలిపారు. అయితే పగటిపూట సోలార్, పవన విద్యుత్ ఉత్పత్తి ఉన్న దృష్ట్యా లోడ్ డిమాండ్‌ను బట్టి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు యూనిట్ల సామర్థ్యాన్ని 160-170 మెగావాట్లకు తగ్గించి నడుపుతున్నారు. అయితే శుక్రవారం విద్యుత్ డిమాండ్ బాగా ఉండటంతో పూర్తి స్థాయి సామర్థ్యంతో (1050 మెగావాట్లు) నడుపుతున్నట్లు సమాచారం.

***అపోహలు అవసరం లేదు-సీఈ***

సాయంత్రం 5, 6 గంటల తర్వాత డిమాండ్ ఉండటంతో పూర్తిస్థాయిలో నడుపుతున్నాము. శుక్రవారం కూడా డిమాండ్ బాగా ఉంది. దీంతో యూనిట్లను ఫుల్‌లోడ్‌తో నడుస్తున్నాయి. ఇంకా రెండు యూనిట్లను ఓవరాలింగ్ చేయాల్సి వుంది. ఆర్టీపీపీలో ఉత్పత్తిని పూర్తిగా నిలిపివేస్తారనే అపోహ అవసరంలేదు. విద్యుత్ డిమాండ్ తగ్గినప్పుడు ఉప్పత్తిని తగ్గిస్తున్నారు. ఇది ప్రక్రియ ఆదినుంచి జరుగుతోంది.

### నేడు, రేపు ఎయిర్‌పోర్టుకు
# సీఎం చంద్రబాబు రాక



**కడప, కోటిరెడ్డిసర్కిల్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శని, ఆదివారాల్లో కడప ఎయిర్‌పోర్టుకు రానున్నట్లు కలెక్టర్ బాబూరావు నాయుడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా కడప ఎయిర్‌పోర్టులో దిగి వెళతారన్నారు. 19వ తేదీ శనివారం ఉదయం 9 గంటలకు రేణిగుంట విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరి ఉదయం 9.25 గంటలకు కడప ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారన్నారు. అనంతరం 9.30 గంటలకు కడప నుంచి హెలికాప్టర్ ద్వారా బయలుదేరి నంద్యాలకు వెళతారన్నారు. నంద్యాలలో రాత్రి మకాం చేసి 20వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 1.30 గంటలకు అయ్యలూరు గ్రామం నుంచి హెలిప్యాడ్ ద్వారా బయలుదేరి 2 గంటలకు కడప ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారన్నారు. 2.10 గంటలకు అక్కడ నుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరి బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారని పేర్కొన్నారు.

# రామయ్య సన్నిధిలో దివ్యదర్శనం భక్తులు



దివ్యదర్శనం భక్తులకు ఆలయ చరిత్రను వివరిస్తున్న రాఘవాచార్యులు

**ఒంటిమిట్ట :** ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామి దేవాలయాన్ని శుక్రవారం మధ్యాహ్నం గుంటూరు జిల్లాకు చెందిన సుమారు 200 మంది దివ్యదర్శనం భక్తులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు ఏకశిలా రామున్ని దర్శించుకొని ప్రధాన అర్చకులు వీణారాఘవాచార్యుల ద్వారా ఆలయ చరిత్రను తెలుసుకున్నారు. అనంతరం వారికి ఆలయం తరపున అన్నప్రసాదాలు అందజేశారు.

**ఆకట్టుకున్న శ్రీరామ జననం హరికథ ఘట్టం :** ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామి దేవాలయంలో శుక్రవారం రాత్రి తిరుమల తిరుపతి దేవస్థానం, అన్నమాచార్య ప్రాజెక్ట్ అధ్వర్యంలో నిర్వహించిన శ్రీరామ జననం హరికథ భక్తులను ఆకట్టుకుంది. రామాయణంలోని ఈ ఘట్టాన్ని భాగవతారిణి అనసూయ హరికథ గానం ద్వారా చక్కగా వివరించారు.

అలాగే గాయకురాలు హేమమాలిని అన్నమాచార్య సంకీర్తనలు, శ్రీరాముని కీర్తనలను చక్కగా ఆలపించారు. కార్యక్రమానికి వెంకటయ్య హార్మోనియం, నాగేంద్రప్రసాద్ తబల అందించగా అర్చకులు రాఘవాచార్యులు, పవన్ కుమార్, భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామసభలు సద్వినియోగం చేసుకోండి

**తొండూరు :** భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన రైతు సేవలో- రెవెన్యూ శాఖ గ్రామసభలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కనకదుర్గయ్య పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని గోటూరు, తిమ్మాపురంపేట గ్రామాల్లో రెవెన్యూ గ్రామసభలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామసభల ద్వారా రైతులకు సంబంధించిన భూ సమస్యలను పరిష్కరించుకోవచ్చన్నారు. ఏవైనా తప్పులుంటే రైతులు అర్జీ రూపంలో ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ పద్మావతి, సర్వేయర్ ప్రభాంజనేయులు, వీఆర్వో గంగాధర్‌రెడ్డి పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి ప్రోత్సాహం అవసరం



రూ.10 వేలు నగదును అందిస్తున్న రమణారెడ్డి

**సింహాద్రిపురం:** పాఠశాల అభివృద్ధికి తల్లి దండ్రుల ప్రోత్సాహం ఎంతో అవసరమని బలపనూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాస్కర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వశిష్ట స్కూల్ (కడప) కరస్పాండెంట్ పాలేటి రమణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రమణారెడ్డి పాఠశాలలోని నూతన భవన గోడలపై విద్యార్థులకు పనికొచ్చే సూక్తులు రాయించడానికి రూ.10 వేలు వితరణగా హెచX ఎంకు అందించారు. అలాగే పాఠశాలలో ప్రొజెక్టర్ ద్వారా విద్యను బోధించడానికి తగిన ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. సమావేశంలో రమణారెడ్డి విద్యార్థుల తల్లిదండ్రులకు సూచనలిస్తూ పిల్లల చదువు విషయంలో తల్లిదండ్రుల పాత్రపై వారికి వివరించారు. ఈ సమావేశంలో పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు, విశ్రాంత ఉపాధ్యాయుడు అశ్వర్థనారాయణ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మిలియనX మార్చ్‌ను విజయవంతం చేయండి



పోస్టర్లను విడుదల చేస్తున్న సీపీఎస్ నాయకులు

**తొండూరు:** పాత పింఛనX పునరుద్ధరణ కోసం సెప్టెంబర్ 1వ తేదీన విజయవాడలో జరిగే మిలియనX మార్చ్‌ను విజయవంతం చేయాలని సీపీఎస్ ఎంప్లాయిస్ అసోసియేషనX నాయకులు తెలిపారు. శుక్రవారం మండలంలోని సంతకొవ్వూరు ప్రాథమిక పాఠశాలలో వాల్‌పోస్టర్లను వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 1వ తేదీన విజయవాడ నగరంలోని తుమ్మలపల్లె కళాక్షేత్రం నుంచి బిషప్ అజరయ్య పాఠశాల మైదానం వరకు జరిగే మిలియనX మార్చ్ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని వారు ఉద్యోగులకు సూచించారు. కార్యక్రమానికి తరలివచ్చేందుకు బస్ బుకింగ్ కోసం 9885560568, 8978011171 నంబర్లను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎస్ నాయకులు రమణ, రవిశంకర్, మౌలాలి, జయప్రకాష్ పాల్గొన్నారు.

### పాలు, మాంసం
# కల్తీ నివారణపై అవగాహన కార్యక్రమం

**పులివెందుల టౌన్:** పాలు, మాంసం వంటి పదార్థాలలో కల్తీ వాటి నివారణపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం స్థానిక ఆహార విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక కళాశాలలో తిరుపతి వెటర్నరీ హెడ్ ప్రొఫెసర్ డాక్టర్ మాధవ్‌రావ్ కల్తీ నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు రసాయన పదార్థాలు, క్రిమి సంహారక మందులు ఎక్కువగా ఉన్న ఆహారాన్ని ఇవ్వడం వలన అవి పాలల్లో చేరి ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయన్నారు. అంతేకాకుండా పాలను, చక్కెర, పిండి పదార్థాలు, సోడా, యూరియా వంటి కల్తీ పదార్థాలను కలుపుతున్నారన్నారు. వీటిని నివారించేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీనX కలిముల్లా, అధ్యాపకులు శ్రీకాంతX , అరుణకుమారి, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా ఆలయంలో వరలక్ష్మీ వ్రతాలు

**పులివెందుల టౌన్:** స్థానిక పాతమార్కెట్‌లోని షిర్డీ సాయిబాబా ఆలయంలో శుక్రవారం శ్రావణమాసం చివరి శుక్రవారం సందర్భంగా వరలక్ష్మి వ్రతాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. మఠం కార్తీక్ ఆధ్వర్యంలో వరలక్ష్మి వ్రత విశిష్టతను వివరించారు. సేవా సమితి ఉపాధ్యక్షులు నారాయణ, కెవి ప్రసాద్‌ల సహకారంతో రూ.6లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన మంటపాన్ని సత్యసాయి సేవా సమితి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సందా సూర్యప్రకాష్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ దాతల ద్వారా ఏర్పాటు చేసిన మంటపం ద్వారా పూజాకార్యక్రమాలకు, వ్రతాలకు ఎంతో అనుకూలంగా ఉంటుందన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# మహాలక్ష్మీ అమ్మవారికి పుష్పయాగం



పుష్పయాగం నిర్వహిస్తున్న పూజారులు



పుష్పయాగంలో పాల్గొన్న భక్తులు



**పులివెందుల టౌన్:** శ్రావణ మాస చివరి శుక్రవారం సందర్భంగా పులివెందుల టీటీడీ కళ్యాణమంటపం సమీపంలో వెలసిన శ్రీ చక్రసహిత శ్రీమహాలక్ష్మి దేవస్థానంలో సామూహిత లక్ష కుంకుమార్చన, పుష్పయాగ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం అమ్మవారికి పుణ్యనదీ జలాలు, పంచామృత సుగంధ ద్రవ్యాలచే అమ్మవారిని అభిషేకించి ముగ్ధ మోహనరూపంగా అలంకరించారు. సాయంత్రం రకరకాల పువ్వులతో పుష్పయాగం నిర్వహించారు. పుష్పయాగం విశిష్టత గురించి పంచాంగం రాంకుమార్‌శర్మ వివరించారు. పుష్పయాగం నిర్వహించడం వల్ల సర్వదోషాలు తొలగి సంపూర్ణ ఫలితం లభిస్తుందన్నారు.

# రెవెన్యూ సమస్యలను పరిష్కరించండి



రెవెన్యూ గ్రామసభలో మాట్లాడుతున్న సర్పంచు శ్రీరామిరెడ్డి

**వేంపల్లె :** రెవెన్యూ శాఖలో రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రామిరెడ్డిపల్లె గ్రామ సర్పంచు శ్రీరామిరెడ్డి అధికారులను కోరారు. మండలంలోని రామిరెడ్డిపల్లె గ్రామంలో రైతు సేవలో రెవెన్యూ శాఖ గ్రామసభను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు తమ సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను డీటీ లక్ష్మి రమణకు అందించారు. వాటిని పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కొన్నిటికి అక్కడే పరిష్కార మార్గం చూపారు. మాజీ సర్పంచు జగన్నాథరెడ్డి, ఆర్ఐ శ్రీకాంతX , సర్వేయర్, వీఆర్వోలు పాల్గొన్నారు.

# నేడు అన్నదానం

**తొండూరు:** మండల కేంద్రమైన తొండూరు పాటిమీద ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయనున్నారు. శ్రావణ మాస నాలుగో శనివారం పురస్కరించుకొని ఈ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆలయ అర్చకుడు నాగరాజశర్మ తెలిపారు. అలాగే స్వామి వారికి ప్రత్యేక అలంకరణలు, పూజలు చేయనున్నామన్నారు.

# గ్రామీణ డాక్ సేవకుల ర్యాలీ

**పులివెందుల టౌన్:** గ్రామీణ డాక్ సేవకుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ గ్రామీణ తపాలా ఉద్యోగులు ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఆర్టీసీ సర్కిల్ వద్ద నుంచి మెయినX బజార్, పూలంగళ్ల సర్కిల్, కచేరి రోడ్డు మీదుగా తహసీల్దార్ కార్యాలయం, మహాత్మాగాంధీ విగ్రహం వద్దకు చేరుకొని అక్కడి నుంచి హెడ్ పోస్టాఫీసు చేరుకున్నారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు రాముడు, పట్టణ అధ్యక్షుడు కెసి రాముడు మాట్లాడుతూ జీడీఎస్‌ల సమస్యలను కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. జీడీఎస్‌లో ఎన్నో ఏళ్లుగా తక్కువ జీతంతో పనిచేస్తున్నారన్నారు. వారిని ప్రభుత్వం గుర్తించకపోవడం దారుణమన్నారు. అనంతరం హెడ్ పోస్టాఫీసు వద్ద వంటా వార్పు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జీడీఎస్‌లు మునిరుణ్, కుళాయశెట్టి, బాలగంగులయ్య, సీరజ్, భాస్కర్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో పూడికతీత పనులు

**లింగాల:** చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి పులివెందుల నియోజకవర్గానికి సరఫరా అవుతున్న తాగునీటి మోటర్ల వద్ద మరో రెండు రోజుల్లో పూడికతీత పనులు మొదలు పెడుతామని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ సంజీవ రావు తెలిపారు. శుక్రవారం ఆయన సీబీఆర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా గుంటూరు నుంచి మోటర్ల అడుగు భాగాన పూడికతీసే నిపుణులను పిలిపించారు. మోటర్ల అడుగు భాగాన పరిశీలించి నాలుగైదు రోజుల్లో పూడికతీత పనులు చేసి గ్రామాలకు తాగునీటి కష్టాలు లేకుండా చేస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఏఈ శివారెడ్డి, మంచి నీటి సరఫరా సిబ్బంది పాల్గొన్నారు.

# హాకీలో మెరిసిన క్రీడాకారులు



హాకీ క్రీడాకారులకు షీల్డు అందిస్తున్న రామ్మోహన్

**పులివెందుల టౌన్:** పట్టణంలోని సీఎస్ఐ చర్చి మైదానంలో శుక్రవారం జరిగిన తాలూకా స్థాయి హాకీ పోటీలలో క్రీడాకారులు మెరిశారు. బాలికల విభాగంలో నాలుగు టీంలు, బాలుర విభాగంలో ఆరు టీంలు పాల్గొన్నాయి. పులివెందుల, నల్లపురెడ్డిపల్లె, సింహాద్రిపురం, లింగాల నుంచి వచ్చిన క్రీడాకారులు పాల్గొన్నారు. బాలికల విభాగంలో నల్లపురెడ్డిపల్లె, సెయింట్ ఆనX్స, సింహాద్రిపురం కస్తూర్బా పాఠశాలల విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలవగా బాలుర విభాగంలో నల్లపురెడ్డిపల్లె జడ్పీ హైస్కూల్, పులివెందుల సీఎస్ఐ టీం, నల్లపురెడ్డిపల్లె టీం ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచారు. వీరికి పులివెందుల లక్ష్మి శ్రీనివాస జ్యువెలర్స్ అధినేత రామ్మోహనX షీల్డులను అందించారు.

## పిల్లల సంపూర్ణ ఆరోగ్యానికి ఎంఆర్‌టీకా తప్పనిసరి

**బ్రహ్మంగారిమఠం :** 9నెలల చిన్నారుల నుంచి 15 ఏళ్ల లోపు పిల్లలందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే ఎంఆర్ టీకా తప్పనిసరిగా వేయించాలని బి.మఠం ఆరోగ్యకేంద్రం హెల్త్‌అసిస్టెంట్ రామతీర్థం పేర్కొన్నారు. శుక్రవారం మల్లేపల్లె ఆరోగ్య ఉపకేంద్రంలోని 8గ్రామాల్లో అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో ఎంఆర్‌టీకా కార్యక్రమాన్ని చేపట్టామని ఆయన తెలిపారు. 543 మంది పిల్లలు ఉండగా, వారిలో 515మంది పిల్లలకు ఎంఆర్‌టీకా వేశామని, మొత్తం 95శాతం లక్ష్యాన్ని పూర్తి చేశామని తెలిపారు. ఏఎన్ఎం ప్రసన్నకుమారి, అంగన్వాడీ కార్యకర్త పద్మ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# తూతూమంత్రంగా ఇంటర్వ్యూలు



కమిషనర్, చైర్మన్‌లకు ఆన్‌లైన్ కాపీ ఇస్తున్న అభ్యర్థులు

**మైదుకూరు రూరల్ :** రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు కలిగిన నిరుపేద యువత తను స్వయం శక్తితో సంఘంలో నిలబడేందుకు ఆసరాగా సబ్సిడీ రుణాలను పంపిణీ చేస్తోంది. దీని కోసం అర్హులైన అభ్యర్థులను ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక చేసి రుణాలను మంజూరు చేయాలని అధికారులను ఆదేశించింది. కానీ అధికారులు తూతూ మంత్రంగా ఇంటర్వ్యూలు నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారు. స్థానిక మైదుకూరు మున్సిపాలిటీలో శుక్రవారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు మైనారిటీలకు సంబంధించి మున్సిపాలిటీ, బ్యాంకు అధికారులు మున్సిపల్ ఆఫీస్ సముదాయంలో గల స్త్రీశక్తి భవనంలో ఇం టర్వ్యూలు నిర్వహించారు. మొత్తం 388 యూనిట్లకు ఆన్‌లైన్ ద్వారా 1100మంది దరఖాస్తు చేసుకోగా, ఇంటర్వ్యూలకు కేవలం 599 మంది హాజరయ్యారు. మొదట ఒక్కొక్కరిని ప్రత్యేకంగా ఇంటర్వ్యూలకు పిలిచి వారి సర్టిఫికేట్లు పరిశీలించాలి, కానీ అందరూ ఒక్కసారిగా గుంపులు, గుంపులుగా రావడంతో అధికారులు చేసేదేమి లేక అందరి వద్ద నుంచి ఆన్‌లైన్ దరకాస్తులను తీసుకొని పంపించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగసింహ్మా, కమిషనర్ క్రిష్ణారెడ్డి, మెప్మా అధికారి సుబ్బరాయుడు, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

## మరుగుదొడ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి



కార్యదర్శులతో మాట్లాడుతున్న ఎంపీడీవో ఏవీ రమణారెడ్డి

**దువ్వూరు :** మండలంలోని 23 గ్రామ పంచాయతీల్లో మరుగుదొడ్ల నిర్మాణాలను వేగవంతం అయ్యేలా చూడాలని ఎంపీడీవో ఏవీ రమణారెడ్డి పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. శుక్రవారం ఎంపీడీవో సభాభవనంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహించారు. మండల వ్యాప్తంగా 1536 మందికి మరుగుదొడ్లు లేవని గుర్తించామని, వీటిలో 700 మందికి మరుగుదొడ్లు నిర్మించేందుకు అనుమతి లభించిందన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ఆధ్వర్యంలో అన్నపుశాస్త్రులపల్లె, భీమునిపాడు, బుక్కాయపల్లె, ఐ.బయనపల్లె, వెంకుపల్లె, జిలేళ్ల, దువ్వూరు, క్రిష్ణంపల్లె, మాచనల్లె, నీలాపురం, చల్లబసాయిపల్లె గ్రామాల్లో ఆయా గ్రామ సర్పంచులు, కార్యదర్శులు లబ్ధిదారులతో చర్చించి మరుగుదొడ్లను నిర్మించుకునేలా చైతన్యపరచాలన్నారు. నిర్మాణాలు చేపట్టినవారికి బిల్లులు చెల్లింపుల్లో ఆలస్యం చేయరాదన్నారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రతి గ్రామ పంచాయతీలో వారంలో ఒక రోజు డ్రైడే పాటించి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ వీరారెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మానస, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## చిన్నపిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలి



పోస్టర్లను విడుదల చేస్తున్న సూపర్‌వైజర్ వీరయ్య

**చాపాడు:** గ్రామాల్లోని తల్లిదండ్రులు తమ పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నీరజ అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం పిల్లల సంరక్షణ, విద్యపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలింతలు, గర్భిణులు పాలు, గుడ్లు, పండ్లు వంటి విటమిన్లు కలిగిన ఆహారం తీసుకోవాలన్నారు. ఆంధ్రప్రదేశ్ సాంఘిక సేవా సమితి కోఆర్డినేటర్ సుబ్బారావు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నపిల్లలకు ఇస్తున్న ఆహారాన్ని తల్లిదండ్రులు వారి పిల్లలకు తప్పకుండా తినిపించాలన్నారు. చిన్నపిల్లలకు విద్యపట్ల ఎక్కువ అభ్యాసం కలిగించాలన్నారు. ఆహార విషయమై కలిగిన చిత్రపటాలను వారు విడుదల చేశారు. కార్యక్రమంలో పలు గ్రామాలకు చెందిన మహిళలు పాల్గొన్నారు.

## మనబిడ్డ గ్రామకమిటీల సమావేశం

**బ్రహ్మంగారిమఠం :** ఆర్తీ విజయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మనబిడ్డ ప్రోగ్రాం గ్రామకమిటీ సమావేశం శుక్రవారం మండల కేంద్రంలోని రవీంద్రనగర్ కాలనీలో చేపట్టారు. సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రోగ్రాం అధికారి భాస్కర్ మాట్లాడుతూ సమాజంలో ఆడపిల్లల నిష్పత్తిని పెంచడం, మగపిల్లలతో పాటు ఆడపిల్లలు కూడా సమానంగా చూడాలని, బాల్యవివాహాలు, మూఢనమ్మకాలపై సమాజంలో ఆడబిడ్డల ప్రాముఖ్యతను తెలియజేయడమే మనబిడ్డ ప్రోగ్రాం లక్ష్యమని భాస్కర్ తెలిపారు. సమాజంలో ఆడపిల్లల భవిష్యత్తుకు ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందివ్వాలన్నారు. అనంతరం గ్రామంలోని మహిళలచేత మనబిడ్డ ప్రోగ్రాం ప్రతిజ్ఞను చేయించారు. కార్యక్రమంలో పోరుమామిళ్ల, బి.మఠం, కలసపాడు కౌన్సిలర్లు సుజాత, సహాషిని, లక్ష్మీదేవిలు పాల్గొన్నారు.

## ప్రజాక్షేత్రం చర్చావేదిక కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**బద్వేలు టౌన్ :** బద్వేలు నియోజకవర్గ అభివృద్ధిపై ప్రజాక్షేత్రం చర్చావేదిక కార్యక్రమాన్ని ఎమ్మెల్యే తిరువీధి జయరాములు ఆధ్వర్యంలో పట్టణంలోని నాలుగురోడ్ల కూడలి వద్ద బాలాజీ ఫంక్షన్ హాలులో నిర్వహిస్తున్నామని, ఇందులో ప్రజా దళిత సంఘాలు, అన్ని జాతీయ, ప్రాంతీయ రాజకీయ పార్టీలు పాల్గొని జయప్రదం చేయాలని ప్రజాసంఘం ఐక్యవేదిక నాయకులు వర్మ, పుష్పరాజులు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ప్రజాసంఘం ఐక్యవేదిక కార్యాలయంలో వారు విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ చర్చావేదికలో ఉద్యోగ, ఉపాధ్యాయ, మేదావులు పాల్గొని నియోజకవర్గ అభివృద్ధికి తగు సూచనలు ఇవ్వాలన్నారు.

## నిద్రమాత్రలు మింగి వృద్ధుడి మృతి

**చాపాడు :** మండలంలోని పల్లవోలు గ్రామంలో కురాకు ప్రభాకర్ (58) అనే వృద్ధుడు నిద్రమాత్రలు మింగి శుక్రవారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. గత కొంతకాలంగా ఆయన షుగర్‌వ్యాధితో బాధపడుతుండేవాడన్నారు. దీంతో జీవితంపై విరక్తి చెందిన ఈనెల 17న గురువారం నిద్రమాత్రలు మింగడంతో స్పృహ కోల్పోయాడన్నారు. చికిత్స కోసం ఆయనను ప్రొద్దుటూరులోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు చెప్పారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ప్రభుత్వ పథకాలను చేనేతలు సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న చేనేత సహాయసంఘాల అధికారి జయరామ్

**బద్వేలు :** ప్రభుత్వం చేనేతలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అనేక పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని, వాటిని చేనేతలు సద్వినియోగం చేసుకోవాలని జౌళి చేనేత సహాయసంఘాల అధికారి జయరామ్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎన్జీఓ హోంలో ప్రభుత్వ పథకాలపై చేనేతలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గతంలో రాయితీతో కూడిన రుణాలను అందించడం జరిగిందని, అందులో రుణమాఫీ కూడా చేసిందని ఆయన అన్నారు. ఇటీవల కాలంలో రుణాలు తీసుకున్న చేనేతలు రుణమాఫీకానీ వారు సత్వరమే బకాయిలను బ్యాంకుల్లో చెల్లించి తిరిగి రుణాలను పొందాలన్నారు. అలాగే చేనేత గుర్తింపుకార్డు కలిగినవారికి ముద్ర రుణాలను కూడా అందజేయడం జరుగుతుందని, మొదటి విడతగా రూ.50వేలు తీసుకొని చెల్లించిన వారికి రూ.5లక్షల మేర ముద్ర రుణాలను మంజూరు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. అలాగే ఎల్ఐసీలో ఇన్సూరెన్స్ చేయించుకున్న చేనేత కుటుంబాల వారి పిల్లలకు విద్యకు సంబంధించి ఉపకార వేతనాలను కూడా అందజేస్తామని ఆయన తెలిపారు. వెంకటసుబ్బయ్య, పుత్తా శ్రీరాములు, లక్ష్మీనరసయ్య, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం



వరలక్ష్మీ వ్రతం చేస్తున్న దృశ్యం

**మైదుకూరు రూరల్ :** స్థానిక కొత్త సాయిబాబా ఆలయంలో వరలక్ష్మీ వ్రతాన్ని ఆలయ నిర్వాహకులు, భక్తులు వైభవంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక కడప రోడ్డులోని కొత్త సాయిబాబా ఆలయంలో శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని వరలక్ష్మీ వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. అమ్మవారు వరలక్ష్మీదేవికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మైదుకూరు పట్టణం నుంచే కాకుండా పల్లెల నుంచి కూడా మహిళలు బారీగా తరలివచ్చారు. పూజ అనంతరం ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# గండిక్షేత్రానికి 30 బస్సుల ఏర్పాటు

ప్రొద్దుటూరు కల్చరల్:ప్రొద్దుటూరు డిపో నుంచి నల్లవ శనివారం పురస్కరించుకొని గండిక్షేత్రానికి ప్రత్యేకంగా 30 బస్సులు ఏర్పాటు చేసినట్లు డీఎం హరి తెలిపారు. ప్రతి 15 నిమిషాలకు ఒక బస్సును ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 6గంటల నుండి ఈసౌకర్యాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యర్రగుంట్ల నుండి వేంపల్లె వరకు రోడ్డు నిర్మాణం జరుగు తోందని ప్రయాణికులు ఆటో, టూ వీలర్‌లో వెళ్లడం ప్రమాదకరమని ఆర్టీసి బస్సుల్లో వెళ్లాలని డీఎం కోరారు.

## ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు వద్దు-జేవీవీ

ప్రొద్దుటూరు టౌన్: పర్యావరణ హాని కలి గించే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలను పక్క నబెట్టి మట్టి విగ్రహాలను పూజించాలని జే వీవీ పట్టణ కార్యదర్శి డాక్టర్ చక్రధర్ అ న్నా రు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వీవో పీవోపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీవోపీ విగ్రహాల తయారీలో ఆర్సినిక్, లెడ్ వంటి లోహాలు ఉపయోగించడం వల్ల పర్యావరణ కాలుష్యం, నీటి కాలుష్యం ఏర్పడుతుంద న్నారు. కలుషిత నీటితో చర్మవ్యాధులు, శ్వాస కోశ వ్యాధులు, కంటి సంబంధ వ్యాధులు వస్తాయన్నారు. పీవోపీ విగ్రహాల స్థానంలో మట్టి విగ్రహాలను పూ జించి పర్యావరణంను పరిరక్షించాలన్నారు. రచయిత జింకా సుబ్ర మణ్యం, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

## 'మంత్రి ఆది దళిత జాతికి క్షమాపణ చెప్పాలి'



ప్రొద్దుటూరు టౌన్: దళితుల ఓట్లతో గెలిచిన దళితులను కించప రిచే విధంగా మాట్లాడిన మంత్రి ఆది నారాయణరెడ్డి తన వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలని దళిత జాతికి క్షమాపణ చెప్పాలని మాలమహా నాడు జమ్మలమడుగు డివిజన్ అధ్య క్షుడు గోసా మనోహర్ పేర్కొన్నారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీలకు 10 సంవత్సరాల రిజర్వేషన్లు ఇచ్చి నా బాగుపడరు. వారు శుభ్రంగా ఉండరు. ఎస్సీలు వాసన వస్తారు అని మంత్రి ఆది నోటికొచ్చినట్లు మాట్లాడారన్నారు. ప్రపం చంలో 16 డిగ్రీలు చేసిన అంబేద్కర్ దేశ రాజ్యాంగాన్ని రచించి ప్రపంచ మేధావిగా ఐక్యరాజ్యసమితి తీర్మానం చేసిందని, ఆ అంబేద్కర్ మాజాతి బిడ్డ కాదా అన్నారు. ఈ దేశానికి దశ, దిశ చేసింది అంబేద్కర్ అని, ఎమ్మెల్యేలుగానీ, మంత్రులు కానీ పదవులు అనుభవిస్తున్నారంటే అది అంబేద్కర్ కల్పిం చిన రిజర్వేషన్ల పుణ్యమేనన్నారు. దళితులన్న మంత్రికి ఎందుకంత చిన్నచూపు అని ప్రశ్నిం చారు. ప్రొద్దుటూరు మండల ఇన్‌చార్జి శ్రీని వాసులు, వారాది ఓబన్న, ప్రవీణ్, సి.రాజా తదితరులు పాల్గొన్నారు.

## ఆప్టిట్యూడ్ ద్వారా నైపుణ్యం, ఉపాధి

ప్రొద్దుటూరు టౌన్: విద్యార్థులు ఇంజినీరిం గ్‌తోపాటు ఉపాధికి అవసరమైన ప్రతిభను పెంచుకోవడానికి అప్టిట్యూడ్ చాలా అవ సర మని అప్టిట్యూడ్ ట్రైనర్ ఎస్.హరిప్రసాద్ పేర్కొన్నారు. వాగ్దేవి ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం రీజనింగ్ అప్టిట్యూడ్‌పై అవగా హన సదస్సు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పరిపూర్ణమైన విజ్ఞానం, నైపుణ్యం సంపా దించేందుక రీజనింగ్ అప్టిట్యూడ్ తోడ్పడు తుందన్నారు. వాటిలోని మెలకువలను వివ రించారు. 20 శాతం క్లాస్‌రూంలో, 80 శాతం ప్రతిరోజు జరిగే లావాదేవాల ద్వారా పరిష్క రించగలమని పేర్కొన్నారు. కార్యక్రమంలో తిరుపాల్‌రెడ్డి, అధ్యాపకులు, హెచ్‌వోడీలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తపాలా ఉద్యోగుల సమ్మె న్యాయసమ్మతం

ప్రొద్దుటూరు అర్బన్: గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మె న్యాయమైనదని కేంద్ర ప్ర భుత్వం వెంటనే వారి డిమాండ్లు నెరవేర్చా లని మానవ హక్కుల వేదిక జిల్లా కన్వీనర్ జయశ్రీ డిమాండ్ చేశారు. శుక్రవారం డివి జన్ పోస్టల్ కార్యాలయం ఎదుట సమ్మె చే స్తున్న గ్రామీణ తపాలా ఉద్యోగులకు జయశ్రీ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా జయశ్రీ మాట్లాడుతూ మూడు గంటల పనికోసమని చెప్పి 8 గంటల విధులు నిర్వహించుకుంటూ తపాలా ఉద్యోగులతో వెట్టిచాకిరి చేయించడం తగదన్నారు. యేళ్ల తరబడి తపాలా శాఖను నమ్ముకొని పని చేస్తున్న డాక్ సేవక్స్‌కు 7వ వేతన సవరణ ప్రకారం సమాన పనికి సమాన వేతనం అందజేయాలన్నారు. సేవలు పెంచి జీతం మాత్రం తుక్కువ ఇవ్వడం ప్రభుత్వ సంస్థల దోపిడీకి దర్పనమన్నారు. సమ్మె విజయవంతం కావాలని ఆమె ఆశా భావం వ్యక్తం చేశారు. జీడీఎస్ నేత దేవ దాసు, నాగేంద్ర, అశోక్‌లు పాల్గొన్నారు.



గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మెకు మద్దతు తెలుపుతున్న మానవహక్కుల వేదిక జిల్లా కన్వీనర్ జయశ్రీ

# పండుగలను ప్రశాంతంగా జరుపుకోండి

● శాంతి సమావేశంలో డీఎస్పీ శ్రీనివాసులు



సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాసులు

ప్రొద్దుటూరు క్రైం :వినాయకచవితి, బక్రీద్ పండుగలను భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా జ రుపుకోవాలని హిందు, ముస్లిం మత పెద్దల కు, ప్రజలకు ప్రొద్దుటూరు డీఎస్పీ ఆర్ల శ్రీని వాసులు విన్నవించారు. ఈ పండుగ ది నాల్లో మతసామరస్యాన్ని పాటించాలని, వే రొకరి మనోభావాలను దెబ్బతియ్యవద్దం టూ విన్నవించారు. శుక్రవారం స్థానిక బు శెట్టి కల్యాణమండపంలో హిందు ముస్లిం మత పెద్దలతో, ప్రజలతో ప్రొద్దుటూరు పోలీసు వారు శాంతిసమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన డీఎస్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ ఈనెల 25న వినాయకచవితి, సెప్టెంబర్ 2న బక్రీద్ పండుగలు ఉన్నాయన్నారు. ఈ క్రమంలో పట్టణంలో వినాయకవిగ్రహాలను ఏర్పాటు చేసే కమిటీవారు, నిర్వాహకులు పోలీసుల సూచనలు పాటించి సహకరించాలన్నారు. వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసే ముందు నిర్వాహకులు తమ సమీపంలోని పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలన్నారు. ప్రజ లకు ఇబ్బంది లేకుండా, ట్రాఫిక్‌కు అంత కాయం కలుగకుండా విగ్రహాలను ప్రతిష్టిం చుకోవాలని సూచించారు. మసీదులకు, ము స్లిం ఏరియాల్లో వినాయక ప్రతిమలను నిల బెట్టేవారు, అక్కడి ప్రజలకు ఇబ్బంది లే కుండా చర్యలు తీసుకోవాలన్నారు. వినా యక విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల అను మతి తప్పనిసరి అని, అలాగే విద్యుత్తుశాఖ, మున్సిపల్ అధికారుల అనుమతి కూడా తీసుకోవాలన్నారు. వినాయక విగ్రహాల వద్ద పాటకచ్చేరి పెట్టదలచుకున్నవారు రాత్రి 10లోపు కార్యక్రమం ముగించాలన్నారు. నిమజ్జనం రోజున విగ్రహాల ఊరేగింపులో పటాసులు కాల్చవద్దని, మద్యం సేవించి ఊరేగింపులో పాల్గొనకూడదని ఈ సం దర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్ర మంలో టు టౌన్ ఎస్ఐ మధుమల్లేశ్వర్‌రెడ్డి, త్రీటౌన్ ఎస్ఐ నరసయ్య, ట్రాఫిక్ ఎస్ఐ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు శాంతియుత ర్యాలీ

ప్రొద్దుటూరు టౌన్: 'ఓ యువత మేలుకో - గమ్యాన్ని తెలుసుకో' నినాదంతో శనివారం ఉదయం శాంతియుత ర్యాలీ నిర్వహిస్తు న్నట్లు జీవనజ్యోతి విద్యాసంస్థల వ్యవస్థాప కుడు గురుదేవ్ రామిరెడ్డి తెలిపారు. ప్రెస్‌క్ల బ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలో రోజు రోజు కు ప్రమాదాలు పెరిగిపోతున్నాయని, సివిక్ సెన్స్ తగ్గిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నవయస్సులో బైక్ లు కొనివ్వడం వలన అనర్థాలకు దారితీస్తోందన్నారు.

## అక్రమ బోర్ల యజమానులకు నోటీసులు

● విద్యుత్తు శాఖ డీఈ విజయన్

ప్రొద్దుటూరు పుట్టపర్తి సర్కిల్: ప్రొద్దు టూరు సమీప పెన్నానది ప్రాంతంలో అక్ర మంగా ఏర్పాటు చేసుకున్న వ్యవసాయ బోర్ల యజమానులకు విద్యుత్తు సర్వీసుల తొలగిం పుపై నోటీసులు జారీ చేసినట్లు విద్యుత్తు శాఖ డిఇ విజయన్ శనివారం తెలిపారు. పెన్నానది పొరంబోకు ప్రాంతంలో సంబంధి శాఖల అనుమతులు లేకుండా అక్రమంగా ఏర్పాటు చేసుకున్న వ్యవసాయ బోర్లకు గతంలో విద్యుత్తు కనెక్షన్లు ఇవ్వడం జరిగింద న్నారు. వీటి వల్ల పెన్నానదిలో భూగర్భజ లాలు అడుగంటి తాగునీటి బోర్లు ఎండిపోవ డంతో జిల్లా అధికారుల ఆదేశాలతో అక్రమ బోర్ల విద్యుత్తు కనెక్షన్ల తొలగింపుకు నోటీ సులు ఇచ్చినట్లు తెలిపారు. సుమారు వంద దాకా ఇటువంటి విద్యుత్తు సర్వీసులున్నాయ న్నారు. ఎడిఇ, ఎఇల ద్వారా నోటీసులు పంపి నట్లు ఆయన తెలిపారు.

### సినిమా గైడ్
ప్రొద్దుటూరు

| | |
|---|---|
| సుధ : | లై |
| వెంకటేశ్వర : | జయ జానకి నాయక |
| బీవీఎస్: | గౌతమ్ నంద |
| ఆరవేటి: | నేనే రాజు నేనే మంత్రి |
| అర్చన : | లక్ష్మీకటాక్షం |
| చాంద్ : | అంధగాడు |
| సినీ హబ్: స్క్రీన్-1: | నేనే రాజు నేనే మంత్రి |
| స్క్రీన్ -2 : | జయ జానకి నాయక |
| స్క్రీన్ -3 : | ఫిదా |

### హలో.. ఆంధ్రజ్యోతి

● మీకు సమస్యలుంటే ఈ కింది నంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వగలరు.

- ప్రొద్దుటూరు - 9985411190
- పుట్టపర్తి సర్కిల్, - 9000885325
- క్రైం - 9490633105
- కల్చరల్ - 9966349431
- టౌన్ - 9866885470
- ప్రొద్దుటూరు అర్బన్ -8341751401
- రాజుపాళెం - 9642093626

## 'ఆ కరస్పాండెంట్‌పై చర్యలు తీసుకోవాలి'

ప్రొద్దుటూరు టౌన్:గీతాశ్రమంలోని శారదా జూనియర్ కళాశాల కరస్పాండెంట్ సురేష్ బాబురెడ్డి బాడుగలు చెల్లించకుండా తమ పైనే దౌర్జన్యం చేస్తున్నాడని ఆయనపై పోలీ సులు తగిన చర్యలు తీసుకోవాలని గీతా శ్రమం పీఠాధిపతి గంగాధరానందగిరిస్వామి అన్నారు. శుక్రవారం ఆశ్రమంలో నిర్వ హించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శారద జూనియర్ కళాశాల 2013 నుంచి ఇప్పటి వరకు రూ.10 లక్షలు బాడుగ చెల్లించాల్సి ఉందన్నారు. కరస్పాం డెంట్‌ను బాడుగ విషయంపై ఎన్నిసార్లు ప్రశ్నించినా స్పందించడంలేదన్నారు. బాడుగ విషయంపై అడగడానికి కమిటీ సభ్యులతో కలిసి శారదా కళాశాల వద్ద చర్చిస్తుండగా ఆ కళాశాల ప్రిన్సిపాల్‌పై మా రూముల వద్ద ఏం చేస్తున్నారని, తనపై దౌర్జన్యం చేశారని తెలిపారు. బాడుగ అడుగడానికి వచ్చామని చెప్పినా వినకుండా దుర్భాషలాడారన్నారు. ఆశ్రమ గదులను దౌర్జన్యంగా ఆక్రమించింది కాక బాడుగలు ఎగరగొట్టడానికి కరస్పాం డెంట్ ప్రయత్నిస్తున్నారని అన్నారు. బాడుగ దారులు సక్రమంగా బాడుగలు ఎగరగొట్టడా నికి కరస్పాండెంట్ ప్రయత్నిస్తున్నారని అన్నా రు. బాడుగదారులుసక్రమంగా బాడుగలు చెల్లించినప్పుడే ఆశ్రమ విద్యాసంస్థల సిబ్బం దికి సకాలంలో వేతనాలు చెల్లించగలమని, ఆశ్రమం అభివృద్ధి సాధిస్తుందన్నారు. శారద కళాశాల రూములకు ఆశ్రమం ద్వారానే మున్సిపల్ టాక్స్ చెల్లిస్తున్నామని తెలిపారు. బాడుగ చెల్లించని శారద కళాశాల కరస్పాం డెంట్‌పై పోలీసులు గట్టి చర్యలు తీసుకోవా లని కోరారు. ఆశ్రమం కమిటీ సభ్యుడు దస్త గిరి, మేనేజర్ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గీతాశ్రమం పీఠాధిపతి గంగాధరానందగిరిస్వామి

## 'అశోక్ రూపన్ వాలా' ఎవరికోసం

**కడప, వైవీయూ :** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ పరిశోధక విద్యార్థి వేముల రోహిత్ ఆత్మహత్యపై వేసిన అశోక్ రూపన్ వాలా కమిషన్ ఎవరి కోసం వేశారని కేంద్రప్రభుత్వాన్ని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బండిసూల దస్తగిరి ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోషులను రక్షించేందుకే కమిషన్ ఏర్పాటు చేశారని ఆరోపించారు. వేముల రోహిత్ దళితుడు కాదని నిరూపించేందుకే కమిషన్ ఏర్పాటు చేశారని, సాక్షాత్తు ఎస్సీ కమిషన్ రోహిత్ దళితుడు అని ప్రకటించిందన్నారు. అశోక్ రూపన్ వాలా కమిషన్ నిజాయితీతో కూడిన నివేదికను అందజేయాలని దస్తగిరి కోరారు.

## రేపు న్యాయ అవగాహన కార్యక్రమం

**కడప, అర్బన్ :** పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ప్రజలకు చట్టాలు, న్యాయం, హక్కులపై అవగాహన కార్యక్రమం స్థానిక చాన్ ఫీరాగుంబజ్ ఆవరణలో ఆదివారం ఉదయం 10 గంటలకు నుండి 1 గంట వరకు జరుగుతుందని ఫ్రంట్ జిల్లా అధ్యక్షురాలు మౌలానాషేక్ మహమ్మద్ జాకీర్ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి అడ్వకేటు మౌలాలిబాష, అల్లబకాష్, హుస్సేన్ పీరా హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని న్యాయం, చట్టాలు, హక్కులు గురించి సంపూర్ణంగా విని విజయవంతం చేయాలని కోరారు.

# అభివృద్ధికి దూరం..క్రిష్ణాపురం

### మురుగు మధ్యనే సహజీవనం ● దోమలు, జ్వరాలతో సతమతం


చెరువును తలపిస్తున్న గ్రామంలోని ఓ వీధి

**కడప, రవీంద్రనగర్ :** కడప నగరం శివారు ప్రాంతం క్రిష్ణాపురంలో అభివృద్ధి శూన్యం. మురుగు మధ్యనే జీవనం చేస్తూ దోమలు జ్వరాలతో సతమతమవుతున్నారు. అధికారులు, పాలకుల నోట కొన్నేళ్ళుగా కాలనీలో అభివృద్ధి అన్న పదమే విన్పించకుండా పోయింది. నగరంలో అధ్వానంగా ఉన్న కాలనీ ఏదంటే క్రిష్ణాపురమే అని చెప్పవచ్చు. రోడ్లలో నిలిచిన మురుగు నీరు సముద్రాన్ని తలపిస్తోంది. కాలనీలో కాలువలు లేవు, వర్షం నీరంతా రోడ్లల్లోనే నిల్వ ఉండటం తో తీవ్రమైన ఆందోళన చెందుతున్నారు. ఇక్కడ అంగన్ వాడీ కేంద్రం గవర్నమెంట్ స్కూల్, గుడి ఉన్నా దగ్గర నీరు సముద్రంలా ఉండటం వలన చిన్నపిల్లలు ఈ మురికి నీటిలోనే నడుచుకుంటూ స్కూల్‌కు వెళుతున్నారు. ఇక్కడ రోడ్లు, కాలువలకు 10 లక్షల రూపాయలు ప్రజా ప్రతినిధులు ఇచ్చినా రోడ్లు కాలువలు సరిగా వేయలేదు. ఏ వీధి చూసినా మురుగు నీరే కనిపిస్తుంది. కడప నగరం క్రిష్ణాపురం సుమారు 500 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. క్రిష్ణాపురం ఏర్పడి సుమారు 40 సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఎలాంటి మౌలిక సదుపాయాలు లేవు. ఇక్కడ తాండవ మాడుతున్న ప్రధాన సమస్య మురుగు కాలువలు. నీరంతా రోడ్లపైన ఉండడం వలన దోమలకు నిలయంగా మారడంతో కాలనీ వాసులు విషజ్వరాలతో బాధపడుతున్నారు. వెంటనే అధికారులు ఈ సమస్యలను పట్టించుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు.

**మురుగు మధ్యలో జీవనం...**



కాలనీలో రోడ్లపైన ఈ అంగన్ వాడీ కేంద్రం దగ్గర మురుగు నీరు ఉండటం వలన తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నాం. చిన్న పిల్లలు స్కూల్‌కు రావాలంటే ఈ మురుగు నీరులోనే నడుచుకుంటూ రావాలి. దీని వల్ల తీవ్రమైన అనారోగ్యాలకు గురి అవుతున్నారు. అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయింది. వెంటనే కాలనీ మురుగు కాలువలు నిర్మించాలి.

**● నీలరాణి, అంగన్‌వాడీ టీచర్**

**కాలువలు వేస్తామన్నారు వేయలేదు**



మురుగు కాలువలు, రోడ్లు వేస్తామన్నారు, వేయలేదు. కాలువలు లేక రోడ్లపైకి నీరు వస్తుంది. వర్షం వస్తే తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నాం. రోడ్లు, కాలువలు వేయాలని కోరుకుంటున్నాం.

**● మరియమ్మ, స్థానికురాలు**

**దోమలు విపరీతం...**



ఈ మురుగు నీరు వలన దోమలు విపరీతంగా ఇళ్ళలోకి వస్తున్నాయి. ఇళ్ళ దగ్గర మురుగు నీరు ఉండట వలన చిన్న పిల్లలకు, పెద్దలకు అనేక విషజ్వరాలు వస్తున్నాయి.

**● కొండయ్య స్థానికుడు**


రొచ్చు..రొచ్చుగా ఉన్న వీధి

## 'నంద్యాలలో టీడీపీ వెంటే మైనార్టీలు'

**కడప, అర్బన్ :** నంద్యాల ఉప ఎన్నికల్లో మైనార్టీలంతా టీడీపీ వెంట వున్నారని భూమాబ్రహ్మానందరెడ్డి అఖండ విజయంతో గెలుస్తారని టీడీపీ మైనార్టీ సెల్ నగర అధ్యక్షులు షేక్ నిజామ్ అన్నారు. దేవునికడప రోడ్డులోని టీడీపీ మైనార్టీ సెల్ నగర కార్యాలయంలో శుక్రవారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీడీపీ హయాంలోనే మైనార్టీలఅభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఖాజాబిలాల్, మహబూబ్‌పీర్, మైనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మైనార్టీ సెల్ నగర అధ్యక్షుడు నిజామ్

## అదనపు బస్సులతో ఆర్టీసీకి ఆదాయం రూ. 25 లక్షలు

**కడప, అర్బన్ :** ఈ నెల 11వ తేది నుంచి 15వ తేది వరకు వచ్చిన వరుస సెలవుల కారణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ కడప రీజియన్ దూర ప్రాంతాలకు అదనంగా బస్సులు నడిపినందుకు రూ. 25 లక్షలు ఆదాయం వచ్చిందని ఏపీఎస్ ఆర్టీసీ కడప రీజియన్ డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ ఆర్ఆర్ కిశోర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## శివాలయంలో పూజలు

**పోరుమామిళ్ల :** పట్టణంలోని బ్రాహ్మణవీధిలో ఉన్న శివాలయంలో సీఐ పద్మనాభన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణ మాసం చివరి శుక్రవారం కావడంతో ఆయన శివాలయంలో పూజలు చేశారు.

## 7వ వేతన జీడీఎస్ కమిటీ రిపోర్టును వెంటనే అమలు చేయాలి

**కడప, అర్బన్ :** 7వ వేతన జీడీఎస్ కమిటీ రిపోర్టును వెంటనే అమలు చేయాలని ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ కడప డివిజన్ అధ్యక్షుడు వీవీ సుదర్శన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఏఐజీడీఎస్ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా చేస్తున్న నిరవధిక సమ్మె శుక్రవారం మూడోరోజుకు చేరుకుంది. కడప ప్రధాన పోస్టాఫీసు వద్ద నిర్వహిస్తున్న సమ్మెను ప్రారంభించి ఆయన మాట్లాడుతూ జీడీఎస్‌లకు శ్రమకుతగ్గ వేత నం ఇవ్వకపోవడం దారుణమన్నారు. ఈ సమ్మెలో కడప డివిజన్ యూనియన్ నాయకులు, సభ్యులు కొండయ్య, బషీర్, భానుప్రకాష్, ప్రతాప్, పీవీ సుబ్బయ్య, తిరుపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమ్మె నిర్వహిస్తున్న జీడీఎస్ యూనియన్ నాయకులు

## 'నాపై ఆరోపణలు అవాస్తవం'

**కడప, ఎర్రముక్కపల్లె :** లక్ష్మీవెంకటేశ్వర రజక సంఘం సభ్యులలో ఎవరినీ తాను ఎటువంటి మోసాలకు గురిచేయలేదని, తనపై వచ్చిన ఆరోపణలన్నీ అవాస్తవం, నిరాధారమని సంఘం సభ్యురాలు పాలెం శ్రీదేవి పేర్కొన్నారు. సంఘానికి రూ.15లక్షలు రుణం మంజూరైతే సభ్యులకు తెలీకుండా డ్రా చేసినట్లు కొందరు పని గట్టుకొని తనపై ఫిర్యాదు చేశారని ఆరోపించారు. అయితే స్టేట్ బ్యాంకు ద్వారా వచ్చిన బ్యాలెన్స్ స్టేట్‌మెంట్‌ను పరిశీలిస్తే ఒక్క పైసా కూడా డ్రా చేయనట్లు స్పష్టమవుతున్నదని, కలెక్టర్ స్పందించి తనపై ఆరోపణలు చేసిన సంఘం సభ్యులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.

## వైవీయూ భూములను త్వరగా సర్వే పూర్తి చేయాలి

**కడప, వైవీయూ :** యోగివేమన విశ్వవిద్యాలయం పరిధిలో కబ్జాకు గురైన భూములను రెవెన్యూ అధికారులు త్వరగా సర్వే చేసి వైవీయూకు అప్పజెప్పాలని ఆర్ఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ నాగార్జున ఒక ప్రకటనలో తెలిపారు.

## 43వ రోజుకు చేరుకున్న ఉక్కు దీక్షలు

**కడప, రవీంద్రనగర్ :** ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేస్తామని అప్పటి ప్రభుత్వాలు చెప్పడం ఇప్పుడు అధికారంలో వున్న ప్రభుత్వం మద్ధతు ప్రకటించిందని మరి ఉక్కు పరిశ్రమ ఏదీ అని రాయలసీమ ఎస్సీ, ఎస్టీ మానవ హక్కుల కన్వీనర్ జేవీ రమణ అభిప్రాయపడ్డారు. ఆర్‌సీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉక్కు పోరాట దీక్షలు 43వ రోజు శుక్రవారం పాల్గొన్న వారికి పూలమాలలు వేసి మాట్లాడారు.దీక్షలో ప్రతాప్‌రెడ్డి, సుబ్బారెడ్డి, కొండారెడ్డి, శశిధర్‌రెడ్డి, నాగేశ్వర, వెంకటసుబ్బమ్మ, కొండారెడ్డి, రైతులుపాల్గొన్నారు.


దీక్షల్లో పాల్గొన్న రైతులకు పూలమాల వేస్తున్న జేవీ రమణ

### సినిమా గైడ్

**కడప సినిమాలు**

| | |
|---|---|
| మురళి | : జయజానకి నాయక |
| రవి | :నేనే రాజు నేనే మంత్రి |
| సుధ | : ఫిదా |
| ప్రతాప్ | : జయజానకి నాయక |
| అమీర్ | : టాయలెట్ ఎక్ ప్రేమ్‌కథ |
| రమేష్ | : నేనే రాజు నేనే మంత్రి |
| తాహర్ | : లిప్‌స్టిక్ అండర్‌మై బుర్కా |
| అప్సర | : లై |
| రాజా | : లై |
| ఎస్ఆర్ | : లై |

## సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు

**లక్కిరెడ్డిపల్లె:** రైతు సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఆర్ఐ కృపావతి పేర్కొన్నారు. శుక్రవారం కస్తూరాజుగారిపల్లెలో రైతు సేవలో రెవెన్యూశాఖ గ్రామసభ నిర్వహించారు. ఈ సదస్సులో 30మంది రైతులు పట్టాదారు పాసుపుస్తకాలపై వచ్చిన సమస్యలను పరిష్కరించామని తెలిపారు. ఆన్‌లైన్ పెండింగ్‌లో ఉన్నవి తమ దృష్టికి తీసుకురావాలని ఆమె తెలిపారు. కార్యక్రమంలో వీఆర్వో, వీఆర్ఏలు పాల్గొన్నారు.

# 'ఇంటింటికి టీడీపీ'కి సిద్ధంగా ఉండాలి

- నాయకత్వ శిక్షణా శిబిరానికి తప్పనిసరిగా వెళ్లాలి
- నియోజకవర్గ స్థాయి సమన్వయ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రమేష్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న రమేష్‌రెడ్డి, హాజరైన టీడీపీ నేతలు

**రాయచోటిటౌన్:** సెప్టెంబర్ 1వ తేదీ నుంచి 60 రోజుల పాటు జరగనున్న ఇంటింటికి టీడీపీ కార్యక్రమానికి మండల కమిటీలు, గ్రామ కమిటీలు సిద్ధంగా ఉండాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల, గ్రామ కమిటీల నుంచి ప్రతి ఒక్కరూ నాయకత్వ శిక్షణా శిబిరానికి తప్పనిసరిగా వెళ్లాలన్నారు. అలాగే ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టనున్న ఇంటింటికి టీడీపీ కార్యక్రమానికి సర్వం సిద్ధం చేయాలన్నారు. గత సమావేశంలో తీర్మానించిన తీర్మానాలను వెంటనే ఆమోదించాలని తీర్మానించారు. పట్టణంలో దోమల బెడద అధికంగా ఉందని, ప్రజలు సీజనల్ వ్యాధుల భారిన పడి ఇబ్బంది పడుతున్నారని, మున్సిపల్ సిబ్బంది తగు చర్యలు చేపట్టాలని తీర్మానించారు. అలాగే రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా పట్టణంలో ప్రజల విజ్ఞప్తి మేరకు రోడ్డు వంద అడుగుల విస్తరణ చేపట్టాలని తీర్మానించారు. ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతోందని, వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత గ్రామ కమిటీలపై ఉందన్నారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి జగన్‌మోహన్‌రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్‌లు గాజుల ఖాదర్‌బాషా, మద్దిరేవుల రమేష్‌రెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి, జెడ్పీటీసీ సరోజమ్మ, సంబేపల్లె, రామాపురం, లక్కిరెడ్డిపల్లె మండలాల టీడీపీ అధ్యక్షులు చిన్నరెడ్డెయ్య యాదవ్, యర్రబోలు శేఖర్, జయరాం, టీడీపీ జిల్లా కోశాదికారి సుబ్బయ్యనాయుడు, మాజీ ఎంపీపీలు ఉమాపతిరెడ్డి, వెంకటనారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాలాడి ప్రభాకర్‌రెడ్డి, కడప టీడీపీ కార్యాలయ కార్యదర్శి వెంకటశివారెడ్డి, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అంజద్‌అలీఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## సాక్షరభారత్ కేంద్రాలు తెరవకపోతే కఠిన చర్యలు


మాట్లాడుతున్న ఎంపీడీవో రవికుమార్‌రెడ్డి

**లక్కిరెడ్డిపల్లె:** మండలంలోని సాక్షరభారత్ కేంద్రాలను తెరవకపోతే గ్రామ కోఆర్డినేటర్లపై కఠిన చర్యలు తప్పవని ఎంపీడీవో రవికుమార్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఎంపీడీవో సభాభవనంలో సాక్షరభారత్ కోఆర్డినేటర్లు, పంచాయతీ సెక్రటరీలకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలని, గ్రామీణులలో నిరక్ష్యరాస్యతను నిర్మూలించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని తెలిపారు. అలాగే పంచాయతీ సెక్రటరీలు గ్రామాల్లో పర్యటించి పారిశుధ్యంపై, తాగునీటి సమస్యలపై ఆరా తీయాలన్నారు. అలాగే అక్రమ కుళాయి కనెక్షన్లపై దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ ప్రతాప్‌రెడ్డి, పంచాయతీ సెక్రటరీలు, గ్రామ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులను సక్రమంగా పంపిణీ చేయాలి

**సంబేపల్లె:** నిరుపేద ప్రజలకు ప్రభుత్వం అందించే నిత్యావసర సరుకులను సక్రమంగా అందించాలని తహసీల్దార్ చంద్రమ్మ తెలిపారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో డీలర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొలతల్లో ఎటువంటి తేడా లేకుండా సరుకులను ప్రజలకు అందించాలన్నారు. అక్రమాలకు పాల్పడినా, ప్రజల నుంచి ఫిర్యాదు వచ్చినా తక్షణం చర్యలు తీసుకుంటామన్నారు. కాగా సర్వర్లు కొన్ని ప్రాంతాల్లో సక్రమంగా పనిచేయకపోవడంతో పంపిణీ ప్రక్రియ ఆలస్యమవుతున్నట్లు డీలర్లు తెలిపారు. సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తహసీల్దార్ పేర్కొన్నారు. కార్యక్రమంలో డీటీ ఉస్మాన్‌సాబ్, వీఆర్‌వోలు పాల్గొన్నారు.

# సమస్యలపై అవగాహన కల్పించేందుకే 'పల్లెనిద్ర'


పల్లెనిద్ర కార్యక్రమంలో మాట్లాడుతున్న సీడీపీఓ వసంతబాయి

**చిన్నమండెం:** గర్భిణులు, బాలింతలు, కిశోరబాలికలు, మహిళల సమస్యలపై అవగాహన పెంచడానికి పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టామని రాయచోటి ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ వసంతబాయి పేర్కొన్నారు. చిన్నమండెం సీ.మాలపల్లె అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం రాత్రి మొదటిసారిగా పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టారు. కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులను స్ఫూర్తిగా తీసుకొని ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. పగటి వేళల్లో కేంద్రాలకు వచ్చి తనిఖీలు చేసి వెళుతుంటామని, అయితే అందరూ పనులపై ఉండటం వలన మనకు అందుబాటులో ఉండరన్నారు. రాత్రి వేళల్లో అయితే అందరూ ఉంటారని, వారి సమస్యలు తెలుసుకొనే అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా కిశోర బాలికలకు బాల్యవివాహాలు, శారీరక శుభ్రత, యుక్తవయస్సులో కలిగే ఉద్రేకాలు తదిరత అంశాలపై అవగాహన కల్పించారు. గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రతలు, పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. బాలింతలకు, పిల్లలకు పౌష్టిక ఆహారం అందుతున్నదా లేదా, కేంద్రాల పనితీరు తరదితర అంశాలపై ప్రజలను అడిగి తెలుసుకుంటున్నామన్నారు. ఇకపై ప్రతి నెలా ఒక కేంద్రంలో పల్లెనిద్ర చేపడతామన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు అన్నపూర్ణ, వనజ, కార్యకర్తలు మేరీ, సిద్దమ్మ రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## రజకులను షెడ్యూలు కులాల జాబితాలో చేర్చాలి

**రాయచోటిటౌన్:** అత్యంత వెనుకబడిన రజకులను ప్రభుత్వం షెడ్యూలు కులాల జాబితాలో చేర్చాలని రజక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రమేష్‌బాబు, శ్రీనివాసులు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక డైట్ కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ 17 రాష్ట్రాల్లో రజకులను షెడ్యూలు కులాలుగా గుర్తించారని, దీంతో ఆ రాష్ట్రాల్లో రజకులు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందారని తెలిపారు. అయితే ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం 30 లక్షల మంది రజకులు బీసీలుగానే మిగిలిపోయారని, వారిని వెంటనే ఎస్సీ కులాల జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. అలాగే ధోబీఘాట్లు ఏర్పాటు చేసి నీటి వసతి కల్పించాలన్నారు. రజకులకు సంబంధించిన ధోబీ పోస్టులు అవుట్‌సోర్సింగ్ పద్ధతిన రజకులకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో జీవనం గడపలేని రజకులకు రేషన్‌కార్డులు, ఇంటి స్థలాలు, రెండు ఎకరాల భూమిని వెంటనే మంజూరు చేయాలన్నారు.

## మహబూబ్‌బాషా కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం-రమేష్‌రెడ్డి

**రాయచోటిటౌన్:** ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన 6వ వార్డు టీడీపీ అధ్యక్షుడు జాఫర్ తండ్రి మహబూబ్‌బాషా కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మహబూబ్‌బాషా ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన మృతికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ఆయన అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. అలాగే ప్రభుత్వం నుంచి వారి కుటుంబానికి అన్ని రకాల సదుపాయాలు అందేలా చూస్తామన్నారు. ఈయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ గాజుల ఖాదర్‌బాషా, టీడీపీ మండల అధ్యక్షుడు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి, మాధవరం రమణారెడ్డి, ఫయాజ్, నసీబ్‌జాన్, చాన్‌బాషా తదితరులు ఉన్నారు.


మహబూబ్‌బాషా కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న రమేష్‌రెడ్డి

## భూములకు ఆధార్ అనుసంధానం చేసుకోవాలి

**గాలివీడు:** రైతులు తమ భూములకు సంబంధించిన ఐబీ ఖాతాను ఖచ్చితంగా ఆధార్ అనుసంధానం చేసుకోవాలని తహసీల్దార్ భవానీ సూచించారు. శుక్రవారం కొర్లకుంట ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో రైతు సేవలో రెవెన్యూశాఖ గ్రామ సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్వే నెంబరు వారిగా ఆన్‌లైన్‌లో మార్పులు, చేర్పులు చేయడం జరుగుతోందని, దీంతో రైతులు సరైన ఆధారాలతో మీసేవలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ వినీత్‌కుమార్‌రెడ్డి, సర్వేయర్ బాలాజీ, వీఆర్వో క్రిష్ణ, ఎంపీటీసీ ఈశ్వరమ్మ, సర్పంచ్ ప్రసాద్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## తాగునీటి కోసం మహిళల వినతి

**గాలివీడు:** మండలంలోని గోరాన్‌చెరువు గ్రామ పంచాయతీ రాయలసీమ పాఠశాల పరిసర ప్రాంతంలో ఉన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని మహిళలు మూకుమ్మడిగా శుక్రవారం ఈవోపీఆర్‌డీ సురేష్‌కు విజ్ఞప్తి చేశారు. గత పది రోజులుగా గేటు నుచి రాయలసీమ పాఠశాల, ఆవులశెట్టివారిపల్లె పరిసర ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి నెలకొందని ఈవోపీఆర్‌డీ దృష్టికి తీసుకొచ్చారు. తాగునీటి కోసం తాము పడరాని పాట్లు పడుతున్నామని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన ఈవోపీఆర్‌డీ వారం రోజులలోపు గాలివీడు వాటర్ స్కీం నుంచి పైపులైను ఏర్పాటు చేసి తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకొంటామని హామీ ఇవ్వడంతో మహిళలు వెనుతిరిగారు.

## నేడు దుర్గా మాతాజీ ఆరాధనోత్సవం

**రామాపురం:** మండలంలోని నీలకంట్రావుపేట దర్బారు ఆశ్రమంలో ఉన్న దర్బారు సాయి నగరులో కొలువైన దర్గా మాతాజీ 13వ ఆరాధనోత్సవాలు శనివారం నిర్వహిస్తున్నట్లు దర్గా మాతాజీ భక్తులు తెలిపారు. శుక్రవారం గణపతి పూజ, కలశపూజలతో ఆరాధనోత్సవాలను వేదపండితులు ప్రారంభించారు. శనివారం అభిషేకాలు, పూజలు, హోమాలతో పాటు పూర్ణాహుతి, మాతాజీ పల్లకీసేవ ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. అలాగే నెల్లూరు జిల్లాకు చెందిన భజన బృందం భజనలు, ఉట్టి కొట్టడం వంటి కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో మెడిసిన్, ఇంజనీరింగ్ చదివే విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు.

## నేడు ఆంజనేయస్వామికి ఆకుపూజలు

**రామాపురం:** శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా చివరి శనివారం మండలంలోని చిట్లూరులో జాతీయ రహదారి పక్కన ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో ఆకుపూజ, అభిషేకాలు, అన్నసంతర్పణ, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని భక్తులు తెలిపారు. అలాగే సుద్దమళ్ల పంచాయతీ ఓబుల్‌రెడ్డిగారిపల్లెలో కొలువైన అభయహస్త ఆంజనేయస్వామి ఆలయంలో కూడా విశేష పూజలు, అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చిట్లూరులో ఆంజనేయస్వామి ఆలయంలో శ్రీపోతులూరి వీరబ్రహ్మంగారి జీవిత చరిత్ర హరికథా కాలక్షేపం జరుగుతుందన్నారు.

## హరినామ సంకీర్తనే అన్నింటికి మూలం

**గాలివీడు:** ప్రస్తుత సమాజంలో శ్రీహరి నామ సంకీర్తనే అన్ని సమస్యలకు పరిష్కారమని సమరసత సేవా ఫౌండేషన్ మండల ధర్మ ప్రచారక్ బెల్లాల రవీంద్రారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం టీటీడీ ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో హరినామ సంకీర్తనలు, హరికథ కాలక్షేపాలు, అన్నమయ్య భక్తి కీర్తనలు చేశారు. ప్రజలను సనాతన మార్గంలో నడిపించడానికి టీటీడీ, సమరత సేవా ఫౌండేషన్ సంయుక్తంగా సంకీర్తన కార్యక్రమాలు చేపట్టారు. ప్యారంపల్లె గ్రామం పెడకంటి కొత్తపల్లె, గరుగుపల్లె గ్రామం దళితవాడ, పూజలవాండ్లపల్లె, వెలిగల్లు దళితవాడలో ఈ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో అన్నమయ్య భజన మండలి బృందం, మండల భజన మండల గురువులు రామాంజులు, కేవీ రమణ, సమరసత సభ్యులు ఈశ్వర్‌రెడ్డి, శివారెడ్డి, సుజాత, శేఖర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పని రికార్డులను అనుసరించి చేయించాలి

**అట్లూరు :** జాతీయ ఉపాధిహామీక పథకం కింద చేస్తున్న ప్రతి పని రికార్డు పరంగా చేయించాలని రాజంపేట క్లస్టర్ ఏపీడీ క్రిష్ణయ్య పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఉపాధి కార్యాలయంలో టెక్నికల్ అసిస్టెంట్లకు, కంప్యూటర్ ఆపరేటర్లకు రికార్డుల అవగాహనపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి పనులను టెక్నికల్ అసిస్టెంట్లు రికార్డుల పరంగా చేయించాలన్నారు. మండలంలో కూలీల సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలన్నారు. టెక్నికల్ అసిస్టెంట్లు ప్రవీX , ప్రసాద్, రాధాక్రిష్ణారెడ్డి, మాధవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ భూముల్లో దర్జాగా రియల్ ఎస్టేట్ వ్యాపారం

**● రెవెన్యూ ఆదాయానికి గండికొడుతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు ● భూములు కన్వర్షనX చేయకుండానే ప్లాట్ల విభజన**

**పోరుమామిళ్ల :** వ్యవసాయ భూములను రెవెన్యూ అనుమతులు, రీజనల్ టౌనX ప్లానింగ్ అధికారుల అనుమతులు లేకుండానే లేఔట్లు వేసి, ప్లాట్లు విభజించి దర్జాగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నా రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారు. దీంతో రెవెన్యూ ఆదాయానికి గండిపడుతుంది. అంతేగాక రోడ్లకు నిబంధనల మేరకు కేటాయించాల్సిన స్థలం కేటాయించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. సంబంధిత అధికారులు తమ జోలికి రాకపోవడంతో తక్కువ ధరకే వ్యవసాయ భూములను కొనుగోలు చేసి, లేఔట్లు వేసి దర్జాగా వ్యాపారం చేస్తున్నారు కొందరు రియలెస్టేట్ వ్యాపారులు. పోరుమామిళ్ల, రంగసముద్రం పంచాయతీల్లో గత కొన్నేళ్లుగా ఈతంతు కొనసాగుతోంది. అసలు విషయానికి వస్తే ఇటీవల రియల్ ఎస్టేట్ వ్యాపారం మళ్లీ విస్తరిస్తూ ఉంది. అమరావతి రాజధానికి పోరుమామిళ్ల ప్రధాన రహదారి కావడంతో చుట్టుపక్కల గ్రామాల్లోని వారు తమ పిల్లల విద్యకోసం, వ్యాపారాల కోసం పోరుమామిళ్ల, రంగసముద్రం పంచాయతీల్లో స్థలాలు కొనుగోలు చేస్తున్నారు. ఇది అవకాశంగా తీసుకున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు రియల్ ఎస్టేట్ వ్యాపారం కొనసాగిస్తున్నారు. పోరుమామిళ్ల, రంగసముద్రం పంచాయతీలు బాగా అభివృద్ధి చెందుతాయని, ఒకవేళ నాయకులు జోక్యం చేసుకుంటే మున్సిపాలిటీ అయ్యే అవకాశాలు ఉన్నాయని భావించి కొందరు సిండికేట్‌గా రియలెస్టేట్ వ్యాపారం నిర్వహిస్తున్నా రు. వ్యవసాయభూముల్లో లేఔట్లు వేసి రియలెస్టేట్ వ్యాపారం చేస్తున్నవారు ముందుగా రెవిన్యూశాఖకు ఆ భూమి విలువనుబట్టి ట్యాక్స్ చెల్లించి కమర్షియల్ భూములుగా మార్చుకోవాలి. లేఔట్లు కనీసం 30 అడుగుల వెడల్పుతో రోడ్లు వేయాలి. అందులో పంచాయతీ అభివృద్ధికి 10సెంట్ల స్థలం కేటాయించాలి. వీటన్నింటికి డివిజనX స్థాయిలో అనుమతులు పొందాలి, తరువాత పంచాయతీలో లేఔట్‌ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. అప్పుడే లేఔట్‌కు సంపూర్ణ సాధికారిత లభిస్తోంది. తరువాత ప్లాట్లు కొనుగోలు చేసేవారికి, గృహాలు నిర్మించుకునేవారికి ప్రభుత్వ కార్యాలయాల్లో ఇబ్బందులు ఉండవు. కానీ రియలెస్టేట్ వ్యాపారులు నిబంధనలకు పాతర వేస్తున్నారు.

కన్వర్షనX లేకుండానే వ్యవసాయ భూముల్లో ప్లాట్లువేసి రిజిస్ట్రేషనX చేస్తున్నారు. కొన్ని లేఔట్లలో 12 లేదా 15 అడుగుల వెడల్పుతో మాత్రమే రోడ్లకు స్థలం కేటాయిస్తున్నారు. దీనివల్ల భవిష్యత్తులో గృహాలు నిర్మించుకునే వారికి డ్రైనేజీ కాలువల ఏర్పాటుకు, వాహనాల రాకపోకలకు కేటాయించిన స్థలం సరిపోవడం లేదు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు లాభాలను చూస్తున్నారు తప్ప, తమ వద్ద ప్లాట్లను కొనుగోలు చేసిన వారి సౌకర్యాలను విస్మరిస్తున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు అనుమతులు లేని లేఔట్లపై చర్యలు తీసుకుంటే రెవెన్యూశాఖకు ట్యాక్స్ రూపంలో ఆదాయ వనరులు వచ్చే అవకాశాలు ఉన్నాయి.



కమ్మవారిపల్లె సమీపంలో వేసిన లేఔట్



ఆదియాంధ్రపాలెంకు వెళ్లే దారిలో రోడ్డుకు తక్కువ స్థలం కేటాయించిన వెంచర్

## బదిలీ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



బదిలీపైవెళుతున్న ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

**గోపవరం :** మండలంలోని కాలువపల్లె జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తూ బదిలీపై వెళుతున్న 8మంది ఉపాధ్యాయులకు ఆ పాఠశాల ఉపాధ్యాయ బృందం, అభివృద్ధి కమిటీ సభ్యులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి చిన్నయ్య మాట్లాడుతూ మండలంలో కాలువపల్లె జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలకు ఒక ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఈపా ఠశాల నుంచి ప్రతి సంవత్సరం మంచి ఫలితాలు ఆధించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. పాఠశాల అభివృద్ధికి బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని వారు కొనియాడారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరజయలక్ష్మి మాట్లాడుతూ బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులు పాఠశాల అభివృద్ధికి, పిల్లల విద్యాభివృద్ధికి ఎనలేని కృషిచేసి ఉత్తమ ఫలితాలు సాధించారన్నారు. బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు వెంకటలక్షుమ్మ, శివకుమా ర్, నరసింహారెడ్డి, శ్రీలత, బి.శివకుమార్, ఇమామ్, ఇంతియాజ్, బాలయ్య, భారతిలు వివిధ పాఠశాలలకు బదిలీపై వెళుతున్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యాకమిటీ సభ్యులు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## కార్మిక చట్టాలను కాలరాస్తున్న ప్రభుత్వాలు

**బద్వేలు :** పారిశుధ్య కార్మికుల కడుపుకొట్టే జీవో నెంబర్ 279ని రద్దుచేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియనX డిమాండ్ చేసింది. శుక్రవారం ఏపీభవనX లో జరిగిన ఒక కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సుబ్బరాయుడు మాట్లాడుతూ ప్రభుత్వాలు కార్మిక చట్టాలను కాలరాస్తున్నాయన్నారు. 279 జీవోను రద్దుచేసి వేతనాలను పెంచుతూ ప్రభుత్వం 151 జీవోను విడుదల చేస్తే అది ఇంత వరకు అమలు కాలేదన్నారు. ఈఎస్ఐని వెంటనే అమలు చేయాలన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసి నాయకులు మహబూబ్ బాష, దేవసహాయం, సిద్దయ్య, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో పూజలు

**పోరుమామిళ్ల :** పట్టణంలోని బ్రాహ్మణవీధిలో ఉన్న శివాలయంలో సీఐ పద్మనాభనX ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణ మాసం చివరి శుక్రవారం కావడంతో ఆయన శివాలయంలో పూజలు చేశారు. అనంతరం ఆలయ గౌరవాధ్యక్షుడు తులసి సుధాకర్, ఉపసర్పంచX రాళ్లపల్లె నరసింహులు సీఐని సన్మానించారు.

## ముగిసిన అక్కెంగుండ్ల భూముల పరిశీలన

**కాశినాయన :** ఇటీవల వివాదాస్పదంగా మారిన కాశినాయన మండలంలోని అక్కెంగుండ్ల భూముల విచారణ కార్యక్రమం ముగిసిందని మండల తహసీల్దార్ రాజేష్ ఉదయసంతోష్ తెలిపారు. 2వ రోజు క్షేత్రపరిశీలనతో పాటు తహసీల్దార్ కార్యాలయంలో సంబంధిత భూముల రికార్డుల పరిశీలన కూడా కొనసాగిందన్నారు. మొత్తం 6 రెవెన్యూ బృందాలు తమకు కేటాయించిన సర్వే నెంబర్లలో సంబంధిత రైతుల నుంచి పూర్తి వివరాలను సేకరించారని, ఇంకా ఎవరైనా తమ భూములకు సంబంధించిన వివరాలు ఇవ్వనివారు ఉంటే త్వరగా ఒకటి, రెండు రోజుల్లో నర్సాపురం తహసీల్దార్ కార్యాలయంలో అందజేయవచ్చన్నారు. అనంతరం పూర్తి వివరాలతో ఆయా రెవెన్యూ బృందాల నివేదికలను తయారు చేసి ఆర్డీఓకు సమర్పించడం జరుగుతుందన్నారు.



అక్కెంగుండ్ల భూముల రికార్డులను పరిశీలిస్తున్న రెవెన్యూ బృందం

## వరిలో నూతన యాజమాన్య పద్ధతులు పాటించండి



వరినారు కొనలు తుంచే విధానాన్ని వివరిస్తున్న ఏడీఏ క్రిష్ణమూర్తి

**కాశినాయన :** వరిలో నూతన యాజమాన్య పద్ధతులను రైతులు పాటించాలని పోరుమామిళ్ల వ్యవసాయ సహాయసంచాలకులు క్రిష్ణమూర్తి పేర్కొన్నారు. శుక్రవారం కాశినాయన మండలంలోని అమగంపల్లె, రామచంద్రాపురం, ఉప్పలూరు గ్రామాల్లో వ్యవసాయ సిబ్బంది నూత న పద్ధతుల్లో వరి నాటించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో ఆయన మాట్లాడుతూ 5 రకాల పద్ధతులను వరిసాగులో అమలు పరిస్తే రైతులకు మంచి దిగుబడి వస్తుందన్నారు. ఇందులో కొనలను తుంచి నాటితే కాండంతొలుచు పురుగును నివారించవచ్చన్నారు. వరికి బాస్వరపు రకాలైన ఎరువులను వినియోగించాలన్నారు. వరిలో ప్రతి మూడుమీటర్లకు 30సెంటీమీటర్ల బెడల్పుతో కాలిబాటను ఏర్పాటు చేసుకోవాలన్నారు. వరి నాటిన 20, 40 రోజులకు 20 కేజీ యూరియా, 25 కేజీల వేపచెక్కను కలిపి ఎకరాకు చల్లుకోవాలన్నారు. చివరిసారిగా 25కేజీల యూరియా, 25 కేజీల పొటాష్‌ను రైతులు చల్లుకోవాలన్నారు. పై విధానాలను తప్పకపాటిస్తే రైతుకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఏఇఓ రవి, ధనలక్ష్మి, ఆత్మడిటిఎం శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## కాశినాయన మండలంలో...

**కాశినాయన :** మండలంలోని చిన్నాయిపల్లె గ్రామం ప్రభుత్వప్రాథమిక పాఠశాల నుంచి బదిలీఅయిన సీహెచX సత్యనారాయ ణ, ఎంఎస్ బాషాలను శుక్రవారం గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. మండల పరిషత్తు ఉపాధ్యక్షుడు చిన్నపురెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులకు పూజలమాలలు, శాలువాలతో సన్మానించి పలువురువక్తలు వారి సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో చెన్నకేశవరెడ్డి, వంట ఏజెన్సీసభ్యులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, పలువురు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## సినిమా గైడ్

**బద్వేలు**

| | |
|---|---|
| శేఖర్ | నేనే రాజు, నేనేమంత్రి |
| నౌషాద్ | జయ జానకి నాయక |
| లక్ష్మీనరసింహ | లై |

**పోరుమామిళ్ళ**

| | |
|---|---|
| వెంకటేశ్వర | జయ జానకి నాయక |
| దేశాయి | నేనే రాజు, నేనేమంత్రి |

## హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి.

| | |
|---|---|
| బద్వేలు | 9885304960 |
| బద్వేలుటౌనX | 9640614371 |
| పోరుమామిళ్ల | 9441284007 |
| కలసపాడు | 9491946171 |
| కాశినాయన | 9985408967 |
| గోపవరం | 8374482744 |
| బి.కోడూరు | 9441815476 |
| అట్లూరు | 8142454286 |

# అవీ.. ఇవీ..

## రుణాల మంజూరులో జాగ్రత్త వహించాలి

**ప్రొద్దుటూరు పుట్టపర్తి సర్కిల్:** రుణాల మంజూరులో జాగ్రత్త వహించాలని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సీఈవోలను నాబార్డు డీడీఎం శ్రీనివాసులు కోరారు. శుక్రవారం స్థానిక డీసీసీబీ శాఖలో పీఏసీఎస్, సీఈవోలు, డీసీసీబీ అధికారులు, సహకార శాఖ అధికారులతో నాబార్డు డీడీఎం శ్రీనివాసులు సమీక్ష సమావేశం నిర్వహించారు. జాయింట్ లయబిలిటి గ్రూప్‌లు, సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు రుణాల మంజూరులో సీఈవోలకు అవగాహన కల్పించారు. ప్రొద్దుటూరు సహకార శాఖ డివిజనల్ అధికారి వెంకటసుబ్బయ్య , కడప డీసీసీ బ్యాంక్ సీఈవో వెంకటరత్నం, ఏజీఎం కోసల్‌రాం, మేనేజర్ వీరబ్రహ్మం, బ్యాంక్ అధికారులు బాలవెంకటరెడ్డి, నారాయణరెడ్డి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సీఈవోలు పాల్గొన్నారు.

## ఆర్టీసీలో వనిత కార్డుతో రాయితీ ప్రయాణం

**ప్రొద్దుటూరు కల్చరల్:** ఆర్టీసీలో వనిత కార్డుతో రాయితీతో కూడిన ప్రయాణం చేయవచ్చని ప్రొద్దుటూరు డీఎం కె.హరి తెలిపారు. శుక్రవారం డీఎం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. డీఎం మాట్లాడుతూ వనితాకార్డు పక్షోత్సవాలను 15-30వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈపక్షోత్సవంలో భాగంగా తెల్లరేషన్‌కార్డు కలిగిన వారికి వనితా కార్డును వంద రూపాయలతో ఇస్తామన్నారు. ఈ కార్డు ద్వారా ఎక్కడైనా ఆర్టీసీలో ప్రయాణం చేసే సమయంలో ఛార్జీలో పది శాతం రాయితీతో వెళ్ళవచ్చన్నారు. కుటుంబంలో ఐదుగురి సభ్యులకు ఈ అవకాశం ఉంటుందన్నారు. కుటుంబ సభ్యులు ఒక్కొక్కరూ ఇతర ప్రాంతాలకు వెళ్ళే సమయంలో యాడ్‌ఆన్ అనే వనితకార్డును రూ. 20లతో ఆకుటుంబంలో గరిష్ఠంగా నలుగురికి మాత్రమే ఇస్తామన్నారు. ఆర్టీసిలో ప్రయాణం చేసే సమయంలో ఈకార్డు ఉన్న వారికి ఏదైనా ప్రమాదం వాటిల్లితే లక్ష రూపాయల ప్రమాద బీమా అందుతుందన్నారు. పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మాత్రమే ఈవనిత కార్డుతో రాయితీని పొందవచ్చన్నారు. ప్రయాణికులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్టీసిలో ప్రయాణించి సురక్షితంగా ఇతర ప్రాంతాలకు వెళ్లాలని డిఎం కోరారు. సిఐ మహేశ్వరరెడ్డి ఉన్నారు.

## మదీనా సర్వీస్ సెంటర్ ప్రారంభం



మదీనా సెంటర్‌ను ప్రారంభిస్తున్నవీరశివారెడ్డి

**ప్రొద్దుటూరు టౌన్:** మైదుకూరు రోడ్డు వాస్తు కాంప్లెక్స్ ఎదురుగా మదీనా సర్వీస్ సెంటర్‌ను కమలాపురం మాజీ ఎమ్మెల్యే జి.వీరశివారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. కస్టమర్లు మదీనా సర్వీస్ సెంటర్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మదీనా సర్వీసెస్ సెంటర్ యజమాని బి.మహబూబ్‌బాష, బి.సలీంబాష, బి.బాబామియా, కమాల్‌సాహెబ్, అబ్దుల్‌గని, చంద్ర, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద చెత్త వేయవద్దు

**ప్రొద్దుటూరు పుట్టపర్తి సర్కిల్:** విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద చెత్త వేయవద్దని నార్త్ సెక్షన్ విద్యుత్తు శాఖ ఏఈ శ్రీనివాసులరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీటి కోసం ఆవులు, పందులు, కుక్కలు తదితర జంతువులు వచ్చి ప్రమాదాలకు గురయ్యే పరిస్థితులు ఉన్నాయన్నారు కాగాట్రాన్స్‌ఫార్మర్ల దిమ్మెల ఎత్తును పెంచుతున్నామన్నారు.

# తెలుగు మీడియంపై స్పష్టత ఇవ్వండి



చైర్మన్ రఘుతో మాట్లాడుతున్న జయశ్రీ, వరలక్ష్మి

**ప్రొద్దుటూరు అర్బన్:** మున్సిపల్ స్కూళ్లలో తెలుగుమీడియం కొనసాగింపుపై స్పష్ట ఇవ్వాలని మున్సిపల్ చైర్మన్ రఘురామిరెడ్డిని మానవ హక్కుల వేదిక కన్వీనర్ జయశ్రీ కోరారు. శుక్రవారం మానవ హక్కుల వేదిక జిల్లా కన్వీనర్ జయశ్రీ, విరసం రాష్ట్ర కార్యదర్శి వరలక్ష్మిలు చైర్మన్ రఘురామిరెడ్డిని ఆయన కార్యాలయంలో కలిసి తెలుగుమీడియం కొనసాగింపుపై చర్చించారు. జయశ్రీ, వరలక్ష్మిలు మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా మున్సిపల్ స్కూళ్లలో విద్యార్థులు తెలుగుమీడియం ఉంటుందా లేదా అని అయోమయంలో ఉంటున్నారన్నారు. తెలుగుమీడియం పుస్తకాలు రాక సిలబస్ పూర్తికాక విద్యార్థులు గందరగోళం చెందుతున్నారన్నారు. ఆందోళనలో పుస్తకాలు వచ్చినా పరీక్షలు ఇంగ్లీషు మీడియంలో రాయాల్సి ఉంటుందని, ఆదేశాలు రావడం విద్యార్థులను తీవ్ర ఆందోళనకు నెట్టిందన్నారు. దీంతో విద్యార్థులు బడి మానేస్తామని, ఇంగ్లీషుమీడియంలో చదవలేమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. త్వరలో త్రైమాసిక పరీక్షల పేపర్లు బయటివాళ్లు రద్దుతారని, ఇంగ్లీషుమీడియంలో రాయలేమని తెలుగులోనే రాస్తామని విద్యార్థులు స్పష్టం చేస్తున్నారన్నారు. మున్సిపల్ చైర్మన్, అధికారులు ఇప్పటి వరకు ఏ చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. చైర్మన్ రఘు స్పందిస్తూ ఇది ప్రభుత్వ పాలసీ అని, ఇక్కడ విద్యార్థులు సమస్యలు స్కూళ్లకు వెళ్లి అభిప్రాయ సేకరణ చేపడుతామన్నారు. తెలుగుమీడియం కొనసాగించేలా కౌన్సిల్ తీర్మానం చేస్తామన్నారు. ప్రభుత్వం నుంచి స్పందన రాకుంటే విద్యార్థులు తిరిగి ఆందోళనబాట పట్టాల్సి వస్తుందని జయశ్రీ స్పష్టం చేశారు.

# అర్హులందరికీ సబ్సిడీ రుణాలు అందేలా చూస్తాం



మాట్లాడుతున్న చైర్మన్ ఆసం రఘు

**ప్రొద్దుటూరు అర్బన్:** ఎస్సీ, బీసీ, కాపు, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన నిరుద్యోగులందరికి రుణాలు అందేలా కృషి చేస్తామని మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక స్త్రీశక్తి భవన్‌లో వివిధ కార్పోరేషన్ల కింద దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు బ్యాంకు ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ రఘురామిరెడ్డి, కమిషనర్ శేషన్న ప్రారంభించారు. సందర్భంగా రఘు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అన్ని కార్పోరేషన్ల ద్వారా 50 శాతం సబ్సిడీ రుణాలు అందిస్తుందన్నారు. నిరుద్యోగ యువత స్వయం ఉపాధులు నిర్మించుకునేందుకు బ్యాంకు రుణాలు అందిస్తుందన్నారు. యూనిట్లు నెలకొల్పి ఉత్పత్తులు పెంచి మార్కెట్‌లో ఆదాయం పెంపొందించుకోవచ్చన్నారు. కమిషనర్ శేషన్న మాట్లాడుతూ రుణాల మంజూరు చేయిస్తామని, ఎవరైనా డబ్బులు వసూలు చేసినట్లయితే అధికారుల దృష్టికి తేవాలన్నారు. ఎలాంటి పైరవీలు, అవినీతికి తావులేకుండా నిరుద్యోగ యువతకు రుణాలు అందేలా చూస్తామన్నారు. మెప్మా ఇన్‌చార్జి టీఎంసీ హరిత మాట్లాడుతూ బీసీలకు 206 యూనిట్లకు 1423 మంది దరఖాస్తు చేసుకోగా ఎస్సీలకు 228 యూనిట్లకు 703 మంది, మైనార్టీ 208 యూనిట్లకు 933 దరఖాస్తులు, కాపుకు 100 యూనిట్లకు 204 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఎస్టీలకు 24 మంది, క్రిస్టియన్ మైనార్టీ 9 మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఈ ఇంటర్వ్యూలకు 3 వేల మందికిపైగా హాజరయ్యారు. పట్టణంలోని బ్యాంకుల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. కొన్ని బ్యాంకులు తమ ప్రతినిధులను ఇంటర్వ్యూలకు పంపకపోవడంతో చైర్మన్ రఘు బ్యాంకర్లతో మాట్లాడారు.

# కాపు రిజర్వేషన్లతో బీసీల గొంతు కోస్తున్న ప్రభుత్వం



**ప్రొద్దుటూరు టౌన్:** కాపుల అభివృద్ధి బాధ్యత తనది అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఏ అర్హతతో అంటారని, కాపు రిజర్వేషన్ల ద్వారా ప్రభుత్వం బీసీల గొంతు కోస్తోందని సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చల్లా రాజగోపాల్ పేర్కొన్నారు. శుక్రవారం సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలను గాలికి వదిలేసినా ప్రశ్నించే బీసీ నాయకుడు లేడన్న ధైర్యంతోనే సీఎం చంద్రబాబు కాపులకు రిజర్వేషన్లు ప్రకటించారన్నారు. మంజునాథ్ కమిషన్ స్మార్ట్ పల్స్ సర్వే వంటి అసంపూర్ణ గణాంకాలను అడ్డం పెట్టుకుని కాపులను బీసీలుగా గుర్తించడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. తాను ఉన్నంతవరకు కాపులకు అన్యాయం జరగనివ్వనని, వారి బాధ్యత తనదని అంటున్న చంద్రబాబు వారికి ఏ ప్రభుత్వంలో ఏ ముఖ్యమంత్రి అన్యాయం చేశారో తెలపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగాలలో కాపులకు ప్రాతినిధ్యం లేదని ఆధారాలు ఉంటే బహిర్గతం చేయాలన్నారు. ఎటువంటి ఆధారాలు లేకుండా, ఏ కమిషన్ చెప్పకుండానే కావాలని కాపులు గగ్గోలు పెట్టడం చంద్రబాబు వారికి భరోసా ఇవ్వడం ఏ నైతికత అని ప్రశ్నించారు. కోర్టు తీర్పులుకానీ, వివిధ కమిషన్ల రిపోర్టులుగానీ కాపులకు వ్యతిరేకంగా ఉన్నది నిజం కాదా అన్నారు. మంజునాథ్ కమిషన్ రాకముందే కాపు మంత్రులు, కాపు నాయకులు, బీసీ మంత్రులతో కాపులకు భరోసా కల్పించరెందుకని ప్రశ్నించారు. కాపులకు రాజకీయ రిజర్వేషన్లు అవసరం లేదన్న కొత్త డ్రామా ప్రారంభించారని అన్నారు. ఇప్పటికైనా బీసీలు మేల్కోవాలని, బీసీ రిజర్వేషన్లను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రామచంద్రరాజు, శ్రీనివాసయాదవ్, జగదీష్, సుబ్బు, ప్రకాష్, చౌడయ్య, ప్రసాద్, రామ్మోహన్, కృష్ణ, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

## జియోట్యాగింగ్ ఈనెలాఖరుకల్లా పూర్తి చేయాలి

**ప్రొద్దుటూరు రూరల్:** ప్రతి పంచాయతీలో మురికి కాలువలు, గృహాల జియోట్యాగింగ్‌ను ఆగస్టుకల్లా పూర్తి చేయాలని డివిజనల్ పంచాయతీ అధికారి దివాకర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం డీపీవో దివాకర్‌రెడ్డి 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ డివిజన్ పరిధిలో 327 కి.మీ. మురికి కాలువలు ఉన్నాయని, 297 కి.మీ. మేర మురికి కాలువలను జియోట్యాగింగ్ చేశామన్నారు. డివిజన్ పరిధిలో ప్రొద్దుటూరు, మైదుకూరు, వేంపల్లె, సింహాద్రిపురం, తొండూరు మండలాల్లో మురికి కాలువల నిర్మాణాలు ఎక్కువగా ఉన్నట్లు తెలిపారు. వేముల, దువ్వూరు, ముద్దనూరు తదితర మండలాల్లో మురికి కాలువల నిర్మాణాలు తక్కువగా ఉన్నట్లు చెప్పారు. జిల్లాలో జమ్మలమడుగు రెవెన్యూ డివిజన్‌లోనే మురికి కాలువలు ఎక్కువగాఉన్నాయన్నారు.

## ఎగ్జిబిషన్ లీజు వేలం వాయిదా

**ప్రొద్దుటూరు అర్బన్:** దసరా ఉత్సవాల సందర్భంగా మున్సిపల్ హైస్కూలు మైదానంలో ఏటా నిర్వహించే ఎగ్జిబిషన్ లీజు వేలం పాటలు వాయిదాపడ్డాయి. శుక్రవారం మున్సిపల్ కమిషనర్ శేషన్న నేతృత్వంలో వేలం పాటలు ప్రారంభించారు. సర్కారు వారి పాటగా రూ. 50,65,000 ఆర్వీ బాలయ్య ప్రకటించారు. ఈ వేలం పాటల్లో 14 మంది రూ.5 లక్షలు దరావత్తు చెల్లించి పాల్గొన్నారు. అయితే కొందరు లీజును దక్కించుకునేందుకు వేలంలో అధిక పాట పోకుండా రింగ్ అయ్యారు. వేలంలో పాట పాడకుండా ఉండేందుకు రూ.10-15 వేల వరకు బేరం కుదుర్చుకున్నారు. దీంతో వేలంపాట రూ.50.65 లక్షల నుండి కేవలం రూ.15 వేలు హెచ్చు మాత్రమే పాడి రూ.50.80 లక్షలకు పాట నిలిచిపోయింది. దీంతో కమిషనర్ శేషన్న వేలం పాటను వాయిదా వేశారు. ఆగస్టు 21 సోమవారం ఉదయం 11 గంటలకు వేలం నిర్వహిస్తామని తెలిపారు.

## 'దివ్యాంగుల చలో కడప'ను జయప్రదం చేయండి

**ప్రొద్దుటూరు క్రైం:** ఈనెల 21న నిర్వహించనున్న చలో కడపను విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ వికలాంగుల హక్కుల సాధన సమితి జిల్లా కార్యదర్శి డి.అఫ్జల్ కోరారు. శుక్రవారం స్థానిక వైఎంఆర్ కాలనీలోని పార్కులో దివ్యాంగుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు ఇంటి అద్దె కట్టలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇంటి స్థలాలు మంజూరు చేసినా హౌసింగ్ లోన్ మంజూరు కాలేదని, వికలాంగులకు 36 కేజీల బియ్యం కార్డులు తదితర సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. చలపతిరావు, పల్లా వెంకటసుబ్బయ్య, శివప్రసాద్, గంగులయ్య, షాక్, రామకృష్ణ, హేమలత పాల్గొన్నారు.

## ప్రకటన

**బ్రాహ్మణ సేవా సంఘం**
Regd. No. 52/2005, ప్రొద్దుటూరు

పై సంఘానికి 2018-20 సంవత్సరమునకు గాను నూతన అధ్యక్ష ఎన్నిక బ్రాహ్మణ సేవా సంఘం కార్యాలయంలో 19-11-2017వ తేదిన నిర్వహించబడును.

**షెడ్యూలు**
- 18-11-2017 ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు నామినేషన్స్
- 18-11-2017 సాయంత్రం 5 గంటలకు పరిశీలన మరియు 6 గంటలకు ఉపసంహరణ

కె. జగన్నాథశాస్త్రి
ఎలక్షన్ ఆఫీసర్
బ్రాహ్మణ సంక్షేమ సంఘం, ప్రొద్దుటూరు
సెల్ : 9441131806

# శాంతియుతంగా పండుగలు జరుపుకోవాలి



మాట్లాడుతున్న కడప డీఎస్పీ మాసుమ్‌బాష, హాజరైన మత పెద్దలు

డీఎస్పీ షేక్ మాసుమ్‌బాష

**కడప, క్రైం :** వినాయకచవితి, బక్రీదు పండుగలు సామరస్యంగా సంతోషంగా జరుపుకోవాలని కడప డీఎస్పీ షేక్ మాసుమ్‌బాష అన్నారు. నగరంలోని రవీంద్రనగర్‌లో శుక్రవారం సాయంత్రం వివిధ మతపెద్దలతో అర్బన్ సీఐ భాస్కర్‌రెడ్డి, తాలూకా ఎస్ఐ రాజరాజేశ్వరరెడ్డితో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ హిందువులు, ముస్లింలు సోదరుల వలె కలిసికట్టుగా పండుగలు జరుపుకోవాలన్నారు. మసీదు, చర్చిల ఎదురుగా వినాయక విగ్రహాలనుఏర్పాటు చేసుకోవద్దని రోడ్లకు అడ్డంగా విగ్రహాలు పెట్టకుండా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఏదైనా చిన్న సమస్య వచ్చినా తక్షణమే పోలీసులకు సమాచారం ఇస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వివిధ మతపెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# పెన్షన్ బిచ్చం కాదు ఉద్యోగుల హక్కు



పోస్టర్ విడుదల చేస్తున్న ఏపీజేఏసీ, ఏపీసీపీఎస్ నాయకులు

**కడప, ఎర్రముక్కపల్లె :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దిగి వచ్చేలా మిలియన్ మార్చ్‌కు సీపీఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు తరలిరావాలని ఏపీసీపీఎస్, ఏపీజేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. పెన్షన్ బిచ్చం కాదని ఉద్యోగ ఉపాధ్యాయుల హక్కని స్పష్టం చేశారు. కడప డీసీఈబీ హాల్లో సీపీఎస్ విధానం రద్దు చేయాలని సెప్టెంబర్ 1వ తేదీన విజయవాడలో తలపెట్టిన మిలియన్ మార్చ్ కార్యక్రమం పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏపీజేఏసీ రాష్ట్ర కో-చైర్మన్ జి.వి.నారాయణరెడ్డి మాట్లాడుతూ సీపీఎస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మిలియన్ మార్చ్‌లో ప్రతీ ఉద్యోగి హాజరుకావాలని కోరారు. ఏపీజేఏసీ జిల్లా చైర్మన్ జమాల్‌రెడ్డి మాట్లాడుతూ 5 సంవత్సరాలు పని చేసే ప్రజా ప్రతినిధులను జీవితాంతం పింఛనుతో సహా సకల సౌకర్యాలు కల్పించిన ప్రభుత్వం దాదాపు 30 సంవత్సరాల పైన ప్రజా సేవ ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం తొలగించడం ప్రభుత్వం ద్వంద్వ వైఖరిని తెలియజేస్తోందన్నారు. ఏపీసీపీఎస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.వలి. జనార్ధన్ రెడ్డి, బి.ఖాదర్‌బాష, ఎన్ .క్రిష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మురుగు కాలువలో పడి వృద్ధుడి మృతి

**కడప, క్రైం :** కడప నగరం ఖలీల్‌నగర్‌లోని ఓ మురుగు కాలువలో ఓ వృద్ధుడు పడి మృతి చెందినట్లు టూటౌన్ ఎస్ఐ రుషేంద్రబాబు తెలిపారు. కడపకు చెందిన చిగిలి నాగరాజు (60) మద్యానికి బానిసైఒంటిరిగానే జీవిస్తున్నాడు. శుక్రవారం సాయంత్రం మద్యం తాగి ప్రమాదవశాత్తు మురుగు కాలువలో పడిపోయాడు. బయటికి రాలేక బురదలో ఇరుక్కుపోయిన ఆయన మృతి చెందాడు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని రిమ్స్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

### సమయపాలన పాటించండి

**కాశినాయన :** ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు తప్పనిసరిగా సమయం పాటించాలని ఎంపీడీఓ ఎస్ఎండి అయూబ్, ఎంఈఓ బాలఓబయ్యలు పేర్కొన్నారు. శుక్రవారం నర్సాపురం ఎమ్మార్సీలో ప్రభుత్వప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

# పేదలకు దుస్తులు పంపిణీ



పేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్న సుహిత షారున్, సురేష్,రేష్మా దంపతులు

కడప, రవీంద్రనగర్ : కడప నగరంలోని ఎన్జీవో కాలనీలోని ప్రముఖ జ్యోతిష్యశాస్త్ర నిపుణుడు వుద్దల సురేష్‌బాబు కుమార్తె సుహిత షారున్ 10వ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని తన నివాసంలో శుక్రవారం 100 మంది పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి పిల్లలకు దానగుణం, దయాగుణం అలవాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేష్,రేష్మా దంపతులు, సుజాత, సోని, సుందర్ రావు, శోభారాణి పాల్గొన్నారు.

# షహామీరియా పీఠాధిపతికి ఘన సన్మానం



పీఠాధిపతిని సన్మానిస్తున్న దృశ్యం

**కడప, అర్బన్ :** ఆస్థాన ఏషహామీరియా పీఠాధిపతి హుసేనిబాష షహామీరియా హజ్‌యాత్రకు వెళుతున్న సందర్భంగా ప్రభుత్వ ఖాజీ సిరాజుద్దీన్ బుఖారీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. స్థానిక రవీంద్రనగర్‌లోని మస్జిద్‌ఏబుఖారియాలో శుక్రవారం పీఠాధిపతిని ఘనంగా సన్మానించి సత్కరించి శుభాకాంక్షలు తెలిపి సిరాజుద్దీన్ బుఖారీ మాట్లాడారు. పవిత్రమైన హజ్‌యాత్ర అందరికి సిద్ధించాడని అందుకు అల్లాహ్ ఆజ్ఞ వుండాలన్నారు. మక్కా చేరకున్నాక ప్రపంచ శాంతి, ప్రజల సంక్షేమ గురించి ప్రార్ధించాలని కోరారు. హజ్‌యాత్రను విజయవంతం చేసుకుని రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మహమ్మద్ బుఖారి, హబీబ్‌బుఖారి, అజిజుల్లా, బుఖారి, రహమత్ పీరా, యూసుఫ్‌బుఖారి, నాజిమ్‌ఆలి,షాబఖారి పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
రాయచోటి
5
కడప । శనివారం 19 ఆగస్టు 2017

రాయచోటి । రాయచోటి టౌన్ । రాయచోటి రూరల్ । లక్కిరెడ్డిపల్లె । సంబేపల్లె
రామాపురం । చిన్నమండెం । గాలివీడు



# వేరుశనగకు ప్రాణం వచ్చింది...


పచ్చగా కళకళలాడుతున్న వేరుశనగ పైరు

**చిన్నమండెం:** ఇటీవల కురిసిన వర్షాలకు ఖరీఫ్‌లో సాగు చేసిన వేరుశనగ పైరుకు ప్రాణం వచ్చింది. ఎండిపోతున్న పంట వర్షం రాకతో కళకళలాడుతోంది. ఖరీఫ్ అదునులో జిల్లాలో 36,700 హెక్టార్లలో వేరుశనగ పంట సాగు కావాల్సి ఉంది. ఆగస్టు మొటి వారం నాటికి (అదునువెళ్ళి పోయేనాటికి) జిల్లాలో కేవలం 8 వేల హెక్టార్లలో మాత్రమే సాగైంది. ఇందులో ఎక్కువభాగం రాయచోటి, లక్కిరెడ్డిపల్లె వ్యవసాయ డివిజన్లలోనే సాగు కావడం విశేషం. అయితే అరకొరగా సాగు చేసిన వేరుశనగ పైరుకు వర్షాభావం ఏర్పడింది. పచ్చగా పెరుగుతున్న పైరు మలమలా మాడిపోవడం ప్రారంభమైంది. దిగుబడి మాట ఎలా ఉన్నా కనీసం పశుగ్రాసం కూడా చేతికి వస్తుందా అని రైతులు మదనపడుతున్నారు. ఇలాంటి తరుణంలో ఇటీవల వర్షం కురిసింది. చెరవులు, కుంటలు నిండకపోయినా ఎండిపోతున్న పైరుకు ప్రాణం పోసింది.

## తురకపల్లె పాఠశాలకు నీటి ట్యాంకు, మోటారు వితరణ


నీటి ట్యాంకును ప్రారంభిస్తున్న ఎంఈవో

**రాయచోటిరూరల్:** మండల పరిధిలోని శిబ్యాల గ్రామం తురకపల్లె ప్రాథమిక పాఠశాలకు శుక్రవారం రాయచోటి వేల్ఫేర్ సొసైటీ కువైట్ వారి సహకారంతో నీటి ట్యాంకు, మోటారు వితరణ చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో రామక్రిష్ణమూర్తి మాట్లాడుతూ మారుమూల పల్లెల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లల సౌకర్యార్థం వెల్ఫేర్ సొసైటీ వారు నీటి ట్యాంకు, మోటారును వితరణ చేయడం హర్షిందగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు సగీర్, జామియా మసీదు సెక్రటరీ అజీజుర్ రెహమాన్, షైనుద్దీన్, హర్షద్, మహమ్మద్‌అలీ, ప్రధానోపాధ్యాయుడు సురేష్‌బాబు, ఉపాధ్యాయులు రెడ్డెయ్య, మున్వర్ తదితరులు పాల్గొన్నారు.

## భూమా బ్రహ్మానందరెడ్డికి మద్దతుగా ఇంటింట ప్రచారం


మంత్రి ఆనందబాబుతో ప్రచారం చేస్తున్న మనోహర్

**రాయచోటిటౌన్:** నంద్యాల ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా తెలుగుదేశం పార్టీ తరపున పోటీలో ఉన్న భూమా బ్రహ్మానందరెడ్డికి మద్దతుగా శుక్రవారం జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బండకింద మనోహర్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి నక్కా ఆనందబాబు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఈశ్వరయ్య, శాప్ డైరెక్టర్ జయచంద్రతో కలిసి నంద్యాలలోని అంబేద్కర్ నగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టీడీపీ అభ్యర్థి బ్రహ్మానందరెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## విద్యార్థులకు ఎంఆర్ టీకా పంపిణీ

**రాయచోటిరూరల్:** పట్టణంలోని కొత్తపల్లెలో ఉన్న విద్యాభారతి హైస్కూల్‌లో శుక్రవారం విద్యార్థులకు ఎంఆర్ టీకాలను అందజేశారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ ఎంఆర్ టీకా భవిష్యత్తులో పిల్లలకు తట్టు, రుబెల్లా వ్యాధులు 0రాకుండా కాపాడుతాయన్నారు. కార్యక్రమంలో కరసాండెంట్ వెంకట్రామిరెడ్డి, డైరెక్టర్ రెడ్డిశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పశుగ్రాస క్షేత్రాలను సద్వినియోగం చేసుకోండి


పొలాలను పరిశీలిస్తున్న వెటర్నరీ ఏడీ

**లక్కిరెడ్డిపల్లె:** రైతులు పశుగ్రాస క్షేత్రాలను సద్వినియోగం చేసుకోవాలని వెటర్నరీ సహాయ సంచాలకుడు వెంకటేష్ పేర్కొన్నారు. శుక్రవారం కోనంపేట పంచాయతీలోని కాలాడివాండ్లపల్లె, కొనసానివారిపల్లె, దిన్నెపాడు పంచాయతీల్లో బహువార్షిక పశుగ్రాస క్షేత్రాల ఏర్పాటుకు పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓపీజీపీ కింద డిజిటల్ పరిధిలో 46 పశుగ్రాస క్షేత్రాలు మంజూరయ్యాయని, బోరుబావుల్లో నీరు ఉన్న రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ఎకరాకు సాగు ఖర్చుల కింద రూ.70 వేలు అందిస్తుందని, బోరులో నీళ్లు ఉన్న రైతులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గడ్డి పెంచిన తరువాత కిలో రూపాయి చొప్పున పశురైతులకు విక్రయించుకోవచ్చునన్నారు. కౌలు రైతులకు కూడా రూ.12 వేలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. అలాగే ఏకవార్షిక పశుగ్రాస క్షేత్రాలు ఏర్పాటు చేసుకోవచ్చునని, దీనికి కూడా ప్రభుత్వం రూ.15 వేలు అందిస్తుందన్నారు. రైతులు ఊరూరా పశుగ్రాస క్షేత్రాలను ఏర్పాటు చేసి సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పశువైద్యాధికారిణి శశికళ, ఎంపీడీ వెంకటేశ్వరి, ఏఈ శివకుమార్, కొనసాని రాజారెడ్డి, శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## విద్యుత్ స్తంభాలు పునరుద్ధరించాలని నిరసన

**చిన్నమండెం:** విద్యుత్ స్తంభాలు కూలిపోయి మూడు రోజులైె విద్యుత్ సరఫరా లేదు. ఎన్నిసార్లు చెప్పినా సిబ్బంది పట్టించుకోలేదు. వెంటనే మరమ్మతులు చేసి విద్యుత్ సౌకర్యం కల్పించాలని పడమటికోన గ్రామం ఎగువబలిజపల్లెకు చెందిన ప్రజలు శుక్రవారం బోడిరెడ్డిగారిపల్లె విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద నిరసన తెలిపారు. వివరాలలోకి వెళితే... మండలంలోని పడమటికోన ఎగువబలిజపల్లె సమీపంలో హంద్రీనీవా కాలువ పనులు చేస్తున్నారు. కాలువ నుంచి మట్టిని తీసి తరలించే క్రమంలో టిప్పర్ డ్రైవర్ ఒక విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్నాడు. దీంతో పాటు మూడు స్తంభాలు కూలిపోయాయి. ఇదంతా జరిగి మూడు రోజులు కావస్తోంది. అప్పటి నుంచి ఎగువబలిజపల్లెకు కరెంటులేదు. మరమ్మతులు చేయకపోవడంతో ప్రజలు ఆగ్రహించి శుక్రవారం ఉదయం విద్యుత్ సబ్‌స్టేషన్‌కు చేరుకొని నిరసన తెలిపారు. అక్కడి సిబ్బంది వెంటనే సమాచారం ఏడీకి తెలపడంతో సాయంత్రంలోగా పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. అధికారుల వెంటనే రంగంలోకి దిగి స్తంభాలను నిలిపారు.


నిరసన తెలుసుతున్న ఎగువబలిజపల్లె ప్రజలు

## పారిశుధ్యం లోపిస్తే వ్యాధులు ప్రబలుతాయి

**రామాపురం:** గ్రామాల్లో పారిశుధ్యం లోపిస్తే వ్యాధులు ప్రబలుతాయని ఎంపీడీవో అబ్దుల్ రహీం, ఈవోపీఆర్‌డీ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని గాలంగుండ్లపల్లెలో శుక్రవారం నిర్వహించిన వైద్యశిబిరాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో పారిశుధ్యంపై ఆరా తీశారు. గ్రామంలో దిబ్బలు, మురికికాల్వలు, నీటికుంటల్లో నిల్వ ఉన్న నీటిని పరిశీలించారు. రెండు రోజులుగా కురిసిన వర్షాలకు నీరు నిల్వ ఉండడంతో దుర్వాసన వస్తుందని, అంతేకాకుండా దోమలు వృద్ధి చెంది విషజ్వరాలు వస్తాయని తెలిపారు. గ్రామస్తులు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వ్యాధులు సోకిన తరువాత ఆసుపత్రులకు వేల రూపాయలు ఖర్చు పెట్టడం కన్నా ముందు జాగ్రత్తలు తీసుకోవడం మంచిదన్నారు. కార్యక్రమంలో హెల్త్‌సూపర్‌వైజర్ రాఘవ, వైద్య సిబ్బంది యాదవ్, రామచంద్ర, ఏపీయం తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల మైదానం పరిశీలన

**రాయచోటిటౌన్:** మాసాపేటలోని సుగవాసి రాజారాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానాన్ని శుక్రవారం పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మహేశ్వర్‌రెడ్డి పరిశీలించారు. ఎగుడు దిగుడులుగా ఉన్న ఆటస్థలానికి చదును చేసే బాధ్యత పోలీసుశాఖ తీసుకుంటుందన్నారు. రాయలసీమ ఐజీ సూచనల మేరకు రాబోయే రోజుల్లో పాఠశాల ఎలక్ట్రిక్ మోటారును, గుర్తింపు కార్డులను, గ్రంథాలయానికి పుస్తకాలను, కంప్యూటర్లను సమకూరుస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐలు రఫీక్, రమేష్‌బాబు, హెచ్X ఎం మడితాటి నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


మైదానాన్ని పరిశీలిస్తున్న సీఐ, ఎస్‌ఐలు

## హలో.. ఆంధ్రజ్యోతి

Hello Andhra Jyothi

మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి.

| | |
|---|---|
| రాయచోటి | 9985411187 |
| రాయచోటి టౌన్ | 9441794427 |
| రాయచోటిరూరల్ | 9676860131 |
| సంబేపల్లె | 9703163108 |
| గాలివీడు | 9441049010 |
| చిన్నమండెం | 8886297090 |
| లక్కిరెడ్డిపల్లె | 8897095884 |
| రామాపురం | 9441079032 |

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను పెంచుకోవాలి



**లక్కిరెడ్డిపల్లె:** ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను పెంచుకోవాలని లక్కిరెడ్డిపల్లె మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం దప్పేపల్లె పంచాయతీలోని జాండ్రపల్లెలో రూ.16 లక్షలతో నిర్మించిన సీతారామలక్ష్మణ నూతన ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మోహన్‌రెడ్డి హాజరై పూజలు చేశారు. వెంకట్రమణ, ప్రసాద్, జాండ్రపల్లె గ్రామస్తులు ఈ నూతన ఆలయ నిర్మాణానికి సహకరించారని ఎంపీపీ అంపాబత్తిన రెడ్డెయ్య తెలిపారు. అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీదేవమ్మ, జెడ్పీటీసీ సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సినిమాగ్రాఫ్

| రాయచోటి | |
|---|---|
| ప్రసాద్ | : జయజానకినాయక |
| గౌతమ్ | : నేనేరాజు నేనేమంత్రి |
| సాయి | : లై |
| సోనీరాజ్ | : జయజానకినాయక |
| **గాలివీడు** | |
| పావని | : బాహుబలి-2 |

# మహిళా గ్రూపు సంఘాల అభివృద్ధికి కృషి

Interview ఇంటర్వ్యూ

## వెలుగు ఏపీఎం శివప్రసాద్



**అట్లూరు :** మహిళా గ్రూపులకు సకాలంలో రుణాలు అందించి అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తామని వెలుగు ఏపీఎం శివప్రసాద్ పేర్కొన్నారు.

**ప్రశ్న :** మండలంలో ఎన్ని మహిళా సంఘాల గ్రూపులు ఉన్నాయి ?

**జ :** మండలంలో 462 మహిళా సంఘాల గ్రూపులు, 19గ్రామ సమాఖ్యలు ఉన్నాయి.

**ప్రశ్న :** ఎన్ని లక్షల వరకు బ్యాంకు లింకేజీ రుణాలు ఇచ్చారు ?

**జ :** రూ.40లక్షల బ్యాంకు లింకేజీ రుణాలు ఇచ్చాం.

**ప్రశ్న :** స్త్రీనిధి కింద ఎన్ని లక్షల రుణాలు ఇచ్చారు ?

**జ :** స్త్రీనిధి కింద రూ. 27లక్షలు ఇచ్చాం.

**ప్రశ్న :** ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ కింద ఎన్ని లక్షల రుణాలు ఇచ్చారు ?

**జ :** ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ కింద రూ.10లక్షలు రుణాలు ఇచ్చాం.

**ప్రశ్న :** స్వయం ఉపాధి కింద ఎంత మందికి రుణాలు ఇచ్చారు?

**జ :** స్వయం ఉపాధి కింద టైలరింగ్, బిస్కెట్ తయారీ, చీరలపై డిజైనింగ్ వేయడం వంటి వాటిపై అవగాహన కల్పించి, రూ.30వేల నుంచి 50వేల వరకు ఇచ్చి, స్వయం ఉపాధి కల్పిస్తున్నాం.

**ప్రశ్న :** చంద్రన్నబీమా ఎంత మందికి చేశారు ?

**జ :** చంద్రన్న బీమా కింద రూ.8వేల మందికి నమోదు చేశాం. ఇంకా ఎవరైనా నమోదు చేసుకోకుంటే ఆగస్టు 15వ తేదీ నుంచి నమోదు చేయడం జరుగుతుంది.

**ప్రశ్న :** ఎన్ని ఎకరాల్లో హార్టికల్చర్ వేయిస్తున్నారు ?

**జ :** 114 ఎకరాలు టార్గెట్ ఇచ్చాం. ఇందులో 95 ఎకరాలను గుర్తించి 40 ఎకరాల్లో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగింది.

**ప్రశ్న :** అవెన్యూప్లాంటేషన్ ఎంత వరకు చేశారు ?

**జ :** మాకు 12 కిలోమీటర్లు అవెన్యూ ప్లాంటేషన్ చేయాలని టార్గెట్ ఇచ్చారు, ఇందులో 4కిలోమీటర్లను పూర్తి చేశాం.

**ప్రశ్న :** ఎన్ని ఎకరాల్లో పశుగ్రాసాలు వేసేందుకు సిద్ధం చేశారు ?

**జ :** 55ఎకరాల్లో పశుగ్రాసం వేసేందుకు గుర్తించాం.

# పూర్తిస్థాయి రికార్డులతో సంసిద్ధంగా ఉండండి

**కాశినాయన :** మండలంలో జరిగిన ఉపాధి పనుల పరిశీలన నిమిత్తం త్వరలో కేంద్రకమిటీ రానున్నదని, సిబ్బంది పూర్తిస్థాయి రికార్డులతో సం సిద్ధంగా ఉండాలని బద్వేలు ఏపీడీ హరినాథ్ పేర్కొన్నారు. శుక్రవారం నర్సాపురం ఉపాధి కార్యాలయంలో ఎం పీడీఓ మహమ్మద్‌అయూబ్‌తో కలసి సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు నెలలుగా రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధి కూలీల డబ్బుల చెల్లింపు ఆగిపోయిందని, కేంద్రం నిధులు నిలుపుదల చేయడంతోనే సమస్య ఏర్పడిందన్నారు. దీంతో కేంద్రబృందం పూర్తిస్థాయి పరిశీలన చేసిన అనంతరమే నిధులు విడుదల కానున్న దృష్ట్యా రికార్డులన్నింటినీ పక్కాగా చూపాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ తమ పరిధిలో ఉన్న రికార్డులన్నింటినీ కేంద్రకమిటీ సభ్యులు వచ్చేలోపే సిద్ధం చేసి పెట్టుకోవాలన్నారు. అనంతరం ఆయన పనులకు సంబంధించిన వర్క్ ఐడి నెంబర్లు, పనిచేసిన ఫోటోలు, ఎంబుక్కులు, ఇలా 7రకాల రిజిస్టర్లను పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీఓ చంద్రశేఖర్, టీఎలు అయ్యప్ప, ఈశ్వరరెడ్డి, ఇంజినీరు జగదీశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సమస్య జటిలం కాకుండా చూడండి



దారి సమస్యపై తహసీల్దార్‌తో చర్చిస్తున్న విజయజ్యోతి

**కాశినాయన :** రెడ్డికొట్టాల గ్రామంలో ఎస్సీ కాలనీ నుంచి ప్రభుత్వ పాఠశాల వద్దకు వచ్చే దారి సమస్య జటిలం కాకుండా చూడాలని బద్వేలు టీడీపీ నాయకురాలు వైవీయూ పాలకమండలి సభ్యురాలు ఎన్ డి విజయజ్యోతి తహసీల్దార్ ను కోరారు. శుక్రవారం ఆమె నర్సాపురంలో తహసీల్దార్ రాజేష్ ఉదయ్‌సంతోష్‌ను కలసి దారి సమస్యపై చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో మరొకమారు రెవెన్యూ అధికారులు వెళ్లి పరిశీలించి, ఏమైనా దారికి అడ్డంకులు ఉంటే సంబంధిత వ్యక్తులతో సామరస్యంగా చర్చించి దారి ఏర్పడేలా చూడాలన్నారు. ఈమె వెంట రెడ్డికొట్టాల గ్రామస్థులతోపాటు టీడీపీ నాయకులు రమణారెడ్డి, సుబ్బారెడ్డి, ఈశ్వరయ్య, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌గారూ... గోపవరం భూకబ్జాలపై దృష్టి పెట్టండి



కేఈసీకి లీజుకు ఇచ్చిన భూములను పరిశీలిస్తున్న సీపీఐ బృందం

**గోపవరం :** మండలంలో జరిగే భూకబ్జాలపై కలెక్టర్ దృష్టిపెట్టి విచారణ జరిపించాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని శ్రీనివాసపురం వద్ద సర్వేనెంబర్ 1998లో అసైన్డ్ భూములను కేఈసీ విద్యుత్తు సంస్థకు లీజుకు ఇచ్చిన భూములను సీపీఐ బృందం సభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సమితి సభ్యుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ తహసీల్దార్ కార్యాలయానికి కూతవేటు దూరంలో అసైన్డ్ భూములు 10ఎకరాలతో పాటు పక్కనే ఉన్న మరో 12 ఎకరాల బంజరుభూమిని కలుపుకొని ప్రైవేటు సంస్థలు లీజుకు ఇచ్చి, లక్షలాది రూపాయలు అప్పనంగా ఖాజేస్తున్నారన్నారు. ఈ విషయంపై హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ, అప్పటి తహసీల్దార్ కబ్జాదారులతో కుమ్మక్కయ్యారని ఆరోపించారు. ప్రభుత్వభూములను కాపాడాల్సిన రెవెన్యూ అధికారులు అవతలి వ్యక్తులకు వత్తాసు పలికారన్నారు. గోపవరం మండలంలో జరిగిన కబ్జాలపై కలెక్టర్, ఆర్డీఓ, అక్కెంగుండ్ల తరహాలో ప్రత్యేక బృందాలతో విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆభూముల్లో జెండాలు పాతి పేదలకు పంచుతామని ఆయన హెచ్చరించారు. బద్వేలు పట్టణ ఏరియాకార్యవర్గ సభ్యులు జకరయ్య, చంద్రమోహన్ రాజు, శ్రీనివాసులురాజు, బాబు, పెంచలయ్య, రంతుల్లాఖాన్, సుబ్బారెడ్డి, చంద్రపాల్ తదితరులు పాల్గొన్నారు.

# సమయం పాటించండి

**కాశినాయన :** మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు తప్పనిసరిగా సమయం పాటించాలని ఎంపీడీఓ ఎస్ఎండి అయూబ్, ఎంఈఓ బాలఓబయ్యలు పేర్కొన్నారు. శుక్రవారం నర్సాపురం ఎమ్మార్సీ కార్యాలయంలో ప్రభుత్వప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ప్రధానోపాధ్యాయుడు బాధ్యతగా గుర్తించి మధ్యాహ్నభోజనం విద్యార్థులకు రుచికరంగా అందేలా చూడాలన్నారు. రికార్డుల నిర్వహణ, ఎమ్మార్సీ కార్యాలయానికి అందించాల్సిన సమాచారం, క్రమపద్ధతిలో ఎప్పటికప్పుడు పూర్తి చేసుకుంటూ రావాలన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు విద్యాబోధనలో విద్యార్థులకు అర్థవంతమయ్యే విధంగా బోధించాలన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రభుత్వ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎన్ ఐఓఎస్ పరీక్షల నిర్వహణపై అవగాహన



సాక్షరభారత్ గోడపత్రాలను విడుదల చేస్తున్న ఎంపీడీఓ, అధికారులు

**గోపవరం :** సాక్షరభారత్ విద్యా కేంద్రాల్లో ఎన్ ఐఓఎస్ పరీక్షల నిర్వహణ కోసం గ్రామకోఆర్డినేటర్లకు ఎంపీడీఓ కార్యాలయసభాభవనంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీఓ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో అక్షరాశ్యతశాతాన్ని పెంచేవిషయంలో గ్రామకోఆర్డినేటర్లు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. మండలానికి 100 శాతం అక్షరాశ్యత సాధించేదిశగా పనిచేసి ఫలితాలు రాబట్టాలని ఆయన సూచించారు. మండల కోఆర్డినేటర్ మాధవరెడ్డి మాట్లాడుతూ 14వ విడతలో సిగ్రేడ్ సాధించిన 105 మంది మహిళలకు తిరిగి ఈనెల 20న పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ఎన్ ఐఓఎస్ పరీక్షలపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించేందుకు గోడపత్రాలను వారు ఈ సందర్భంగా విడుదల చేశారు. అలాగే పక్కాగృహాలకు సంబంధించి పల్స్‌సర్వేకార్యక్రమాన్ని కూడా గ్రామకోఆర్డినేటర్లకే హౌసింగ్ అధికారులు అప్పగించారని, అందుకు సంబంధించిన పత్రాలను హౌసింగ్ వర్క్‌ఇన్స్పెక్టర్ శాంతి వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్‌ఏఇ శ్రీహరి, టీడీపీనేత ప్రభాకర్‌రెడ్డి, గ్రామకోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# బోధనలోనే కాదు.. మౌలిక వసతుల ఏర్పాటులో వెంకటరామిరెడ్డి దిట్ట



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న గ్రామస్థులు

**కాశినాయన :** విద్యార్థులకు బోధన చేయడంలోనే కాకుండా, పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడంలో వరికుంట్ల ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటరామిరెడ్డి దిట్ట అని గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి, ఎంపీపీ పెద్దరామయ్య, నర్సాపురం వ్యవసాయ సహకారసంఘం అధ్యక్షుడు రామిరెడ్డిలు పేర్కొన్నారు. శుక్రవారం గ్రామస్థులందరూ కలసి ఇటీవల బదిలీ అయిన ఉపాధ్యాయులు వెంకటరామిరెడ్డి, విజయరామిరెడ్డిలకు శుక్రవారం పౌరసన్మానం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా పలువురు గ్రామస్థులు ఇరువురికి పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ వెంకటరామిరెడ్డి ఉపాధ్యాయుడిగానే కాకుండా రచయితగా రాణిస్తూ.. హరిత ఫౌండేషన్ వారి సహకారంతో పాఠశాల విద్యార్థులకు పుస్తకాలకు, బ్యాగులు, తదితర మౌలిక వసతులు ఏర్పాటుకు కృషి చేశారన్నారు. కార్యక్రమంలో ప్రస్తుత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటసుబ్బారెడ్డి, హరితాఫౌండేషన్ సభ్యుడు జయరామిరెడ్డి, ఎంఈఓ బాలఓబయ్య, ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మీరెడ్డి నారాయణరె డ్డి, నర్సాపురం జడ్పీ హైస్కూలు ప్రధానోపాధ్యాయురాలు సుభాషిణి, మోడల్‌స్కూలు ప్రిన్సిపాల శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## చలో విజయవాడను జయప్రదం చేయండి

**జమ్మలమడుగు రూరల్:** ఆగస్టు 22న మున్సిపల్ కార్మికుల సమస్యలపై చేపట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు సిరివెల్ల లక్ష్మీనారాయణ తెలిపారు. శుక్రవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో చలో విజయవాడకు సంబంధించి వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికుల జీవనోపాధిని పోగొట్టే 279 జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు స్కిల్, సెమీస్కిల్ తరహాలో జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. యేసుదాసు, జగదీష్, ఇషాక్ పాల్గొన్నారు.

## హలో.. ఆంధ్రజ్యోతి

Hello Andhra Jyothi

● మీ సమస్యలుంటే ఈ కింది నంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వగలరు.

● ఎర్రగుంట్ల - 9441112349
● ముద్దనూరు - 8099575259
● జమ్మలమడుగుటౌన్ - 9948300003
● జమ్మలమడుగురూరల్- 9848855313
● మైలవరం - 9912265711
● పెద్దముడియం - 9494835608
● కొండాపురం- 9440941345

## సినిమా గైడ్

జమ్మలమడుగు

టీపీఆర్: జయజానకి నాయకి
టీఎన్ఆర్: ఫిదా
సాయిరాం : నేనే రాజు నేనే మంత్రి

# పల్లెలకూ జియోట్యాగింగ్

● మ్యాపుల్లో పంచాయతీల సమాచారం ● పాలనలో పారదర్శకత

**మైలవరం:** గ్రామ పంచాయతీ పాలనలో పారదర్శకత కోసం ప్రభుత్వం సాంకేతికతను జోడిస్తోంది. గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని ప్రభుత్వం ప్రిష్ ఎ.పి., ప్రిష్ సర్వే అనే రెండు అప్లికేషన్లను ప్రవేశపెట్టింది. ఈ మ్యాప్‌లలో పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లోని ఇళ్లను, కాలువలను, చెరువుల సమాచారాన్ని నమోదు చేస్తారు.

**యాప్‌లలో పంచాయతీల సమాచారం**

పంచాయతీల్లోని పూర్తి సమాచారం రెండు యాప్‌లలో పంచాయతీ కార్యదర్శులు జియోట్యాటింగ్ చేస్తారు. ప్రిష్ సర్వ్యాయాజ్‌లో గ్రామ పంచాయతీలోని గృహాలను కొన్ని బ్లాకులుగా ఉపయోగిస్తారు. ఒక్కో బ్లాక్‌లో 200 గృహాలు ఫోటో తీసి అదే గృహం కొలతలు, గృహ నిర్మాణ రకం నమోదు చేస్తారు. అనంతరం గృహ యజమాని ఆధార్‌కార్డు, జీవన విధానం, అతని ఆర్థిక వనరులను పొందుపరుస్తారు. ఆ గృహానికి నీటి కుళాయి, మరుగుదొడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ, రహదారి సౌకర్యం వంటివి ఈ యాప్‌లో నమోదు చేస్తారు. ఇంటి పన్ను కూడా ఈ యాప్‌లో నమోదు చేస్తారు.



బొగ్గుల దాసరిపల్లెలో ఇంటికి జియోట్యాగింగ్ చేస్తున్న అధికారులు

ప్రిష్ ఎపీ అనే యాప్‌లో గ్రామంలోని డ్రైనేజీ కాలువలను నమోదు చేస్తారు. ఈ యాప్‌లో డ్రైనేజీ కాలువ రకం, పొడవు, వెడల్పులను జియోట్యాగింగ్ చేస్తారు. కాలువ ప్రారంభం, చివర ఫోటోలు తీసి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. ధ్రువపత్రాలు, వేలంపాటలు, వ్యాపార లైసెన్సులు కూడా ఈ యాప్‌లలో నమోదు చేస్తారు.

**పాలనలో పారదర్శకత**

పంచాయతీల్లోని సమాచారాన్ని ఆన్‌లైన్ చేయడం వలన పాలనలో పారదర్శకత ఉంటుంది. డ్రైనేజీ కాలువలు పరిశుభ్రంగా ఉంచుతారు. అవకతవకలకు పాల్పడే అవకాశం ఉండదు. ప్రతిదీ ఫోటోలు తీసి ఆన్‌లైన్‌లో పెట్టడం వలన పనుల్లో నాణ్యత పెరుగుతుంది. ప్రజలకు కూడా పంచాయతీల సమాచారం అందుబాటులో ఉంటుంది.

## ముమ్మరంగా జియోట్యాగింగ్

మండలంలో 10,840 గృహాలు ఉన్నాయి. వీటిని ముమ్మరంగా జియోట్యాగింగ్ చేస్తున్నాం. నెట్‌వర్క్ సమస్యలున్నా పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది త్వరగా జియోట్యాగింగ్ పూర్తిచేసేందుకు కృషి చేస్తున్నారు. మారుమూల గ్రామాల్లో కూడా జియోట్యాగింగ్ పూర్తి చేయడంతోపాటు మండలంలోని అన్ని పంచాయతీల్లో త్వరగా జియోట్యాగింగ్ పూర్తి చేస్తాం. మండలంలో ఇప్పటికి దాదాపు 40 శాతం జియోట్యాగింగ్ పూర్తి చేశాం. జిల్లాలో మైలవరం మండలం 5వస్థానంలో ఉంది.

- శ్రీనివాసులు,
ఈవోపీఆర్‌డీ, మైలవరం



## నేడు ఐదు గంటల విద్యుత్తు కోత

**ప్రొద్దుటూరు పట్టపర్తి సర్కిల్:** శనివారం విద్యుత్తు లైన్ల నిర్వహణ, మరమ్మతుల కోసం ప్రొద్దుటూరు పట్టణంలో అయిదు గంటలపాటు విద్యుత్తు సరఫరాను నిలిపివేస్తున్నట్లు విద్యుతుర్త శాఖ ప్రొద్దుటూరు ఏడీఈ శ్రీనివాసులరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్తు సరఫరా ఉండదని తెలిపారు.

## సమస్యల పరిష్కారానికే సదస్సులు

**కొండాపురం :** ప్రజల సమస్యలు తీర్చడానికే రెవిన్యూ సదస్సులను ప్రభుత్వం ఏర్పాటుచేసిందని తహసీల్దార్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఎర్రగుడి, చామలూరు గ్రామాల్లో రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించుకోవడానికి ఇలాంటి సదస్సులు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు.

## జమ్మలమడుగులో వర్షం

**జమ్మలమడుగు:** జమ్మలమడుగు రెవెన్యూ డివిజన్‌లో శుక్రవారం నమోదు అయిన వర్షపాతం వివరాలు ఇలా ఉన్నాయి. డివిజన్ పరిధిలోని జమ్మలమడుగు మండలంలో అత్యధిక వర్షపాతం 49.2 మి.మీ. నమోదు కాగా వేముల మండలంలో అత్యల్పంగా 2 మి.మీ. వర్షపాతం నమోదు అయింది. డివిజనల్ స్టాటిస్టికల్ అధికారి రాజమన్నార్ తెలిపిన వివరాల మేరకు మండలాల వారీగా రాజుపాళెంలో 40 మి.మీ., దువ్వూరులో 28.2, మైదుకూరులో 25.2, చాపాడు 22.4, ప్రొద్దుటూరులో 19.2, ముద్దనూరులో 4.2, కొండాపురంలో 5.4, పులివెందులలో 3, లింగాలలో 16, సింహాద్రిపురంలో 9, తొండూరులో 9.6, వేంపల్లెలో 8.2 మి.మీ. వర్షపాతం నమోదైంది.

## రైతుల కోసమే రెవెన్యూ సదస్సులు

**మైలవరం:** రైతుల కోసమే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ తహసీల్దారు సాయినాథరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని చిన్నకొమెర్ల గ్రామంలో శుక్రవారం రైతు సేవలో రెవెన్యూ శాఖ గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు అడంగల్, 1బి, ఆన్‌లైన్ తదితర సమస్యలుంటే దరఖాస్తు రూపంలో అందజేయాలన్నారు. ప్రతి గురు, శుక్రవారాల్లో ఆయా గ్రామాల్లో జరిగే గ్రామసభలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆర్ఐ రామకృష్ణారెడ్డి, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చినుకు పడితే చిత్తడే

**కొండాపురం :** పట్టణంలో వర్షం పడితే రోడ్లన్నీ బురదమయంగా మారుతున్నాయి. ప్రధాన కూడల్లలో కూడా రోడ్లు బురదతో నిండిఉండటంతో పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బస్టాండ్ కూడలిలో బురదగుంతగా ఉండడంతో నడవడానికి కూడా వీలు లేకుండా పోతోంది. అదేవిధంగా సీఎంఆర్ కాలనీ ఎదురుగా ప్రధాన రహదారి కి ఆనుకొని నీరంతా నిల్వ ఉండడంతో వాహనాలు వెళ్లడానికి, నడవడానికి కూడా తీవ్ర ఇబ్బందిగా ఉంటోంది. ఇక పెద్ద వర్షం కురిస్తే పరిస్థితి చెప్పనక్కర్లేదు.



కొండాపురం పట్టణంలోని బస్టాండ్ వద్ద బురదమయంగా మారిన రోడ్డు

# వరద నీటిలో ఆర్టీసీ డిపో

● బస్సుల మరమ్మతులు కష్టం ● డీజిల్ పట్టేందుకూ ఇబ్బందే
● కలుషిత నీటితో కార్మికులకు ఇబ్బందులు



జమ్మలమడుగు ఆర్టీసీ డిపోలో మెకానిక్ షెడ్‌చుట్టూ నిలిచిన వర్షపునీరు

**జమ్మలమడుగు రూరల్:** జమ్మలమడుగు ఆర్టీసీ డిపో జలమయమైంది. మెకానిక్ షెడ్డు వాననీటిలో చిక్కుకుంది. గురువారం సాయంత్రం భారీ వర్షం కురవడంతో ఆర్టీసీ డిపో ఆవరణంలో వర్షపునీరు, డ్రైనేజీ నీరు కలుషితమైంది. డిపోలో కార్మికులు విధులు నిర్వహించాలన్నా, బస్సులకు డీజిల్ పట్టాలన్నా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆర్టీసీ ఆవరణంలోని మెకానిక్ షెడ్ చుట్టూ నీరు నిలిచాయి. డ్రైనేజీ కాలువలో నీరు ఆర్టీసీ డిపో ఆవరణంలోకి చేరి కలుషితమయ్యాయని, దీంతో దురద వస్తోందని తెలిపారు. ఆరేళ్లుగా డిపో ఆవరణంలో వర్షాకాలంలో ఈ పరిస్థితి ఎదురవుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడంలేదని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టణంలో ఆర్టీసీ డిపో ఆవరణంలో ఉన్న సమస్యను పట్టించుకొని పరిష్కరించాలని కోరుతున్నారు.

# ఐసీడీఎస్ ఆధీనంలో అనాథ శిశువు



అనాథ శిశువుతో ఐసీడీఎస్ అధికారులు

**కడప, అర్బన్ :** ఏ తల్లికి ఎంత కష్టమొచ్చిందో....పోషించలేనని భయపడిందో...సమాజం ఒప్పుకోని జననం ఇచ్చినందుకో.. తెలియదుకానీ పురిటి బిడ్డను (ఆడశిశువు) ముళ్ళపొదల్లో వదిలి వేసిన సంఘటన కడప నగర పరిధిలోని దేవునికడపలో చోటు చేసుకుంది. దేవునికడపలోని గంగమ్మగుడి వద్ద నివాసం ఉంటున్న నరసమ్మ అనే మహిళ ముళ్ళపొదల్లో శిశువు ఏడుపు విని ఆ బిడ్డను గురువారం రిమ్స్ ఆసుపత్రిలో చేర్పించారు. అనంతరం ఈ విష యం ఐసీడీఎస్ అధికారుల దృష్టికి రాగానే ఆశిశువును తమ ఆధీనంలోకి తీసుకున్నా రు. ఈ విషయమై ఐసీడీఎస్ జిల్లా అధికారి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తు తం శిశువు ఆరోగ్యంగానే వుందని, ముళ్ళపొదలలో పడ వేసినందుకు ముళ్ళు గుచ్చుకున్నాయన్నారు. ప్రస్తుతం ఐసీయూలో శిశువు వుందన్నారు. కాగా అనాథ శిశువు గురించి శిశువు గృహ మేనేజర్ దేవునికడప అంగన్ వాడీ కార్యకర్తతో చిన్నచౌకు పోలీసుస్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఐసీడీఎస్ పీడీ మమత పర్యవేక్షణలో శిశువుకు చికిత్స అందిస్తున్నారు.

## వైవీయూ అనుబంధ డిగ్రీ కళాశాలలపై సమగ్ర విచారణ

**కడప, వైవీయూ :** వైవీయూ అనుబంధగా వున్న కొన్ని డిగ్రీ కళాశాలల యాజమాన్యం నకిలీ డాక్యుమెంట్స్ సృష్టించి వైవీయూ నుంచి అఫ్లియేషన్ పొందాయంటూ కాలేజీ డెవలప్‌మెంట్ కౌన్సిల్ (సీడీసీ) అధికారులకు ఫిర్యాదులు అందడంతో అధికారులు 155 కళాశాలలకు నోటీసులను సీడీసీ పంపింది. సోమవారం నుంచి అన్ని కళాశాల యాజమాన్యం పూర్తిస్థాయి డాక్యుమెంట్స్‌ను ఒరిజినల్స్‌తో పాటు రెండు ఎకరాల భూమి కలిగిన పట్టాను సంబంధిత అధికారులచే అటెస్టు చేపించాలని అలాగే ఫిక్స్‌డు డిపాజిట్‌తో వున్న బ్యాంకు పాసుబుక్కును బ్యాంకు అధికారులచే ధృవీకరించినట్లు చూపించాల్సి వుంటుందని సీడీసీ అధికారులు తెలిపారు. ఇప్పటికే కొన్ని డిగ్రీ కాలేజీలకు సంబంధించిన రెండు ఎకరాల భూమి పట్టా నకిలీదని అధికారులు ధృవీకరించినట్లు తెలిసింది. త్వరలోనే సీడీసీ అధికారులు ఈ కళాశాలల పైమరోసారి కమిటీ వేసి క్షుణ్ణంగా డాక్యుమెంట్స్ తదితర విషయాలపై సమగ్రంగా విచారణ చేపట్టనున్నట్లు అధికారులు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా వైవీయూకు అనుబంధంగా 177 కళాశాలలు వుండగా అందులో 155 కళాశాలలకు వర్సిటీ అఫ్లియేషన్ ఇచ్చింది. ఈ కళాశాల యాజమాన్యంతో వర్సిటీ అధికారులు సమావేశం నిర్వహించి కాలేజీల వారీగా రికార్డులను పరిశీలించనున్నారు. ఆర్ఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ నాగార్జున, శ్రీను కలిసి జిల్లా వ్యాప్తంగా వున్న అన్ని డిగ్రీ కళాశాలలపై సమగ్రంగా విచారణ జరిపి కళాశాలకు మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సీడీసీ అధికారులకు వినతిపత్రం ఇచ్చారు. నకిలీ డాక్యుమెంట్స్‌ను సృష్టించిన కళాశాల గుర్తింపు రద్దు చేసి కేసుల నమోదు చేయాలని అధికారులను డిమాండ్ చేశారు. ఆ కళాశాలలోని విద్యార్థులను ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేర్పించాలని కోరారు.

# పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

**కడప, అర్బన్ :** కడప రీజియన్ వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న అనేక సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఏపీఎస్ ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్ ప్రాంతీయ కార్యదర్శి పి.సుధాకర్ డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం యూనియన్ చేపట్టిన సమ్మె శుక్రవారం రెండో రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి అనేక పర్యాయాలు మెమోరాండమ్‌లతో సంయుక్త సమావేశంలో కోరినప్పటికీ చాలా సమస్యలు పరిష్కారంకాలేదన్నారు. అంతేగాక రీజియన్ వ్యాప్తంగా ఎంటిడబ్ల్యూయాక్టు విరుద్ధంగా లేబర్ యాక్టుకు విరుద్ధంగా సర్క్యులర్ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న సర్వీసులను సవరించుకుని కోరినా ఇంత వరకు చేయలేదన్నారు. కొన్ని డిపోలలో అద్దె బస్సులు ఎక్కువ పెట్టి కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. అందు వలన పారిశ్రామిక అశాంతి నెలకొని ఉందన్నారు. గత మెమొరాండమ్‌లోని సమస్యలు సంయుక్త సమావేశంలో సమస్యలు పరిష్కరించవలసినదిగా కోరతన్నామన్నారు. సమస్యలు పరిష్కారంకాని పక్షంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ సమ్మెలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు పీవీఎస్ రెడ్డి, రీజినల్ ఛైర్మన్ రామిరెడ్డి, అన్ని డిపోల కార్యదర్శులు, కడప డిపో కోశాధికారి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.




ధర్నా చేస్తున్న నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకులు

# నడిరోడ్డుపై విద్యుత్ స్తంభాలు





**కడప, రవీంద్రనగర్ :** రెండోగాంధీబొమ్మ నుంచి పులివెందుల వెళ్ళే దారిలోరోడ్డ విస్తరణ భాగంగా రోడ్డు విస్తరించారు. కానీ అధికారులు నడిరోడ్డుపై విద్యుత్ స్తంభాలను తొలగించడం మరిచారు. నిత్యం రద్దీగా ఉండే రెండో గాంధీబొమ్మ దగ్గర నుంచి మోచంపేట వరకు నడిరోడ్డులోనే కరెంటు, టెలిఫోన్ స్తంభాలు ఉన్నాయి. పట్టించుకునే నాధుడు లేడు. ఈ స్తంభాలు అడ్డంగా ఉండటంతో ప్రమాదులు చాలా ఎక్కువ జరుగుతున్నాయని వాహనదారులు, దుకాణాదారులు చెబుతున్నారు. పులివెందుల వెళ్ళాలంటే బస్సులు ఈ దారిలోనే పోవాలి పోల్స్ వలన ట్రాఫిక్ సమస్యలు కూడా అధికంగా ఉన్నాయి. ఈ స్తంభాలు నడిరోడ్డులోనే ఉండటం వలన వాహనదారులు, ఆటోలు, బస్సులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే అధికారులు స్పందించి ఈ విద్యుత్, టెలిఫోన్ స్తంభాలు నడిరోడ్డులో లేకుండా చేయాలని అధికారులను, స్థానికులను కోరుకుంటున్నారు.

**రోడ్డులో విద్యుత్ స్తంభాలు...**



రోడ్డులో విద్యుత్ స్తంభాలు ఉండటం ద్వారా ట్రాఫిక్ ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయి. అందుకు అధికారులు విద్యుత్ స్తంభాలు మార్చాలని కోరుకుంటున్నాం.

● బాబా, దుకాణాదారుడు

## బాల్య వివాహంపై కేసు నమోదు

పెళ్ళికొడుకు,బంధువులపై నమోదు

**కడప, క్రైం :** కడప నగరం ఎర్రముక్కపల్లెకు చెందిన బాలికను పెళ్ళి చేసుకున్న పెళ్ళికొడుకుతో పాటు బాలిక తల్లి, పెళ్ళికొడుకు తల్లిదండ్రులపై కేసు నమోదు చేసినట్లు వన్ టౌన్ రైటర్ ప్రతాప్‌రెడ్డి తెలిపారు. ఎర్రముక్కపల్లెకు చెందిన బాలికను వీరబల్లి మండలానికి చెందిన నాగేశ్వరరావుకు ఇచ్చి గురువారం పెద్దల సమక్షంలో వివాహం చేశారు. అయితే బాలికను పెళ్ళి చేసుకోవడంపై ఐసీడీఎస్ ఉద్యోగి అరుణకుమారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెళ్ళికొడుకు నాగేశ్వరరావు అతని తండ్రి మల్లపుల్లయ్య బాలిక తల్లిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఆరోగ్య కేంద్రమా...

# అనారోగ్య కేంద్రమా ?

● అడిషనల్ డీఎంహెచ్ఓ మోక్షేశ్వరుడు ఆగ్రహం

**చక్రాయపేట :** ఇది ఆరోగ్య కేంద్రమా అనారోగ్య కేంద్రమా, మీరంతా ఉద్యోగాలు చేస్తున్నారా లేదంటే మా జీతాలు మాకొస్తాయిలే అని నిద్రపోతున్నారా అంటూ అడిషనల్ డీఎంహెచ్ ఓ మోక్షేశ్వరరావు ఆగ్రహించారు. శుక్రవారం సాయంత్రం ఆయన చక్రాయపేట పీహెచ్ సీని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరిసరాలను పరిశీలించి ఎక్కడ చూసినా చెత్తాచెదారం, పడవేసిన మందులు, సూదులతో ఇంత అపరిశుభ్రంగా ఉంటే ఎలా అని సిబ్బందిపై మండిపడ్డారు. మండలంలో మలేరియా కేసుల నమోదు సక్రమంగా లేదని, ఉద్యోగాలు చేస్తున్నారా లేదా అని ప్రశ్నించారు. ఇక్కడ సిబ్బంది కొరత ఉందని ఆసుపత్రి సిబ్బంది తెలియజేయడంతో త్వరలో స్టాఫ్ నర్సులను నియమిస్తామని, హెల్త్ ఇన్ స్పెక్టర్ డిప్యూటేషన్ క్యాన్సిల్ చేశామని తెలిపారు. రికార్డులను పరిశీలించారు. టి.బి, లెప్రసీ కేసులు ఏమైనా ఉన్నాయా అని ఆరా తీశారు. ఆరోగ్య ప్రాంగణమంతా పిచ్చిమొక్కలతో ఉందని వెంటనే శుభ్రం చేయాలని మందలించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ వేణుగోపాల్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన జాతీయ సదస్సు

**కడప, అర్బన్ :** స్థానిక కేఓఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాలలో ప్రముఖ రోబోకార్ట్ కంపెనీ వారి ఆధ్వర్యంలో శుక్రవారం రెండు రోజులు జాతీయ సదస్సు వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సదస్సులో ముఖ్యంగా రోబోకార్ట్ కంపెనీ ఇంజనీరింగ్ వినీత్ ఐసెన్సో రోబోటిక్స్ పై ప్రసంగిస్తూ ఈ ప్రపంచంలో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి సదస్సులు అవసరం ఎంతైనా ఉందన్నారు. కళాశాల ఛైర్మన్ కందుల శివానందరెడ్డి మాట్లాడుతూ ఇలాంటి సదస్సులలో విద్యార్థులు పాల్గొన్నప్పుడు వారిలో సృజనాత్మకత మెరుగు పడుతుందన్నారు. సంస్థ సంచాలకుడు ప్రొఫెసర్ మోహన్ మాట్లాడుతూ ఇలాంటి సమస్యలు విద్యార్థుల భవిష్యత్తుకు పునాది అన్నారు. ఈ కార్యక్రమంలో బోధకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న రోబోకార్ట్ ఇంజనీరింగ్ వినీత్

## మెరుగైన వసతులు కల్పించాలి

**వేంపల్లె:** వేంపల్లె ప్రాంతంలో ఉంటున్న ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేందుకు కృషి చేయాలని మైనార్టీ సెల్ రాష్ట్ర మాజీ కార్యదర్శి షబ్బీర్, మాజీ సర్పంచు రామలింగయ్య నిర్వాహకులకు సూచించారు. వేంపల్లె పట్టణ సమీపంలోని పులివెందుల రోడ్డులో సింగారెడ్డి భానుప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన విశ్రాంతి భవనాలను శుక్రవారం వారు ప్రారంభించారు. ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేందుకు గెస్ట్‌హౌస్‌లను ఏర్పాటు చేయడం శుభపరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో మునిరెడ్డి, నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రమా...
# అనారోగ్య కేంద్రమా ?

● అడిషనల్ డీఎంహెచ్ఓ మోక్షేశ్వరరావు ఆగ్రహం


రికార్డులను పరిశీలిస్తున్న అడిషనల్ డీఎంహెచ్ఓ

**చక్రాయపేట :** ఇది ఆరోగ్య కేంద్రమా అనారోగ్య కేంద్రమా, మీరంతా ఉద్యోగాలు చేస్తున్నారా లేదంటే మా జీతాలు మాకొస్తాయిలే అని నిద్రపోతున్నారా అంటూ అడిషనల్ డీఎంహెచX ఓ మోక్షేశ్వరరావు ఆగ్రహించారు. శుక్రవారం సాయంత్రం ఆయన చక్రాయపేట పీహెచX సీని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరిసరాలను పరిశీలించి ఎక్కడ చూసినా చెత్తాచెదారం, పడవేసిన మందులు, సూదులతో ఇంత అపరిశుభ్రంగా ఉంటే ఎలా అని సిబ్బందిపై మండిపడ్డారు. మండలంలో మలేరియా కేసుల నమోదు సక్రమంగా లేదని, ఉద్యోగాలు చేస్తున్నారా లేదా అని ప్రశ్నించారు. ఇక్కడ సిబ్బంది కొరత ఉందని ఆసుపత్రి సిబ్బంది తెలియజేయడంతో త్వరలో స్టాఫ్ నర్సులను నియమిస్తామని, హెల్త్ ఇX స్పెక్టర్ డిప్యూటేషX క్యాన్సిల్ చేశామని తెలిపారు. రికార్డులను పరిశీలించారు. టి.బి, లెప్రసీ కేసులు ఏమైనా ఉన్నాయా అని ఆరా తీశారు. ఆరోగ్య ప్రాంగణమంతా పిచ్చిమొక్కలతో ఉందని వెంటనే శుభ్రం చేయాలని మందలించారు. ఈ కార్యక్రమంలో సీహెచX వేణుగోపాల్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## వీఆర్వోలు పనులు పూర్తి చేయండి

**సింహాద్రిపురం:** వీఆర్వోలు త్వరితగతిన పనులు చేయాలని తహసీల్దార్ సుబ్బరామయ్య సూచించారు. వీఆర్వోల సమావేశంలో తహసీల్దార్ సుబ్బరామయ్య మాట్లాడుతూ ప్రస్తుతం పంట నమోదు కార్యక్రమాన్ని ఖచ్చితంగా నిర్వహించాలన్నారు. కొన్ని పంచాయతీలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూమి శిస్తును వసూలు చేయాలన్నారు. అలాగే త్వరలో జరగబోయే జమాబందీకి వీఆర్వోలందరూ తమ రికార్డులతో సిద్ధంగా ఉండాలన్నారు. మీసేవలో వచ్చిన దరఖాస్తులు పెండింగ్ లేకుండా వెంటనే వాటిని తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అలాగైతేనే వాటికి పరిష్కారం దొరుకుతుందన్నారు. వీఆర్వోలు శని, సోమవారాలు తప్పా ఇతర దినాల్లో ఆఫీసులో ఉండకపోయినా ఆయా గ్రామాల్లో ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.

## గండికి ప్రత్యేక బస్సులు

**పులివెందుల టౌన్:** పులివెందుల ఆర్టీసీ డిపో నుంచి ప్రముఖ క్షేత్రం గండికి శనివారం ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డీఎం అజంతుల్లా పేర్కొన్నారు. శ్రావణ శనివారం పురస్కరించుకొని గండి వీరాంజనేయస్వామిని దర్శించుకోవడానికి వెళ్లే భక్తుల సౌకర్యార్థం సుమారు 20 బస్సులు నడుపుతున్నామన్నారు. ప్రతి 15 నిమిషాలకు ఒక బస్సు ఉంటుందని, భక్తులు గమనించి ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణించాలని కోరారు. ఆర్టీసీలో ప్రయాణం సురక్షితమన్నారు.

## ముత్యాల చీరలో అమ్మవారు

**వేంపల్లె :** ముత్యాల చీరలో కన్యకాపరమేశ్వరీ అమ్మవారు దేదీప్యమానంగా భక్తులకు దర్శనమిచ్చారు. శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని స్థానిక అమ్మవారిశాలలోని కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఉత్సవమూర్తిని ముత్యాల చీరతో అలంకరించారు. ఆర్యవైశ్య మహిళా మండలి ప్రతినిధుల ఆధ్వర్యంలో ఈ అలంకరణ జరిగింది. భక్తులు దర్శించుకొని పూజలు చేశారు.


ముత్యాల చీరలో కన్నుల విందు చేస్తున్న కన్యకాపరమేశ్వరి అమ్మవారు

# విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

● డీఆర్‌డీఏ పీడీ రామచంద్రారెడ్డి

**పులివెందుల టౌన్:** విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని డీఆర్‌డీఏ పీడీ రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని డీఆర్‌డీఏ కార్యాలయంలో నియోజకవర్గంలోని వెలుగు ఏపీఎం, సీసీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో చీనీ మొక్కల సాగు, అవెన్యూ ప్లాంటేషX లో భాగంగా పనులు వేగవంతం చేయాలని సూచించారు. పులివెందుల క్లస్టర్ పరిధిలో 2473 ఎకరాలలో చీనీ మొక్కలు సాగు చేయాలన్నది లక్ష్యమన్నారు. ఇందుకు సంబంధించి 1748 మంది రైతులకు పనులు ప్రారంభించుకోవడానికి అర్హత పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు క్లస్టర్‌లో 177 ఎకరాలలో మొక్కలు నాటడం జరిగిందన్నారు. మిగిలిన రైతులతో చర్చించి త్వరగా నాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మొక్కలు కేవలం ప్రభుత్వ అనుమతి పొందిన నర్సరీ నుంచి మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. తూర్పుగోదావరి జిల్లా కడియంలో ప్రభుత్వం నుంచి అనుమతి పొందిన నర్సరీలో చీనీ మొక్కలు బాగా ఉన్నాయన్నారు. అదే విధంగా గ్రామాలలో అవెన్యూ ప్లాంటేషX లో మొక్కలను నిర్దేశించిన లక్ష్యం మేరకు నాటాలన్నారు. పులివెందుల నియోజకవర్గంలో 103 కిలోమీటర్ల మేర మొక్కలు నాటాల్సి ఉందన్నారు. ఇప్పటికే 79 కిలోమీటర్లలో మొక్కలు నాటడం జరిగిందన్నారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ ఏరియా కోఆర్డినేటర్ వసంతకుమారి, పులివెందుల, లింగాల, సింహాద్రిపురం, తొండూరు, వేముల, వేంపల్లె, చక్రాయపేట మండలాల ఏపీఎంలు హరిప్రసాద్, రామప్ప, రామాంజనేయులు, వెంకటరామిరెడ్డి, గురురాజ్, ఖాదర్‌వల్లి, వీరాంజనేయులు, నియోజకవర్గంలోని సీసీలు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ రామచంద్రారెడ్డి

## ఆడపిల్లల మనుగడ ప్రశ్నార్థకం : సర్పంచX


మనబిడ్డ సమావేశంలో మహిళలకు సూచనలిస్తున్న సర్పంచు ఉమాదేవి, సమావేశంలో పాల్గొన్న మహిళలు

**సింహాద్రిపురం:** సమాజంలో మహిళల జనాభా రోజురోజుకు తగ్గిపోవడంతో ఆడపిల్లల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని, దీన్ని నివారించాల్సిన అవసరం అందరిపై ఉందని కాంబల్లె సర్పంచు భూమిరెడ్డి ఉమాదేవి పేర్కొన్నారు. శుక్రవారం కాంబల్లెలో ఆర్తీ విజయ ఫౌండేషX ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన మనబిడ్డ కార్యక్రమంలో సర్పంచు ఉమాదేవి మాట్లాడుతూ భ్రూణహత్యలకు అడ్డుకట్ట వేయాలని, శిశుమరణాలు తగ్గించేందుకు అందరూ కృషి చేయాలని సూచించారు. లింగవివక్షతను తొలగిస్తేనే అది సాధ్యమవుతుందన్నారు. ప్రస్తుతం కడప జిల్లాలో 1000 మంది పురుషులుంటే 918 మహిళలు ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇలాగే కొనసాగితే ఆడపిల్లల మనుగడ ప్రమాదకరంగా మారేటట్లు తెలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ముగ్గురు మహిళలకు సీమంతం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళల్లో ఆరు మందికి లాటరీ ద్వారా సర్పంచు ఉమాదేవి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మనబిడ్డ పీఓ అజరయ్య, కౌన్సిలర్లు ఉమాదేవి, నాగలక్ష్మి, రాజి, మహిళలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల వల్ల కుటుంబాలు వీధిపాలు

● ఏపీ ఓసీ జేఏసీ కన్వీనర్ పేర్ల పార్థసారధిరెడ్డి

**పులివెందుల టౌన్:** నిర్లక్ష్యపు డ్రైవింగ్ వలన ప్రమాదాలు జరిగి కుటుంబాలు వీధిపాలవుతున్నాయని, రోడ్డు ప్రమాదాలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఏపీ ఓసీ జేఏసీ కన్వీనర్ పేర్ల పార్థసారధిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం పులివెందుల ఏఎస్పీ కృష్ణారావుకు వినతిపత్రం అందించారు. ముందుగా పులివెందుల ఏఎస్పీగా బాధ్యతలు చేపట్టిన కృష్ణారావుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొందరు డ్రైవర్లు నిర్లక్ష్యంగా వాహనాన్ని నడపడం వలన రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. అంతేకాకుండా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నారని, వారు ప్రమాదంలో పడటమే కాకుండా అభం శుభం తెలియని వారు కూడా మృత్యువాత పడుతున్నారన్నారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై వాహనదారులకు ప్రత్యేక కౌన్సెలింగ్ ఇప్పించాలని ఏఎస్పీని కోరారు.


ఏఎస్పీ కృష్ణారావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఏపీ ఓసీ జేఏసీ కన్వీనర్ పేర్ల పార్థసారధిరెడ్డి

## వాహనాలను వీరన్నగట్టుపల్లె వద్దే నిలపాలి : సీఐ

**వేంపల్లె:** శ్రావణ మాసోత్సవం పురస్కరించుకొని వేంపల్లె నుంచి గండికి వచ్చే వాహనాలను వీరన్నగట్టుపల్లె క్రాస్ రోడ్డు వద్దే నిలపాలని సీఐ రామకృష్ణుడు వాహనదారులకు సూచించారు. అలాగే రాయచోటి వైపు నుంచి వచ్చే వాహనాలను అద్దాలమర్రి క్రాస్ వద్ద నిలపాలని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు.

## గండికి పాదయాత్ర

**తొండూరు :** మండలంలోని గంగాదేవిపల్లె గ్రామానికి చెందిన ఆంజనేయస్వామి భక్తులు శుక్రవారం ఉదయం గండికి పాదయాత్రగా బయలుదేరారు. వీరు ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా గండికి పాదయాత్రగా వెళ్తారు. అదేవిధంగా ఈ ఏడాది కూడా పాదయాత్రగా గండికి తరలివెళ్లారు. వీరు సాయంత్రానికి గండికి చేరుకొని ఉదయాన్నే స్వామివారిని దర్శించుకొని అక్కడ వచ్చిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## జంగంరెడ్డిపల్లెలో
## జూదరుల అరెస్టు

**సింహాద్రిపురం:** జంగంరెడ్డిపల్లెలో జూదమాడుతున్న ఐదుమందిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ సంజీవరెడ్డి తెలిపారు. వారి నుంచి రూ.3800 నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గండిలో అన్నదానం

**వేంపల్లె :** వేంపల్లె చైతన్య హైస్కూల్ కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి ఆధ్వర్యంలో శ్రావణ శనివారం పురస్కరించుకొని గండిలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. గండికి వచ్చే భక్తులందరూ అన్నదానంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

## సినిమా గైడ్

| | |
|---|---|
| **పులివెందుల** | |
| మారుతి | : ఫిదా |
| లక్ష్మీ | : నక్షత్రం |
| రాఘవేంద్ర | : లై |
| శ్రీనివాస | : జయ జానకి నాయక |
| సుజాత | : నేనే రాజు నేనే మంత్రి |
| **వేంపల్లె** | |
| తిరుమల | : శమంతకమణి |
| వెంకటేశ్వర | : ఫిదా |
| నూర్జహాన్ | : గౌతంనంద |

## చుక్కల భూములకు పాస్‌పుస్తకాలు ఇస్తాం

**చాపాడు:** ప్రభుత్వ ఆదేశాల మేరకు చుక్కల భూములకు పట్టాదారు పాస్‌పుస్తకాలు ఇస్తున్నట్లు డిప్యూటీ తహసీల్దారు మనోహర్‌రెడ్డి చెప్పారు. శుక్రవారం భద్రిపల్లెలో రెవెన్యూ గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చుక్కల భూములు కలిగిన రైతులు మీసేవలో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. పట్టాదారు పాస్‌పుస్తకం కోసం మొత్తం 18 అర్జీలు వచ్చినట్లు పేర్కొన్నారు. ప్రతి వారం నిర్వహించే ఈ గ్రామసభలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్‌ఐ సుదర్శన్‌రెడ్డి, వీఆర్వో కొండలరావు, గ్రామ కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, సర్వేయర్ రఘురామయ్య పాల్గొన్నారు.

# శిక్షణ పొందిన మహిళలందరికీ రుణాలు



మహిళలతో మాట్లాడుతున్న పీడీ రామచంద్రారెడ్డి

**దువ్వూరు:** జిల్లా సమాఖ్య ద్వారా స్వయం సహాయక సంఘాల్లోని సభ్యులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని డీఆర్‌డీఏ పీడీ రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం 'ఆంధ్రజ్యోతి' దినపత్రికలో 'నెమ్మదించిన జీవనోపాధులు' అనే శీర్షికన వార్త ప్రచురితమైంది. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు ఉపాధి మార్గాలు చూపేందుకు అగర్‌బత్తీల తయారీ, టైలరింగ్, పాడిపంటలపై శిక్షణ ఇచ్చి ఆసక్తిగల మహిళలకు రుణాలు అందించేందుకు ప్రభుత్వం గత ఏడాది ప్రతిపాదనలు తయారు చేసింది. దువ్వూరు మండలంలో అగర్‌బత్తీల తయారీ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించి 101మందికి శిక్షణ ఇచ్చారు. వీరిలో 51 మంది బ్యాంకు రుణం కోసం ముందుకొచ్చారు. 8నెలలు గడుస్తున్నా రుణం అందకపోవడంతో మహిళలు నిరాశ చెందారు. ఈ విషయమై శుక్రవారం డీఆర్‌డీఏ పీడీ రామచంద్రారెడ్డి దువ్వూరులోని అగర్‌బత్తీల తయారీ శిక్షణ కేంద్రాన్ని పరిశీలించారు. గతంలో పంపిన ప్రతిపాదనలను పరిశీలించారు. అగర్‌బత్తీలు తయారు చేసేందుకు అవసరమైన రుణాన్ని బ్యాంకుల ద్వారా మొదటి విడతలో 23 మందికి వారం రోజుల్లో మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈసందర్భంగా 35 శాతం సబ్సిడీ, పీఎంఈజీపీ ద్వారా సబ్సిడీపై రుణాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనంతరం శిక్షణ పొందిన మహిళలతో మాట్లాడారు. తయారీ విధానం, ముడిసరుకు కొనుగోలు, యంత్రాల నిర్వహణపై శిక్షణ పొందిన మహిళలతో చర్చించారు. కార్యక్రమంలో నాబార్డు ఏజీఎం శ్రీనివాసులు, వెలుగు ఏపీఎం జయరాజ్, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

## వ్యర్థాలతో సంపద సృష్టి



వానపాములను వదులుతున్న అధికారులు

**ఖాజీపేట :** వ్యర్థ పదార్థాలతో విలువైన సంపదను సృష్టించి, భూసారం పెంచేందుకు దోహదపడుతుందని మండల అభివృద్ధి అధికారి అజీముద్దీన్ పేర్కొన్నారు. ఖాజీపేట రావులపల్లె రోడ్డులో వున్న చెత్త నుంచి సంపద కేంద్రంలో శుక్రవారం పర్యవేక్షణ అధికారి సుబ్బారెడ్డితో కలిసి ఆయన వానపాములను వదిలారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యర్థ పదార్థాలను సేకరించి వాటి ద్వారా సేంద్రియ ఎరువులు తయారు చేస్తున్నామన్నారు. రెండు నెలల్లోనే నాణ్యమైన ఎరువు లభిస్తుందని, రైతులు, వాటిని ఉపయోగించుకోవడం వల్ల భూమి సారవంతంగా తయారవుతుందన్నారు. పంట దిగుబడి కూడా అధికంగా వస్తుందన్నారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ రాధాక్రిష్ణవేణి, గ్రామ సెక్రటరీ ఉషారాణి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వెండిరథం పూజలు ....నేడు గ్రామోత్సవం



ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

**మైదుకూరు :** పట్టణంలోని అమ్మవారుశాలలో గురువారం వెండిరథం ప్రారంభోత్సవ పూజలు ఘనంగా నిర్వహించారు. వాసవీ కన్యకాపరమేశ్వరీదేవి మూల విరాట్‌కు పవిత్ర నదుల జలాలతో, పంచామృతాభిషేకం నిర్వహించారు. ప్రత్యేక అర్చకులు ఇందిరావరశ్యామ్‌చే వెండి రథానికి అమ్మవారి పూజలు చేపట్టారు. ఆర్యవైశ్యసభ అధ్యక్షుడు తల్లం వెంకట సుబ్బయ్య దంపతులచే కలిశస్థాపన, ప్రాదోశకాలపూజ, వేద స్వస్తీ చేపట్టి గురువారం రాత్రి మహిళలచే సామూహిక కుంకుమార్చనలు చేపట్టనున్నారు. ఆర్యవైశ్యసభ నాయకులు, మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

**నేడు వెండిరథంపై వాసవీమాత గ్రామోత్సవం :** పట్టణంలోని ప్రధాన రహదారులపై తొట్టతొలిగా వాసవీమాతకు శుక్రవారం సాయంత్రం వెండిరథంపై గ్రామోత్సవం నిర్వహించనున్నారు. వాసవీమాత ఇప్పటి వరకు వెండి సింహాసనం, వంశవృక్షం, సింహవాహనం సేవలు లభించేవి. ఈవెండిరథం రాకతో వాసవీమాతకు మరో అద్భుత సేవను ఆర్యవైశ్యసభ సమకూర్చింది.

## పిల్లలందరికీ ఎంఆర్ టీకాలు వేయించాలి



విద్యార్థులకు వ్యాక్సిన్ వేస్తున్న వైద్య సిబ్బంది

**దువ్వూరు :** 9 నెలల నుంచి 15 సంవత్సరాల పిల్లలందరికీ తట్టు, రూబెల్లా వ్యాధి నివారణకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలని వైద్యులు కిరణ్‌కుమార్ పేర్కొన్నారు. మండల పరిధిలోని గుడిపాడు, బీమునిపాడు, కటికపల్లె, అన్నపుశాస్త్రులపల్లె, బుక్కాయపల్లె, ఎర్రబల్లె, గోపులాపురం, బలక్కివారిపల్లె గ్రామాల్లోని పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లోని 976 మంది పిల్లలకు టీకాలు వేశారు. టీకాలు వేయించుకోని పిల్లలందరూ తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌వో సుబ్బరత్నమ్మ, ఆరోగ్య విస్తరణాధికారి శివరామయ్య, వెంకటేశ్వర్లు, మోహనమ్మ, మునిస్వామి, సూర్యకాంతమ్మ పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఎన్టీఆర్ గృహాలు మంజూరు చేస్తాం



యానాది కాలనీలో ఎన్టీఆర్ గృహాలను పరిశీలిస్తున్న పీడీ ప్రసాద్

**బ్రహ్మంగారిమఠం :** జిల్లా వ్యాప్తంగా అర్హులైన పేదలందరికీ ఎన్టీఆర్ గృహాలను మంజూరు చేస్తామని గృహనిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం బి.మఠం మండలంలోని తెలుగుగంగ సమీపాన యానాది కాలనీని ఆయన పరిశీలించారు. అనంతరం గృహనిర్మాణ లబ్ధిదారులతో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం 11 ఎన్టీఆర్ గృహాలు యానాది కాలనీకి మంజూరయ్యాని, వాటి నిర్మాణాలను త్వరగా పూర్తిచేసుకుంటే మిగిలిన వారికి కూడా పక్కా గృహాలను మంజూరు చేస్తామని తెలిపారు.

ఇప్పటి వరకు ఎన్టీఆర్ గృహాలు మంజూరై ప్రారంభించని లబ్ధిదారులు వెంటనే నిర్మాణాలను చేపట్టాలని ప్రసాద్ తెలిపారు. ఈయన వెంట హౌసింగ్ డీఈ రామ్మోహన్X , బి.మఠం హౌసింగ్ ఏఈ వెంకటసుబ్బయ్య ఉన్నారు.

## నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ విజయం ఖాయం



నంద్యాల ఉప ఎన్నికలో ప్రచారం చేస్తున్న చీదిరి నరసింహరాయల్

**దువ్వూరు:** నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం తథ్యమని టీడీపీ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు నరసింహరాయల్ పేర్కొన్నారు. శుక్రవారం నంద్యాలలోని 6వ వార్డులో ఆయన ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయని, నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ గెలుపు ఖాయమన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డితో కలసి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కడప టీడీసీ నాయకుడు శశికుమార్ పాల్గొన్నారు.

## నేడు వినాయకుని వార్షికోత్సవం

**దువ్వూరు:** మండల కేంద్రమైన దువ్వూరులోని కే సీ కాలువ గట్టుపై వెలసిన వరసిద్ధి వినాయక ఆలయంలో శనివారం ద్వాదశ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా గణపతి, శ్రీలక్ష్మీ నరసింహస్వామి, సాయిబాబా విగ్రహాలకు పంచామృతాభిషేకం, గణపతి హోమం, నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారు. సాయంత్రం గణపతి స్వామి గ్రామోత్సవం చేయనున్నట్లు గ్రామంలోని ప్రజలు పూజా కార్యక్రమంలో పాల్గొని పునీతులు కావాలన్నారు.

### సినిమాగైడ్

**మైదుకూరు**

| | |
|---|---|
| విజయ్ | : లై |
| భారత్ | : నేనే రాజు నేనే మంత్రి |
| వెంకటేశ్వర | : జయ జానకి నాయక |

**ఖాజీపేట**

| | |
|---|---|
| రాజ్ | : జయ జానకి నాయక |

**దువ్వూరు**

| | |
|---|---|
| రాయల్ | : శతమానం భవతి |

### హలో.. ఆంధ్రజ్యోతి (Hello Andhra Jyothi)

మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి.

| | |
|---|---|
| మైదుకూరు | 9985402559 |
| మైదుకూరు రూరల్ | 9966229965 |
| ఖాజీపేట | 9440925739 |
| దువ్వూరు | 9908951022 |
| చాపాడు | 8143585271 |
| బ్రహ్మంగారిమఠం | 8008965652 |

## సర్వే ప్రారంభం

**కొండాపురం :** మండలంలోని చామలూరు గ్రామంలో రెండో విడత సోషల్ ఎకనామిక్ సర్వే శుక్రవారం ప్రారంభమైంది. రెండో విడత గ్రామాలకు సంబంధించి మొట్ట మొదటి సారిగా చామలూరు గ్రామంలో ఆర్డీఓ దేవేందర్ రెడ్డి సర్వేను ప్రారంభించారు. రెండు టీంల ఆధ్వర్యంలో సర్వే నిర్వహిస్తున్నట్లు ఆర్డీఓ తెలిపారు. సర్వేలో 10 మంది పాల్గొంటున్నారని వారంలోపు ఈ గ్రామంలో సర్వే పూర్తి కావచ్చునన్నారు. అదేవిధంగా సర్వేకు గ్రామస్థులంతా సహకరిస్తున్నట్లు ఆర్డీఓ తెలిపారు. మిగిలిన గ్రామాలు కూడా సర్వేచేయించుకోవాలని, సర్వే చేయించుకోవడం వలన అనేక లాభాలు ఉంటాయని ఆయన ఆంధ్రజ్యోతితో తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అవీ.. ఇవీ..

### అమ్మవారికి ప్రత్యేక పూజలు



**ఎర్రగుంట్ల:** శ్రావణ మాసం చివరి శుక్రవారాన్ని పురస్కరించుకుని ఎర్రగుంట్ల మెయిన్ బజార్‌లోని అమ్మవారి శాలలో శుక్రవారం రాత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చివరి శ్రావణ శుక్రవారం సందర్భంగా ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు పల్లం విద్యావతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలం కరించి పూజలు చేశారు.

### తరగతులు సక్రమంగా జరిగేలా చూడాలి

**ప్రొద్దుటూరు టౌన్:** శారద జూనియర్ కళాశాలలో సక్రమంగా క్లాసులు జరిగేలా చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ నాయకులు ఓబులేసు, ఎంఆర్‌పీఎస్ నాయకుడు నరసింహులు కోరారు. గీతాశ్రమం పీఠాధిపతిపై చర్యలు తీసుకోవాలని శుక్రవారం డిప్యూటీ తహసీల్దారు ఉమామహేశ్వర్‌కు వినతి పత్రం సమర్పించారు. బీఎస్ఎఫ్ అధ్యక్షుడు జయరాజు, ఎంఎస్ఎఫ్ అధ్యక్షుడు పుల్లయ్య, రఘు, తదితరులు పాల్గొన్నారు.

### గ్రామీణ డాక్ సేవకుల నిరవధిక సమ్మెకు మద్దతివ్వండి



మద్దతు కోరుతున్న గ్రామీణ డాక్ సేవక్ ఉద్యోగులు

**ముద్దనూరు:** సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్నామని, గ్రామీణ డాక్ సేవకుల నిరవదిక సమ్మెకు సబ్ పోస్టు మాస్టర్‌ల నుంచి మద్దతు కోరుతున్నట్లు ఏఐజీడీయూ యూనియన్ ప్రొద్దుటూరు డివిజన్ అధ్యక్షుడు వెంకటరాముడు తెలిపారు. స్థానిక సబ్‌పోస్టాఫీసుకు శుక్రవారం గ్రామీణ డాగ్ సేవకుల యూనియన్ నాయకులు చేరుకున్నారు. సబ్ పోస్టుమాస్టర్ నాగరాజును కలిసి మద్దతు ఇవ్వాలని కోరారు. అందులో భాగంగా ఏఐజీడీయు యూనియన్ అధ్యక్షుడు మాట్లాడుతూ గ్రామీణ డాక్ సేవకుల సమస్యలపై కేంద్ర ప్రభుత్వం కమలేష్ చంద్ర కమిటీని ఏర్పాటు చేసిందన్నారు. 7వ వేతన కమిటీ ద్వారా గ్రామీణ తపాల ఉద్యోగులకు పనికి తగిన వేతనం ఇవ్వమని సిఫారస్సు చేసిందన్నారు. దాదాపు ఏడాది కాలం గడిచిన కేంద్ర ప్రభుత్వం స్పందించలేదన్నారు. కమిటీ సిఫారస్సు చేసిన విదంగా జీతాలు పెంచాలని, లేకుంటే సమస్యలు పరిష్కారం అయ్యే వరకు నిరవధిక సమ్మె కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేఎల్ఎన్. ప్రసాద్, బాలాజీ, చంద్ర, పుల్లయ్య, నారాయణరెడ్డి, లూథర్, నరసింహారావు, మధు, రత్నరాజు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించండి

సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి డీఎస్పీ నాగేశ్వరరెడ్డి



**జమ్మలమడుగు రూరల్:** వినాయక చవితి పండుగ సందర్భంగా నిర్వాహకులు నిబంధనలు పాటించాలని ఇన్‌చార్జి డీఎస్పీ నాగేశ్వర్‌రెడ్డి సూచించారు.విగ్రహాలు నిమజ్జనాలు చేసే రోజుల్లో పట్టణంలో, గ్రామాల్లో బ్రాందీషాపులను బంద్ చేయాలని ప్రజలు కోరారు. శుక్రవారం సాయంత్రం స్థానిక మెయిన్‌బజార్, మార్కెండేయ కల్యాణ మండపంలో సీఐ ప్రవీణ్‌కుమార్ అధ్యక్షతన పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. కడప సీసీఎస్ నుంచి జమ్మలమడుగు ఇన్‌ఛార్జి డీఎస్పీ నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ మతాలకు అతీతంగా అందరూ కలిసిమెలసి ఉండాలన్నారు. వినాయక చవితి పండుగ సందర్భంగా కమిటీలవారు నిబంధనలు పాటించాలన్నారు. విగ్రహాలు ఏర్పాటు చేసేవారు తప్పనిసరిగా పరిసర ప్రాంతం, ఎన్నిరోజులు, నిమజ్జన తేదీ తదితరవన్నీ తెలుపాలన్నారు. మైకులకు అనుమతి తప్పనిసరి అన్నారు. విగ్రహాలు నిలిపిన చోట నృత్యం నిర్వహించకూడదన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా నిలుపాలన్నారు. చీకటి పడకముందే నిమజ్జనం పూర్తి చేయాలన్నారు. పోలీసు బందోబస్తు ఉంటుందని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామన్నారు. సీఐ ఉమామహేశ్వరరెడ్డి, ఎస్ఐ హనుమంతు, సిబ్బంది పాల్గొన్నారు.

## 510 కేజీల అల్యూమినియం తీగె పట్టివేత



**జమ్మలమడుగు రూరల్:** జమ్మలమడుగు మండలంలోని బ్రహ్మణి స్టీల్‌ప్లాంట్ ఆవరణంలో కరెంటు స్తంభాలకు లాగే అల్యూమినియం తీగెలను చోరీ చేసిన ముగ్గురిని అరెస్టు చేసినట్లు ఇన్‌ఛార్జి డీఎస్పీ నాగేశ్వరరెడ్డి తెలిపారు. శుక్రవారం సాయంత్రం 6.30 గంటల ప్రాంతంలో అర్బన్ స్టేషన్ ఆవరణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చోరీ చేసిన మూడే చంద్రనాయక్ (బొమ్మేపల్లి), మూడె మాతృనాయక్ (బొమ్మేపల్లె), సోమేనాయక్ (చిటిమిటి చింతల) ముద్దాయిలను పట్టుకుని వారి వద్ద నుంచి తీగెలు, రూ.41,500 నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. మొత్తం రూ.91,500 విలువ అవుతుందన్నారు. గతనెల 9వ తేదీ తాడిపత్రి రోడ్డులోని భార్గవి వైన్స్‌షాపు నందు జరిగిన ఘటనలో సంజాముల హుస్సేన్, ఎస్.బాదుల్లా అనే ఇద్దరిని తమ సిబ్బంది పట్టుకున్నారన్నారు.
కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరచనున్నట్లు డీఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ ప్రవీన్‌కుమార్, ఎస్ఐ హనుమంతు, హెడ్‌కానిస్టేబుల్ నూర్‌బాష, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

## 'మంత్రి ఆదిపై చర్యలు తీసుకోవాలి'

**ప్రొద్దుటూరు టౌన్:** దళితులను అవమానకరంగా మాట్లాడిన మంత్రి ఆదినారాయణరెడ్డిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సాకె బాలలక్షుమయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం మంత్రి వాఖ్యలకు నిరసనగా అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. మంత్రిపై చర్యలు తీసుకోకపోతే రాబోయే ఎన్నికల్లో అధికార పార్టీకి బుద్ధిచెప్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో దళిత సంఘాల నాయకులు సుధాకర్‌మాదిగ, కొండయ్య, మురళి, ఓబులేసుమాదిగ, వెంకటేష్, సురేంద్ర, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

**దళితులు చీత్కారాలు ఎదుర్కోవాల్సిందేనా**

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు దళితులకు చీత్కారాలు ఎదురవుతూనే ఉన్నాయని, వాటికి అంతం లేదా అని అఖిలభారత ఎస్సీ, ఎస్సీ రైట్స్ ప్రొటె క్షన్ సొసైటీ రాష్ట్ర కన్వీనర్ బీఆర్.సోమన్న పేర్కొన్నారు. అగ్రవర్ణాలవారికి ఓట్లు వేసి గెలిపించేది తామేనని, వారిని భుజాలకు ఎత్తుకుని ఊరేగించేది తామేనని, రాళ్లు వేసేది, కట్టె పట్టేది, గలాటా చే సేది తామేనన్నారు. 2019 ఎన్నికల్లో తామే పోటీ చేసి తమ సత్తా ఏమిటితో నిరూపిస్తామన్నారు.




**మంత్రి ఎస్సీలను కించపరచారని రోడ్డెక్కుతారా**

జమ్మలమడుగు రూరల్: మంత్రి సి.ఆదినారాయణరెడ్డి ఎస్సీలను కించపరిచి మాట్లాడారని దళితులు రోడ్డెక్కుతారా అంటూ రెడ్డిసేవా సంఘం గౌరవాధ్యక్షుడు మునిసుబ్బారెడ్డి, అధ్యక్షుడు సి.వి.మహేశ్వరరెడ్డి విమర్శించారు. శుక్రవారం గౌరవాధ్యక్షుడి ఇంటి వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు. మంత్రి ఆదినారాయణరెడ్డి దళితులను కించపరచలేదన్నారు. చీటికి మాటికి దళితులు రోడ్లెక్కి ధర్నాలు, దిష్టిబొమ్మలు కాల్చడం సరికాదన్నారు. ఇలాగే చేస్తే రెడ్లం కూడా రోడ్లెక్కి ధర్నాలు, దిష్టిబొమ్మలు కాల్చడం చేయాల్సి వస్తుందన్నారు.

## రోడ్డు ప్రమాదంలో రైతు మృతి



**ముద్దనూరు:** స్థానిక పులివెందుల రహదారిలోని చిన్నదుద్యాల సమీపంలోని గాలేరు-నగిరి కాల్వ సమీపంలో శుక్రవారం సాయంత్రంల ద్విచక్రవాహనంలో వెలుతుండగా గుర్తు తెలియని వాహనం డీకొని రైతు రామ కృష్ణారెడ్డి(59) మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యుల సమాచారం మేరకు రామ కృష్ణారెడ్డి పశువులకు మేత కోసం పొలం వద్దకు వెళ్లాడు. గడ్డిని ద్విచక్రవాహనంలో తీసుకొని వస్తుండగా పులివెందుల వైపు వెళుతున్న గుర్తు తెలియని వాహనం ద్విచక్ర వాహనం వెనుక వైపు ఢీకొంది. దీంతో కృష్ణారెడ్డి ద్విచక్రవాహనంతో సహా రోడ్డు మీద పడ్డాడు. కొన ఊపిరితో ఉన్న రామకృష్ణారెడ్డిని ప్రత్యేక వాహనంలో ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మద్యలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## బాధ్యతగా వ్యవహరించండి



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ విజయసింహారెడ్డి

**ఎర్రగుంట్ల:** అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి నగరపంచాయతీ నుంచి ప్రజల డబ్బులు ఖర్చుచేశామని, బాధ్యతగా వ్యవహరించాలని నగరపంచాయతీ కమిషనర్ విజయసింహారెడ్డి అంగన్వాడీలతో అన్నారు. 'మూలనపడ్డ మోడల్ ప్రీస్కూల్ పుస్తకాలు, టీవీలు' అనే శీర్షికతో ఆంధ్రజ్యోతిలో వచ్చిన వార్తకు ఆయన స్పందించారు. శుక్రవారం సాయంత్రం కార్యాలయ ఆవరణంలో నగరపంచాయతీలోని అంగన్వాడీలతో సూపర్‌వైజర్ జహారా, కోఆర్డీనేటర్ ఇందిరలతో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆధార్‌కార్డులు ఇవ్వాలని రెండు నెలలుగా చెబుతున్నా ఇవ్వకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం లోపు విద్యార్థుల నిజమైన పూర్తి సమాచారం ఆధార్‌కార్డులతో సహా ఇవ్వాలని హెచ్చరించారు. లేదంటే బుధవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానని చెప్పారు. విద్యార్థుల సం ఖ్యపై కచ్చితమైన సమాచారం వుండాలని, కలెక్టర్ ఎప్పుడైనా తనిఖీకి రావచ్చునన్నారు. అలాగే సెలవుపై వెళితే సంబందిత అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. మీవల్లే పుస్తకాలు, టీవీలు ఇప్పటికి పంపిణీ చేయలేకపోతున్నామన్నారు. ఈసందర్భంగా అంగన్వాడీలు వారి సమస్యలను ఏకరువుపెట్టారు.

## నేడు పాలకొండలో అన్నదానం

**సికెదిన్నె:** కడప నగర శివారులోని పాలకొండలపై వెలసిన పాలకొండ్రాయస్వామిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు శనివారం అన్నదానం నిర్వహిస్తున్నట్లు బాలాజీ ట్రస్టు ఛైర్మన్ ఏటూరు రామచంద్రారెడ్డి తెలిపారు. ప్రతి సంవత్సరం శ్రావణ శనివారాలలో అన్నదానం నిర్వహిస్తున్నామన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై పాలకొండ్రాయుని దర్శించుకుని తరించాలన్నారు.

## 24న మండలస్థాయి సమావేశం

**కమలాపురం రూరల్:** ఈనెల 24వ తేదీన మండల స్థాయి సమావేశం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, సర్పంచ్ లు వారి పరిధిలోని సమస్యలను సమావేశానికి మూడరోజుల ముందుగా ఎంపీడీవో కార్యాలయంలో అందజేయాలని తెలిపారు. ఈ సమావేశంలో పారిశుధ్యం, తాగునీరు, గృహ నిర్మాణం, ఉపాధి హామీ పని, విద్యుత్ శాఖ, సాంఘిక సంక్షేమ, వ్యవసాయశాఖ, విద్యాశాఖ, అంగన్ వాడీ సెంటర్ల పనితీరు, అన్న అమృతహస్తంపై చర్చించడం జరుగుతుందని, అన్ని శాఖల అధికారులు తప్పక హాజరుకావాలని ఆయన తెలిపారు.



# అభివృద్ధిలో కమలాపురం ముందంజ

● నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశంలో పుత్తా నరసింహారెడ్డి



సమావేశానికి హాజరైన కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతున్న పుత్తా నరసింహారెడ్డి



**కమలాపురం రూరల్:** అభివృద్ధిలో కమలాపురం నియోజకవర్గం ముందంజలో వుందని టీడీపీ నియోజకవర్గ ఇన్ చార్జి పుత్తా నరసింహారెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాభివృద్ధికోసం నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా కృషి చేస్తున్నారని తెలిపారు. కమలాపురం నియోజకవర్గ అభివృద్ధికి అధిక మొత్తంలో నిధులు తీసుకొచ్చిన ఘనత మనదేనన్నారు. ప్రభుత్వం ప్రతి కార్యకర్తకు అండగా వుంటుందని భరోసా ఇచ్చారు. అన్ని మండలాల్లో నీరు-చెట్టు ద్వారా చెరువులు, కాలువలు అభివృద్ధి పరిచామని, కమలాపురంలోని చదిపిరాళ్ల, కమలాపురం చెరువులకు నీరందించేందుకు అప్పారావుపల్లె సమీపంలో చెక్‌డ్యాం పనులు పూర్తికావచ్చాయన్నారు. భూగర్భ డ్రైనేజీ కోసం రూ.13 కోట్ల నిధులకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని, త్వరలో ఆ పనులు ప్రారంభిస్తామన్నారు. గ్రామ గ్రామానికి సీసీ రోడ్లు, మెటల్ రోడ్లు ఏర్పాటు చేశామని, శ్మశానాల అభివృద్ధికి, చర్చి, మసీదుల అభివృద్ధికి నిధులు తీసుకురావడంలో కమలాపురం మొదటి స్థానంలో వుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు సుబ్రమణ్యం, దివాకర్‌రెడ్డి, ఖాదర్‌బాష, జంపాల నరసింహారెడ్డి, అంకిరెడ్డి, రామసుబ్బారెడ్డి, చెన్నూరు భాస్కర్‌రెడ్డి, కడప మార్కెట్ యార్డు ఛైర్మన్ శివారెడ్డి, గంగిరెడ్డి, నాగిరెడ్డి, బాల గంగిరెడ్డి పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**పెండ్లిమర్రి:** గ్రామీణ ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి పద్మశ్రీ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చట్టాల గురించి అవగాహన ఉన్నప్పుడు ప్రజల్లో మార్పు వస్తుందన్నారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతుంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో మల్‌రెడ్డి, ఎస్ఐ రోషన్, న్యాయవాది సుబ్రమణ్యం, ప్రజలు పాల్గొన్నారు.

## 21న దివ్యాంగుల జిల్లాస్థాయి సదస్సు

**కమలాపురం రూరల్:** ఈనెల 21వ తేదీన వికలాంగ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లాస్థాయి సదస్సు ఏర్పాటు చేశామని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోడూరు వెంకటరామిరెడ్డి తెలిపారు. కడపలోని ప్రెస్ క్లబ్‌లో ఈ సదస్సు నిర్వహిస్తున్నామని, సదస్సు అనంతరం ట్రైసైకిళ్లు, కర్రలు, చెవిటి మిషన్లు, మూడు చక్రాల వాహనాలకు అప్లికేషన్లు తీసుకురావాలని, జిల్లాకు 250 మంజూరయ్యాయని, వాటిని ఉచితంగా అందజేస్తామన్నారు. అలాగే దివ్యాంగులకు ఉచితంగా బస్‌పాస్‌లు అందిస్తామని, ఇందుకు ప్రతి ఒక్కరూ 5 ఫోటోలు, ఆధార్, రేషన్ కార్డులు, సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా టీడీపీ జిల్లాఅధ్యక్షుడు వాసు, ఎమ్మెల్సీ బీటెక్ రవి, రాష్ట్ర వికలాంగుల ఛైర్మన్ కోటేశ్వరరావు హాజరవుతారన్నారు. కార్యక్రమంలో వీహెచ్ పీఎస్ నాయకులు కోగటం సుబ్బరాయుడు, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## జీవన ఎరువులు ప్రాముఖ్యాన్ని గుర్తించండి



మాట్లాడుతున్న అధికారులు, హాజరైన అధికారులు, రైతులు

**సికెదిన్నె:** రైతులు జీవన ఎరువుల ప్రాముఖ్యం గుర్తించి పంటలు సాగుకు ఉపక్రమించాలని ఏరువాక కేంద్రం సమన్వయకర్త అంకయ్యకుమార్ తెలిపారు. వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో శుక్రవారం వ్యవసాయ అధికారులకు, రైతులకు జీవన ఎరువులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవన ఎరువుల వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు క్షేత్రస్థాయిలో వివరించాలన్నారు. ఎన్నో ఏళ్ళుగా భూమి రసాయన ఎరువులకు అలవాటు పడిందని, దీనిని ఇకనైనా మార్చాలన్నారు. వ్యవసాయ పరిశోధనా కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త కరుణాసాగర్, కేవీకే సమన్వయకర్త వీరయ్య మాట్లాడుతూ రైతులు పంటల సాగులో విపరీతంగా ఎరువులు వాడటం మంచిది కాదన్నారు. అలా చేయడం వలన చెడు ఫలితాలు వస్తాయన్నారు. పరిమితులకు మించి ఎరువులు, పురుగు మందులు వాడరాదన్నారు. కడప ఏడీ నరసింహారెడ్డి మాట్లాడుతూ జీవన ఎరువులు భూమిలో స్థిరీకరించి మొక్కకు అందేవిధంగా తోడ్పడుతుందన్నారు. వీటిని ఎకరాకు 2 కిలోల ఎరువుతో కలిపి చల్లడం ద్వారా మంచి ఫలితం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఏవోలు, ఏఈవోలు, ఎంపీఈవోలు, రైతులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన లబ్ధిదారులను గుర్తించాలి

**కమలాపురం రూరల్:** అర్హత కలిగిన ఇల్లు లేని లబ్ధిదారులను గుర్తించాలని వయోజన విద్యామండలి కోఆర్డినేటర్ అశోక్‌కుమార్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఎంపీడీవో సభాభవనంలో అన్ని పంచాయతీలోని వాలెంటరీలకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో అర్హత కలిగిన ఎన్టీఆర్ గృహాలు నిర్మించుకునే వారి వివరాలను సేకరించాలని గృహనిర్మాణ శాఖ ఏఈ అశ్వర్థరెడ్డి తెలిపారు. వయోజన విద్య ద్వారా అక్షరాస్యత నేర్చుకున్న వారికి పరీక్షలు నిర్వహించామని, అందులో చాలా పంచాయతీలలో సీ గ్రేడ్ సాధించారని తెలిపారు. అలాంటి వారిని ఏ, బీ గ్రేడ్ సాధించేలా శిక్షణ ఇవ్వాలని, ఈనెల 20న మళ్లీ పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు.

## పార్టీ కోసం పని చేస్తే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు

**పెండ్లిమర్రి:** తెలుగుదేశం పార్టీలో కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపుతో పాటు పదవులు కూడా అవే వస్తాయని టీడీపీ నియోజకవర్గ ఇన్ చార్జ్ పుత్తా నరసింహారెడ్డి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో పెండ్లిమర్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సలహా కమిటీ ఛైర్మన్ గా నియమితులైన రాజశేఖర్‌రెడ్డి ప్రమాణ స్వీకారోత్సవానికి పుత్తా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రి అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని ఛైర్మన్, సభ్యులకుగా సూచించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గంగిరెడ్డి, కార్పొరేటర్ విశ్వనాధ్‌రెడ్డి, మండల నేతలు అన్నమయ్య, శ్రీనివాసులరెడ్డి, కిషోర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అయ్యవారు, కృష్ణమోహన్ రెడ్డి, విశ్వనాధ్‌రెడ్డి, నారాయణరెడ్డి, ఖాదర్‌బాష, నరసింహారెడ్డి, శివారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, వెంకటసుబ్బయ్య, బాలక్రిష్ణారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పుత్తా నరసింహారెడ్డి

## నేడు వీరాంజనేయస్వామి గ్రామోత్సవం



వీఎన్‌పల్లెలో వెలసిన వీరాంజనేయస్వామి

**వీరపునాయునిపల్లె:** వీఎన్ పల్లెలో ఉన్న వీరాంజనేయస్వామి ఆలయంలో నాలుగో శ్రావణ శనివారం సందర్భంగా గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు సుబ్బానాయుడు తెలిపారు. ఈ సందర్భంగా మూలవిరాట్‌కు ప్రత్యేకంగా వివిధ పుష్పాలతో అలంకరించి ఆకుపూజ అర్చనలు, అభిషేకాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ట్రాక్టర్‌లో పురవీధుల గుండా డప్పువాయిద్యాలతో గ్రామోత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు. మండల పరిధిలోని ఎస్.పాలగిరి, బొమ్మిరెడ్డిపల్లె, సంగాలపల్లె, పాయసంపల్లె, ఐ.కొత్తపల్లె గ్రామాలలో శ్రావణ శనివారం సందర్భంగా ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు జరగనున్నాయి.

### గండి క్షేత్రంలో అన్నదానం

ప్రముఖ క్షేత్రం గండిలో నాలుగో శనివారం సందర్భంగా మండలంలోని ఇందుకూరు గ్రామానికి చెందిన డీలర్ల సంఘం అధ్యక్షుడు చప్పిడి నాగార్జునరెడ్డి సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.

## సమస్యల పరిష్కారమే లక్ష్యం

**సికెదిన్నె:** రైతుల సమస్యల పరిష్కారమే రెవిన్యూ సభల లక్ష్యమని డిప్యూటీ తహసీల్దార్ అనురాధ తెలిపారు. మండలంలోని బుగ్గలపల్లెలో శుక్రవారం రైతు సేవలో రెవిన్యూశాఖ గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంతో కాలంగా పరిష్కారానికి నోచుకోని రైతుల భూమికి సంబంధించిన సమస్యలు పరిష్కరించేందుకు ఈ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. రైతుల నుంచి అర్జీలు తీసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ, వీఆర్వో, సర్వేయర్, రైతులు పాల్గొన్నారు.

### సినిమాగైడ్

| కమలాపురం | |
|---|---|
| ప్రదీప్ | : నేనే రాజు నేనే మంత్రి |
| **చెన్నూరు** | |
| కృష్ణ | : ఫిదా |